www.velthuru.com
RNI TEL TEL/ 2019 / 78609
రంగారెడ్డి
VELTHURU TELUGU DAILY
# వెలుతురు
తెలుగు దినపత్రిక
శుక్రవారం 08 నవంబర్ 2024
సంపుటి :06 సంచిక : 159 , పేజీలు : 12 వెల:రూ.5/-
TELANGANA, ANDHRA PRADESH

## నేడు యాదాద్రికి సిఎం రేవంత్

- పుట్టిన రోజు సందర్భంగా ప్రత్యేక పూజలు
- యాదాద్రి అభివృద్ధిపై అధికారులతో సమీక్ష
- వలిగొండ వద్ద మూసీపునరుజ్జీవ యాత్ర ప్రారంభం



హైదరాబాద్, నవంబర్7 వెలుతురు : తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి తన పుట్టిన రోజును శుక్రవారం జరుపుకోనున్నారు. ఈ సందర్భంగా ఉదయం 8 గంటలకు ఆయన తన కుటుంబ సమేతంగా యాదాద్రికి 2 లో..

## భుజాలు తడుముకుంటున్న కెటిఆర్

- అరాచకాలు బయటపడుతుంటే భయం పట్టుకుంది
- చట్టం తనపని తాను చేసుకు పోతుంది
- రైతులకు, నిరుద్యోగులకు ఇచ్చిన మాట నిలబెట్టుకుంటాం
- తొర్రూరు మార్కెట్ కమిటీ కార్యక్రమంలో మంత్రి పొంగులేటి



మహబూబాబాద్,నవంబర్7 వెలుతురు: 'గుమ్మడి కాయల దొంగ అంటే.. భుజాలు ఎందుకు తడుముకుంటున్నవ్ కేటీఆర్..?' అని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రశ్నించారు. కేటీఆర్.. నువ్వు చేసిన తప్పేంటో నీకు తెలుసు.. పడబోయే శిక్ష ఏంటో నీకు తెలుసు' అని అన్నారు. 11 నెలలుగా బీఆర్ఎస్ ప్రభుత్వ అరాచకాలు ఒక్కొక్కటిగా బయటపడుతున్నాయని అన్నారు. గురువారం తొర్రూర్ వ్యవసాయ నూతన మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకార సభలో ఆయన మాట్లాడుతూ.. 'తల తాకట్టు పెట్టయిన డిసెంబర్ లోపు 13 వేల కోట్ల రుణమాఫీ చేస్తామని 2 లో..

## కుటుంబ సర్వేను విజయవంతం చేయండి

- చిత్తశుద్ధితో కృషి చేయాలని అధికారులకు సిఎస్ ఆదేశం



2 లో..

## 11 నెలల్లోనే ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత

- పెనం నుంచి పొయ్యిలో పడ్డట్లుగా పరిస్థితి
- ధాన్యం కొనే దిక్కులేక రైతుల అవస్థలు
- దళారులతో కుమ్మక్కయిన మిల్లర్లు
- సంస్థాగతంగా బిజెపి బలోపేతం చేయాలి
- ప్రజల సమస్యలపై ఎక్కడిక్కడ పోరాటాలు
- పార్టీ కార్యశాలలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి



హైదరాబాద్,నవంబర్7 వెలుతురు: రాష్ట్రంలో 11 నెలల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత వచ్చిందని కేంద్ర మంత్రి, భాజపా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి అన్నారు. ఇచ్చిన హామీలు నెరవేర్చలేక పోయారని వివరించారు. అలాగే ఆరు గ్యారెంటీల అమలులో విఫలం అయ్యారని అన్నారు. సంస్థాగతంగా భాజపాను బలోపేతం చేసుకోవాలని కిషన్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఆయన అధ్యక్షతన రాష్ట్ర పార్టీ కార్యాలయంలో సంస్థాగత ఎన్నికల ప్రక్రియపై కార్యశాల నిర్వహించారు. జిల్లా అధ్యక్షులు, రిటర్నింగ్ అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈసందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వం ధాన్యం కొనుగోలులో రైతులకు అన్యాయం చేస్తోందని విమర్శించారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్న రాష్ట్రాలు దివాలా తీశాయని చెప్పారు. భాజపాకు సంస్థాగత ఎన్నికల వ్యవస్థ ఊపిరి అని చెప్పారు. ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటం చేయాలన్నారు. మహిళ, యువత, రైతుల సమస్యలపై పోరాటాలకు సిద్ధం కావాలన్నారు. సంస్థాగత ఎన్నికలకు తెలంగాణ బీజేపీ సిద్ధం అవుతుంది.. ఈ నెల 15 వరకు సభ్యత్వ సేకరణ కొనసాగుతుందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి క్లారిటీ 2 లో..

## జైలుకు వెళ్లడానికి నేను సిద్ధమే

- యోగా చేసి ట్రిమ్ముగా తయారై వస్తా
- నీ ఉడత బెదిరింపులకు భయపడేది లేదు
- ఈ రేసింగ్‌తో హైదరాబాద్ ఇమేజ్ పెంచా
- మెఘా కంపెనీపై కేసు పెట్టే దమ్ముందా
- మీడియా సమావేశంలో కెటిఆర్ హాట్ కామెంట్స్



హైదరాబాద్, నవంబర్ 7 వెలుతురు: జైలుకు వెళ్లేందుకు నాకు ఎలాంటి అభ్యంతరం లేదని బిఆర్ఎస్ నేత కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. నా మీద ఎందుకు కేసులు పెడుతావ్.. హైదరాబాద్ ఇమేజ్ పెంచినందుకా..? అని సీఎం రేవంత్ రెడ్డిని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నిలదీశారు. తెలంగాణ భవన్‌లో కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. ఫార్ములా-ఈ రేస్ విషయంలో మీడియాకు చెప్పిందే.. అక్కడ చెబుతా. గవర్నమెంట్‌గా నిర్ణయం తీసుకున్నానని చెబుతాను. హైదరాబాద్, తెలంగాణ అభివృద్ధి దృష్ట్యా నిర్ణయం తీసుకున్నాను. నా మీద కేసులు ఎందుకు పెడుతావ్.. హైదరాబాద్ ఇమేజ్ పెంచినందుకా..? లక్షల కోట్లు పెట్టుబడులు తెచ్చినందుకా..? ప్రపంచపటంలో హైదరాబాద్‌ను నిలబెట్టినందుకా..? బెంగళూరును దాటి హైదరాబాద్‌లో ఐటీ ఎగుమతులు పెంచినందుకా..? పారిపోతాయన్న కంపెనీలను కాపాడినందుకా..? దిగ్గజ కంపెనీలకు డ్రీమ్ 2 లో..



## భూటాన్ తో ద్వైపాక్షిక సంబంధాల్లో మరో ముందడుగు

- భూటాన్ ప్రధాని, అసోం గవర్నర్ తో కలిసి దరంగా వద్ద 'ఇమ్మిగ్రేషన్ చెక్ పోస్ట్' ప్రారంభించిన కేంద్ర మంత్రి బండి సంజయ్
- పొరుగుదేశాలతో సత్సంబంధాలను బలోపేతం చేసుకోవాల్నదే భారత్ అభిమతమన్న కేంద్ర మంత్రి
- చెక్ పోస్ట్ తో పొరుగుదేశాలతో రవాణా సౌకర్యాలు మెరుగుపడతాయన్న బండి సంజయ్
- లాజిస్టిక్ ఖర్చులు కూడా ఆదా అవుతాయని పేర్కొన్న కేంద్ర మంత్రి

2 లో..


## బెంగుళూరు చేరుకున్న హైడ్రా బృందం



- చెరువుల పునరుద్ధరణ తీరుపై అధ్యాయనం
- వర్షాకాలంలో వరదల నివారణ చర్యలపైనా స్టడీ

2 లో..



(మొదటి పేజీ తరువాయి..)

## నేడు యాదాద్రికి సిఎం రేవంత్

వెళ్లనున్నారు. ఉదయం 8:45 గంటలకు యాదాద్రి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక పూజలు చేయనున్నారు. ఉదయం 10 గంటలకు యాదాద్రి అధికారులతో ఆలయ అభివృద్ధిపై సీఎం సమీక్ష నిర్వహించనున్నారు. అనంతరం మూసి పునరుజ్జీవ ప్రజా చైతన్య పాదయాత్ర ప్రారంభించనున్నారు. మధ్యాహ్నం 1 గంటకు వలిగొండ మండలం సంగెం నుంచి సీఎం రేవంత్ రెడ్డి ప్రజా చైతన్య పాదయాత్ర చేపడుతారు. మూసీ పరివాహక ప్రాంతంలో 6కిలోమీటర్లు పాదయాత్ర చేయనున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగానే భీమలింగం, ధర్మారెడ్డి కాల్వలను సందర్శించనున్నారు. అనంతరం మూసి పరివాహక ప్రాంత రైతులతో సమావేశం కానున్నారు. రైతుల యోగా క్షేమాలు అడిగి తెలుసుకోనున్నారు. రైతులతో సమావేశం అనంతరం తిరిగి హైదరాబాద్ చేరుకోనున్నారు. ఈ కార్యక్రమ ఏర్పాట్లను ఎంపీ చామల కిరణ్ కుమార్, ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ పర్యవేక్షిస్తున్నారు.

## కుటుంబ సర్వేను విజయవంతం చేయండి

**హైదరాబాద్, నవంబర్ 7 వెలుతురు:**

రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను విజయవంతంగా పూర్తి చేసేందుకు చిత్త శుద్దితో కృషిచేయాలని అధికారులను రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఆదేశించారు. రాష్ట్రంలో జరుగుతున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణపై గురువారం ప్రత్యేకాధికారులతో టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సీఎస్ సమీక్షించారు.ప్రణాళికా శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ సుల్తానియా కూడా పాల్గొన్న ఈ టెలీ కాన్ఫరెన్స్‌లో సీఎస్ శాంతి కుమారి మాట్లాడుతూ.. ఈ సర్వేకు సంబంధించి ఇంటింటి వివరాలను సేకరించి స్టిక్కరింగ్ చేసే పక్రియ రేపటితో పూర్తవుతుందని, ఈ నెల 9 నుండి అసలు సర్వే మొదలవుతుందన్నారు. ఉమ్మడి జిల్లాలకు నియమితులైన ప్రత్యేకాధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించి సర్వే జరుగుతున్న విధానాన్ని ప్రత్యక్షంగా పరిశీలించడంతో పాటు జిల్లా కలెక్టర్లు, సర్వే నోడల్ అధికారులతో సమీక్ష సమావేశాలు నిర్వహించాలని స్పష్టం చేశారు. సేకరించిన వివరాలను కంప్యూటరైజ్ చేయడానికి సుశిక్షితులైన డాటా ఎంట్రీ ఆపరేటర్లను నియమించేలా చర్యలు చేపట్టాలని సూచించారు. దేశంలోనే ప్రథమంగా చేపట్టిన ఈ ఇంటింటి కుటుంబ సర్వే పక్రియని రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యవేక్షిస్తున్నారని వెల్లడించారు. ఈ సర్వేలో ప్రతీ ఒక్క కుటుంబం పాల్గొనేలా ప్రతీ రోజూ ప్రజలను ఛైతన్యపర్చేలా విస్తృత ప్రచారం చేపట్టాలని తెలిపారు. ఏ ఇంటిని కూడా వదలకుండా పకడ్బందీగా నిర్వహించాలన్నారు.

## బెంగళూరు చేరుకున్న హైడ్రా బృందం


**హైదరాబాద్,నవంబర్7 వెలుతురు:**

బెంగళూరులో చెరువుల పునరుద్దరణ తీరును హైడ్రా పరిశీలిస్తోంది. ఇక్కడ గొలుసుకట్టు చెరువులను పునరుద్దరించారు. వీటిని పరిశీలించేందుకు హైడ్రా కమిషనర్ రంగనాథ్ బెంగళూరు చేరుకున్నారు. రెండు రోజుల పాటు ఆయన నగరంలో చెరువుల పునరుద్ధరణపై అధ్యయనం చేయనున్నారు. హైడ్రా అధికారులు బుధవారమే బెంగళూరు వెళ్లగా.. రంగనాథ్ గురువారం అక్కడికి చేరుకున్నారు. చెరువుల పనరుద్ధరణతో పాటు విపత్తు నిర్వహణపై వారు అధ్యయనం చేయనున్నారు. హైడ్రా అధికారులు తమ పర్యటనలో యలహంకలోని కర్ణాటక స్టేట్ నేచురల్ డిజాస్టర్ మానిటరింగ్ సెంటర్‌ను సందర్శించనున్నారు. అక్కడి సీనియర్ శాస్త్రవేత్తలతో విపత్తు నిర్వహణపై సమావేశమవుతారు. అనంతరం అక్కడి నుంచి సెన్సార్స్ సహాయంతో పర్యవేక్షిస్తున్న మురుగునీటి వ్యవస్థను పరిశీలిస్తారు. బెంగళూరు కోర్ సిటీలో ఉన్న చెరువులను సందర్శిస్తారు. రెండో రోజు పర్యటనలో లేక్ మ్యాన్ ఆఫ్ ఇండియా ఆనంద్ మల్లిగవాడ్‌తో రంగనాథ్ సమావేశం కానున్నారు. కర్ణాటక ట్యాంక్ కన్జర్వేషన్ డెవలప్‌మెంట్ అథారిటీ చట్టం 2014పై చర్చించనున్నారు. ఆ తర్వాత ఎలక్ట్రానిక్ సిటీ సమీపంలోని మార్గందోన్హళ్లీ చెరువు, ఇన్ఫోసిస్ సంస్థ అభివృద్ధి చేసిన చెరువులను సందర్శించి అక్కడ అమలు చేసిన ఉత్తమ విధానాలు, సాంకేతికతను తెలుసుకోనున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాద్ నగరంలో ఐదు చెరువులను పునరుద్ధరించాలని ఇటీవల ఆదేశించిన నేపథ్యంలో హైడ్రా ఆ దిశగా చర్యలను వేగవంతం చేసింది. కర్ణాటక ప్రభుత్వంతో పాటు సీఎస్ఆర్ కింద కొన్ని కంపెనీలు అభివృద్ధి చేసిన చెరువులను మూడు రోజుల పాటు స్టడీ చేయనున్నారు. తక్కువ ఖర్చుతో కర్ణాటక ప్రభుత్వం బెంగుళూరు లో 35 చెరువులను అభివృద్ధి చేసింది. చెరువుల పరిరక్షణకు, తీసుకుంటున్న చర్యలపై.. హైడ్రా బృందం క్షేత్రస్థాయిలో పరిశీలిస్తోంది. కమిషనర్ ఏవీ రంగనాథ్‌తో పాటు పర్యావరణ పరిరక్షణ, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పర్యటిస్తున్నారు. పర్యటన ముగించుకొని వచ్చిన తర్వాత సిటీలో మొదటి దశలో నాలుగు చెరువుల ప్రక్షాళనపై ఫోకస్ పెట్టనున్నారు. బాచుపల్లి ఎర్రగుంట చెరువు, మాదాపూర్ సున్నం చెరువు, కూకట్ పల్లి నల్ల చెరువు, రాజేంద్రనగర్ అప్ప చెరువులకు హైడ్రా పునరుజ్జీవం తేనుంది. బెంగళూరులో చెరువుల పునరుజ్జీవనంపై క్షేత్ర స్థాయిలో స్థితిగతులను అధ్యయనం చేయడం, మురుగునీరు స్వచ్ఛంగా మార్చడం, డిజాస్టర్ మేనేజ్‌మెంట్‌లో అనుసరించిన విధానాలను పరిశీలించనుంది. అలాగే భారీ వర్షాలు పడినప్పుడల్లా హైదరాబాద్ మహానగరాన్ని వరద నీరు ముంచెత్తడం, ట్రాఫిక్ సమస్యను పరిష్కరించేం దుకు బెంగళూరు డిజాస్టర్ మేనేజ్మెంట్ నిపుణులతో హైడ్రా అధికారులు సమావేశం కానున్నట్లు సమాచారం.

## రేవంత్ రెడ్డి ఒకే ఒక్కడు

### పుస్తకాన్ని ఆవిష్కరించిన పిసిసి చీఫ్

**హైదరాబాద్,నవంబర్7 వెలుతురు:**



సీఎం రేవంత్ రెడ్డి పై రాసిన ఒకే ఒక్కడు పుస్తకాన్ని పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. విలక్షణమైన నాయకుడు రేవంత్ రెడ్డి అన్నారు. చిన్న వయసులో రాజకీయాల్లో డైనమిక్ లీడర్ గా ఎదిగిన వ్యక్తి రేవంత్ రెడ్డి అని తెలిపారు. ప్రజాస్వామ్యాన్ని తుంగలో తొక్కి, నిర్బంధాలతో పాలన చేస్తున్న కేసీఆర్ పైన పోరాటం చేసిన వ్యక్తి రేవంత్ రెడ్డి అని వ్యాఖ్యానించారు. రేవంత్ రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా ఒకే ఒక్కడు పుస్తక ఆవిష్కరణ చేసుకున్నామని తెలిపారు. ఒకే ఒక్కడు పుస్తకాన్ని రచించిన వేణుగోపాల్ రెడ్డి, విజయార్కేకు అభినందనలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ కమిటి నుంచి ముందుగా రేవంత్ రెడ్డికీ పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. రేవంత్ రెడ్డి నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని .. ఎక్కువ కాలం రాజకీయాల్లో ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని తెలిపారు. ఇదిలా ఉండగా.. రేపు (శుక్రవారం) ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఎన్నో కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు.

# భుజాలు తడుముకుంటున్న కెటిఆర్

(మొదటి పేజీ తరువాయి..)

అన్నారు. 'రుణమాఫీ అయ్యాక నీ తల ఏ టైర్ కింద పెడతావో ఆలోచించుకో' అని అన్నారు. తాను బీఆర్ఎస్‌లో చేరే సమయంలో కేసీఆర్‌ను తండ్రిలా భావించి కాళ్లు మొక్కానని అన్నారు. కానీ తడిగుడ్డతో గొంతు కోశారని ఆవేదన వ్యక్తం చేశారు. తనకు నాలుగు గోడల మధ్య కాళ్లు పట్టుకొనే అవసరం లేదని అన్నారు. ఎర్రబెల్లి దయాకర్ రావు 'పొంగులేటి హోం మంత్రా..? అలా ఎందుకు మాట్లాడుతున్నారు' అని అంటున్నారని, తాను క్యాబినెట్ మంత్రినని, అన్ని విషయాలూ మాట్లాడుతానని అన్నారు. కేటీఆర్ పాదయాత్ర చేస్తానని అంటున్నారని, పాదయాత్ర చేస్తారో.. మోకాళ్ల యాత్ర చేస్తాడో నిర్ణయం ఆయనే తీసుకోవాలని పొంగులేటి ఎద్దేవా చేశారు. తాను ఆ పార్టీ, ఈ పార్టీ నేతలను అరెస్టు చేస్తారని ఎక్కడా చెప్పలేదని తెలిపారు. దానికి శ్రీనివాస్ రెడ్డి అదాని కాళ్లు మొక్కాడని ప్రచారం చేస్తున్నారని ఫైర్ అయ్యారు. తనకు చట్టం తెలుసునని, ఎప్పుడు, ఎక్కడ ఏం జరగాలో అది జరుగుతుందని అన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ హాట్ కామెంట్స్ చేశారు. రాష్ట్ర ప్రజలు మార్పు కావాలని ఇందిరమ్మ రాజ్యం తీసుకొచ్చారని అన్నారు. గత ప్రభుత్వం 7 లక్షల 19 కోట్ల రూపాయలు అప్పు చేసి ఇప్పుడు విమర్శలు చేస్తున్నారు.. ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు. ఇందిరమ్మ ప్రభుత్వం మీద బావ బావమరిది తప్పుడు ప్రచారు చేస్తున్నారని దుయ్యబట్టారు. ప్రత్యక్షంగా రైతుల కోసం ఇప్పటి వరకు రూ. 18 వేల కోట్లు రుణమాఫీ చేశాం.. మిగతా 12 వేల కోట్ల రుణమాఫీ చేస్తామని మంత్రి పొంగులేటి తెలిపారు. బావ బావమరిది తల ఎక్కడ పుట్టుకుంట్టారో అప్పుడు చెప్పుతామని అన్నారు. పేదల పక్షపాతి ప్రభుత్వం కాబట్టి రైతుబంధు కొంచెం ఆలస్యమవుతుందని మంత్రి అన్నారు. తాము ఇచ్చే స్మార్ట్ కార్డు ప్రభుత్వం ఇచ్చే ప్రతి పథకానికి అని తెలిపారు. ఇందిరమ్మ ప్రభుత్వం వచ్చిన తర్వాత ధరణిలో విదేశాల సంస్థలకు ఇచ్చిన భూమిని మళ్ళీ తీసుకొస్తున్నాం.. దేశంలో ఎక్కడ లేనటువంటి కొత్త రెవెన్యూ చట్టాన్ని తీసుకొస్తున్నామని పేర్కొన్నారు. తప్పు చేస్తే పేదవాడి సొమ్మును కొల్లగొడితే పేదవాడికి కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు. గుమ్మడికాయ దొంగ అంటే కేటీఆర్ ఎందుకు భయపడుతున్నావో చెప్పాలన్నారు. నీవు ఎందుకు పాదయాత్ర చేస్తున్నావో ప్రజలకు చెప్పాలని తెలిపారు. మనిషిని మనిషిలా గౌరవించని మీరు.. పదవిపోయే సరికి ఇష్టం వచ్చినట్టు మాట్లాడుతున్నారని దుయ్యబట్టారు. చట్టానికి తెలుసు.. ఎప్పుడు, ఎక్కడ ఏమి జరగాలో తెలుసు.. త్వరలో చట్టం తన పని తాను చేసుకుంటూ పోతుందని మంత్రి పొంగులేటి తెలిపారు. రైతులకిచ్చిన మాటని తుచ తప్పకుండా చేస్తామన్నారు. రైతన్నలకి, నిరుద్యోగులకు ఈ ప్రభుత్వం చిత్త శుద్ధితో పని చేస్తుందని అన్నారు. రాబోయే స్థానిక ఎన్నికల వరకు కొత్త పింఛన్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డులు అన్ని పథకాలు ఇచ్చి తీరుతామని మంత్రి పొంగులేటి తెలిపారు. కార్యక్రమంలో పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినీ రెడ్డి, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్ చార్జి అనుమాండ్ల ఝాన్సీరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతి రెడ్డి అలాగే ప్రభుత్వా విప్ రామచంద్రు నాయక్, ఎమ్మెల్యే మురళీ నాయక్, ఎంపీలు, బలరాం నాయక్, కడియం కావ్య పాల్గొన్నారు.

# 11 నెలల్లోనే ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత

(మొదటి పేజీ తరువాయి..)

ఇచ్చారు. నేటితో మెంబర్ షిప్ డ్రైవ్ చివరి దశకు చేరుకుంది. బూత్ , మండల, జిల్లా కమిటీ ల ఎన్నికలపై మార్గనిర్దేశర నిర్వహించేందుకు సిద్దమైంది బీజేపీ. బూత్ కమిటీ ఎన్నికల షెడ్యూల్ పై చర్చ నిర్వహిస్తున్నారు ఈ నెల 15 నుండి 25 వరకు బూత్ కమిటీ ఎన్నికలు నిర్వహించేందుకు సన్నాహాలు సిద్దం చేస్తున్నారు. ఇప్పటికే రాష్ట్ర , జిల్లా రిటర్నింగ్ అధికారుల నియామకం జరిగిన విషయం తెలిసిందే. తెలంగాణలో బీజేపీ సభ్యత్వం సుమారు 31 లక్షలు దాటిందని అంచనా వేస్తున్నారు. కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రపంచం లోనే అతి పెద్ద పార్టీ బీజేపీ అన్నారు. రెగ్యులర్ గా సంస్థాగత ఎన్నికల నిర్వహించుకుంటున్న పార్టీ బీజేపీ అని తెలిపారు. తెలంగాణ లో సుమారు 35 లక్షలు చేరుకుందని అన్నారు. ఈ నెల 15 వరకు సభ్యత్వ సేకరణ కొనసాగుతుందన్నారు. వివిధ స్థాయిల్లో బీజేపీ కమిటీల్లో 30శాతం కొత్త వారికి అవకాశం ఇచ్చారని తెలిపారు. బూత్ నుండి జాతీయ స్థాయి వరకు సమర్థులైన వారితో కమిటీ వేసినట్లు వెల్లడించారు. బీజేపీలో కొత్త వారిని చేర్పించాలని, భాగస్వామ్యులను చేయాలన్నారు. ఇతర పార్టీల్లో ఏమీ జరుగుతుంది తెలుసు. కుటుంబాల ఆధారంగా నడిచే పార్టీ లు అవి. ఆ పార్టీ లకి తరవాత ప్రెసిడెంట్ అవుతారో ముందే చెప్పొచ్చని తెలిపారు. బీజేపీ మాత్రం ప్రజాస్వామ్యంగా ముందుకు వెళ్తుంది? ఎవరైనా పార్టీ లో అధ్యక్షులు కావొచ్చన్నారు. ఇకపోతే తెలంగాణ పరిస్థితి పెనం నుండి పొయ్యి లో పడ్డట్టు అయిందన్నారు. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది అవుతుంది. ఒక కొత్త పెన్షన్ ఇవ్వలేదని మండిపడ్డారు. అప్పులు మాత్రం విపరీతంగా చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల పక్షాన పోరాటం చేయాలని కిషన్ రెడ్డి తెలిపారు. ఒక వైపు సంస్థాగత అంశాల పై దృష్టి పెడుతూనే.. రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటం చేయాలన్నారు. ప్రజలకు అండగా నిలబడాలని పిలుపునిచ్చారు. ధాన్యం కొనుగోలు కి కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా ఉన్న రాష్ట్ర ప్రభుత్వం మిల్లర్లు, మధ్య దళారులతో కుమ్మక్కు అయ్యి రైతులకు నష్టం కలిగిస్తుందని తెలిపారు. ముఖ్యమంత్రి మాటలు కోటలు దాటుతున్నాయి కానీ పనులు మాత్రం జరగడం లేదన్నారు. ఇక్కడ ఇచ్చిన హామీలు అమలు చేసినట్టు మహారాష్ట్రలో దుర్మార్గంగా ప్రకటనలు ఇచ్చుకుంటున్నారు

# జైలుకు వెళ్లడానికి నేను సిద్దమే

(మొదటి పేజీ తరువాయి..)

డెస్టినేషన్‌గా మార్చినందుకా..? కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్ర పిల్లల భవిష్యత్‌కు బంగారు బాటలు వేసినందుకా..? అని సూటిగా ప్రశ్నించారు. అటెన్షన్ డైవర్షన్ గేమ్‌లతో రేవంత్ రెడ్డి ఎక్కువ రోజులు తప్పించుకోలేడు. నువ్వు ఎన్ని వేషాలు వేసినా.. మేం నిన్ను విడిచిపెట్టం. ఆరు గ్యారెంటీలను వదిలిపెట్టం. అప్పుడప్పుడు నువ్వు గోకినట్టు చేస్తే మేం కూడా వివరణ ఇస్తాం ఎందుకంటే ప్రజలకు వాస్తవాలు తెలియాలి. ఇన్ని చెప్పినా కూడా కేసు పెడుతాం అంటే నీ ఇష్టమున్న కేసు పెట్టుకో అని రేవంత్ రెడ్డికి కేటీఆర్ తేల్చిచెప్పారు. కేటీఆర్ టార్గెట్ అని పేపర్లలో రాస్తున్నారు. ఆరు గ్యారెంటీల అమలు, వడ్ల కొనుగోలు, రైతుబంధు, దళితబంధు, స్కూటీలు ఇచ్చుడు, తులం బంగారం ఇచ్చుడు, గురుకులాలు బాగు చేసే విషయంలో టార్గెట్ ఉండాలి.. టార్గెట్ కేటీఆర్ కాదు. వేస్తే వేసుకో.. నాకేం ఫరక్ పడేది లేదు. ఓ రెండు, మూడు నెలలు జైల్లో పెట్టి పైశాచిక ఆనందం పొందుతా అంటే నాకేం అభ్యంతరం లేదు. మంచిగా పోతా.. యోగా గిగా చేసుకోని ట్రిమ్‌గా వస్తా.. పాదయాత్ర ఎక్కుతా. నేను భయపడేటోని కాదు. ఈ ఉడుత ఊపులకు భయపడను. గాసిప్స్ పక్కకు పెట్టి.. గవర్నమెంట్ మీద దృష్టి పెట్టాలని రేవంత్ రెడ్డికి కేటీఆర్ సూచించారు. ఇకపోతే మెగా కృష్ణారెడ్డి ఇంటి మీదకు ఏసీబీని పంపే దమ్ముందా..? అని సీఎం రేవంత్ రెడ్డికి కేటీఆర్ సవాల్ విసిరారు. నీవు మొగోనివే అయితే మెగా కృష్ణారెడ్డి కంపెనీని బ్లాక్ లిస్ట్‌లో పెట్టి కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. నన్ను ఏసీబీ విచారిస్తుందట.. ఏసీబీ ఫుల్ పామ్ తెలుసా రేవంత్ రెడ్డికి.. తెలుసనుకో.. బ్యాగులతో తిరిగినోడికి ఎందుకు తెల్వదు. ఏసీబీ అంటే యాంటీ కరప్షన్ బ్యూరో. ఏసీబీని కరప్షన్‌కు వ్యతిరేకంగా వాడాలి. ఇందులో కరప్షన్ ఏడుంది.. కాకరకాయ ఏడుంది. నేను అడుగుతున్నా చెప్పు. ఫార్ములా–ఈ రేస్ హైదరాబాద్‌లో ఉండాలని చెప్పి హెచ్ఎండీఏ నుంచి రూ. 55 కోట్లు పంపిన మాట వాస్తవం. దాంట్ల నేను ఏమైనా దాచుకుంటినా..? నాకు ఏమైనా వచ్చాయ..? అని కేటీఆర్ ప్రశ్నించారు. ఈ రేస్ రద్దుతో హైదరాబాద్‌కు నష్టం కలిగించినా రేవంత్ రెడ్డి మీద కేసు పెట్టాలి. హైదరాబాద్ ఇమేజ్ దెబ్బ తీశావు. రేవంత్ రెడ్డిది తెలివితక్కువ నిర్ణయం. ఆగస్టు 25న నరికిండు రేవంత్ రెడ్డి.. 2036 ఒలిపింక్స్‌ను ఇక్కడికి తెస్తడట. ఎంత ఖర్చు అయితదో తెలుసా ఈ సీఎంకు. 2016 ఒలిపింక్స్‌కు రియోలో లక్షా 8 వేల కోట్లు, 2020లో టోక్యోలో 2.9 లక్షల కోట్లు ఖర్చు పెట్టారు. ఈ ఖర్చు మన బడ్జెట్ అంత. ఈ మొగోడు ఒలింపిక్స్ హైదరాబాద్‌లో పెడుతాడట. 50 కోట్లకే ఒర్రుతుండు. నీ ముఖానికి అయితదా..? అంతర్జాతీయ ప్రమాణాతో ఈవెంట్ నిర్వహించడం తెలుసా..? అని కేటీఆర్ నిప్పులు చెరిగారు. చేతనైతే మెగా ఇంజినీరింగ్ మీద పెట్టు కేసు. సుంకిశాలలో గోడ కూలిపోయింది 80 కోట్లు నష్టం వచ్చింది. దమ్ముంటే బ్లాక్ లిస్ట్‌లో పెట్టి మెగా కృష్ణారెడ్డి ఇంటి మీదికి ఏసీబీని పంపు.. ఈస్టిండియా కంపెనీ అన్నావు కదా..? నీవు మొగోనివి అయితే పంపు.. ఏసీబీ కేసు పెట్టు. అవసరమైతే 50 లక్షలతో దొరికిన బ్యాగ్‌మెన్ మీద ఏసీబీ కేసు పెట్టాలి. ఇవాళ రేస్ రద్దు చేయడం కారణంగా జరిగిన నష్టానికి రేవంత్ మీద ఏసీబీ కేసు పెట్టాలి. మేం బ్రాండ్ ఇమేజ్ క్రియేట్ చేశాం. మీరు బ్యాడ్ ఇమేజే క్రియేట్ చేస్తున్నాం. హైడ్రా పేరుతో విశ్వనగరం విజన్‌ను దెబ్బతీస్తున్నావ్ అని రేవంత్ రెడ్డిపై కేటీఆర్ మండిపడ్డారు.

## ఉద్యోగ నియామకాల ఎంపిక ప్రక్రియ

### మధ్యలో నిబంధనలు మార్చరాదు

### సుప్రీంకోర్టు కీలక తీర్పు



**న్యూఢిల్లీ,నవంబర్7 వెలుతురు:**

సుప్రీంకోర్టు గురువారం కీలక నిర్ణయం తీసుకుంది. ఉద్యోగ నియామకాలకు సంబంధించి ఎంపిక పక్రియ ప్రారంభమైన తర్వాత ప్రభుత్వ ఉద్యోగాల్లో నియామకాలకు సంబంధించిన నిబంధనలను మార్చలేమని కోర్టు పేర్కొంది. పోస్టుల ఎంపిక పక్రియ ప్రారంభమైన తర్వాత నియమాలను మధ్యలో మార్చలేమని సుప్రీం కోర్టు రాజ్యాంగ ధర్మాసనం తీర్పు చెప్పింది. ఈ కేసు రాజస్థాన్ హైకోర్టులో ఓ ప్రభుత్వ పోస్టు రిక్రూట్‌మెంట్‌కు సంబంధించినది. ప్రధాన న్యాయమూర్తి డివై చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం ఈ మేరకు తీర్పుల చెప్పింది. సీజేఐ చంద్రచూడ్ నేతృత్వంలోని ఐదుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం ఈ నిర్ణయం తీసుకుంది. జస్టిస్ హ్రిషికేశ్ రాయ్, జస్టిస్ పీఎస్ నరసింహ, జస్టిస్ పంకజ్ మిత్తల్, జస్టిస్ మనోజ్ మిశ్రా బెంచ్ ఈ తీర్పును వెలువరించింది. 2008లో కె.మంజుశ్రీ వర్సెస్ ఆంధ్రప్రదేశ్ కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును బెంచి సమర్థించింది. ఆ కేసు తీర్పు సరైనదని.. దానిని తప్పు అని చెప్పడానికి అవకాశం లేదని పేర్కొంది. 'ప్రభుత్వాలు నియామక పక్రియకు ముందే నిబంధనలు సిద్ధం చేసి ఆ తర్వాతే అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానించాలి. చివరికి ఖాళీలను పూరించిన తర్వాత ఆ పక్రియ ముగుస్తుంది. నిబంధనలు మార్చొచ్చని ముందుగానే చెబితే పర్వాలేదు. నియామక పక్రియ నిబంధనలు ఎవరికి నచ్చినట్లు వారు మార్చడానికి వీల్లేదు. కచ్చితంగా రాజ్యాంగంలోని ఆర్టికల్ 14కు అనుగుణంగా ఉండాల్సిందే. ప్రభుత్వ ఉద్యోగ నియామకాలు పారదర్శకంగా, నిష్పక్షపాతంగా ఉండాలి. మధ్యలో నిబంధనలు మార్చి అభ్యర్థులను ఇబ్బందిపెట్టరాదు.' అని ధర్మాసనం పేర్కొంది.

## వ్యాపారానికి కాదు..

## గుత్తాధిపత్యానికి వ్యతిరేకం

### బిజెపి విమర్శలపై రాహుల్ స్పష్టీకరణ


**న్యూఢిల్లీ, నవంబర్7 వెలుతురు:**

తాను వ్యాపార వ్యతిరేకిని కాదని, కేవలం గుత్తాధిపత్యాన్ని మాత్రమే వ్యతిరేకిస్తానని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ పేర్కొన్నారు. తనను వ్యాపార వ్యతిరేకిగా చిత్రీకరించేందుకు భాజపా ప్రయత్నాలు చేస్తోందన్నారు. అందుకే 'ఓ విషయంపై స్పష్టతనివ్వాలని అనుకుంటున్నట్లు వెల్లడించారు. వ్యాపారంలో గుత్తాధిపత్యం కారణంగా మిగతా వారు అవకాశాలు కోల్పోతారని అన్నారు. భాజపాలోని కొందరు వ్యక్తులు నన్ను వ్యాపార వ్యతిరేకిగా చిత్రీకరిస్తున్నారు. ఉద్యోగాల కల్పన, వ్యాపారానికి, ఆవిష్కరణలకు, పోటీతత్వానికి మద్దతు ఇస్తానని అన్నారు. నేను వ్యాపార వ్యతిరేకిని అస్సలే కాదు. గుత్తాధిపత్యానికి, మార్కెట్ నియంత్రణ శక్తులకు వ్యతిరేకం అన్నారు. కేవలం వేళ్ల సంఖ్యలో వ్యక్తులు ఆధిపత్యం చెలాయించడానికి తాను పూర్తిగా విరుద్ధం అన్నారు. మేనేజిమెంట్ కన్‌స్టలెంట్‌గా నా కెరీర్‌ను ప్రారంభించా. వ్యాపార విజయానికి అవసరమైన అంశాలను అర్థం చేసుకోగలను' అని పేర్కొంటూ సోషల్ మీడియాలో రాహుల్ గాంధీ ఓ వీడియో పోస్టు చేశారు. దేశంలో కొందరు వ్యాపారవేత్తలు గుత్తాధిపత్యం చెలాయిస్తున్నారని ఇటీవల ఓ ఆంగ్ల వార్తా పత్రికకు రాసిన వ్యాసంలో రాహుల్ పేర్కొన్నారు. మార్కెట్‌ను నియంత్రిస్తున్న అటువంటి శక్తుల వల్ల అనేక వ్యాపారాలు క్షీణించాయని, ఉద్యోగాల సృష్టి కూడా కష్టమయ్యిందని అభిప్రాయపడ్డారు. అనేకమంది యువ వ్యాపారవేత్తలు ఇటువంటి గుత్తాధిపత్యాన్ని చూసి భయపడుతున్నారంటూ వ్యాఖ్యానించారు. దీనిపై భాజపా నుంచి విమర్శలు వ్యక్తం కావడంతో రాహుల్ దీనిపై వివరణ ఇచ్చారు.

# భూటాన్ తో ద్వైపాక్షిక సంబంధాల్లో మరో ముందడుగు

**అస్సాం వెలుతురు నవంబర్ 07:**

భారత్–భూటాన్ దేశాల మధ్య మధ్య నేడు చారిత్రక పరిణామం చోటు చేసుకుంది. అసోంలోని దరంగా వద్దనున్న భూటాన్ సరిహద్దులో 'ఇమ్మిగ్రేషన్ చెక్ పోస్ట్' ప్రారంభమైంది. భూటాన్ ప్రధానమంత్రి శెరింగె తోబ్గే, అసోం గవర్నర్ ఆచార్య లక్ష్మణ్ ప్రసాద్, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్, విదేశాంగ శాఖ సహాయ మంత్రి పవిత్ర మార్గరీటా చేతుల మీదుగా కొద్దిసేపటి క్రితం 'ఇమ్మిగ్రేషన్ చెక్ పోస్ట్" ప్రారంభమైంది. ఈ చెక్ పోస్ట్ ఏర్పాటు వల్ల ఇరు దేశాల ప్రజల మధ్య రాకపోకలు మరింత సులభతరం కానున్నాయి. చెక్ పోస్టు ఏర్పాటుతో భారత్ కు లాజిస్టిక్ ఖర్చుల భారం చాలా మేరకు తగ్గనుంది. ఇరుదేశాల మధ్య సత్సంబంధాలు మరింతగా పెరగనున్నాయి. వ్యాపార, వాణిజ్య, సేవా కార్యకలాపాలను సులభతరం కానుంది. ఈ చారిత్రాక పరిణామం నేపథ్యంలో అసోంలోని దరంగా వద్ద ఏర్పాటు చేసిన 'ఇమ్మిగ్రేషన్ చెక్ పోస్టు' ప్రారంభ కార్యక్రమంలో కొద్దిసేపటి క్రితం కేంద్ర మంత్రి బండి సంజయ్ ప్రసంగిస్తూ... 'ఇమ్మిగ్రేషన్ చెక్ పోస్ట్' ప్రారంభంతో భారత్, భూటాన్ దేశాల బహుళ సంబంధాన్ని మరింత సన్నిహితం చేయడంతోపాటు ద్వైపాక్షిక సంబంధాలలో ప్రామాణికత ఏర్పడిందన్నారు. భారత–భూటాన్ సంబంధాలు పరస్పర గౌరవం, సాంస్కృతిక సౌభ్రాతృత్వం, గొప్ప విశ్వాసం పైన నిర్మించబడ్డాయన్నారు. ఇరుదేశాల మధ్య స్నేహం, సహకారం, సామాజికత మన భాగస్వామ్యానికి ప్రబల సాక్ష్యమని పేర్కొన్నారు. ఇరు దేశాల భాగస్వామ్యం సహకార భద్రతా పునాదులు. నీటి వనరులు, విద్యుత్ ఉత్పత్తి, సమాచార, ఆరోగ్యం, సాంస్కృతిక మార్పిడి, వ్యవసాయం, అంతరిక్ష పరిశోధన మరియు విద్య వంటి



కీలక రంగాలకు విస్తరించిందన్నారు. ఇమ్మిగ్రేషన్ చెక్ పోస్టు ఏర్పాటువల్ల రవాణా, వాణిజ్య తోడ్పాటు అందించడం మాత్రమే కాకుండా పొరుగున ఉన్న దేశాలతో సంబంధాలను మరింత బలోపేతం చేయాలన్న భారత్ దృష్టికోణానికి ప్రతీకగా నిలుస్తుందన్నారు. హోంశాఖ పరిధిలోని ల్యాండ్ పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా(LPAI) సరిహద్దుల వద్ద అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా ఆధునిక మౌలిక వసతులు కూడా అందిస్తుందన్నారు. అట్లాగే ప్రయాణికులకు, వ్యాపారులకు సౌకర్యవంతమైన, భద్రత, సమర్థవంతమైన ప్రయాణ అనుభవాన్ని అందిస్తోందన్నారు. దరంగా ఇమ్మిగ్రేషన్ చెక్ పోస్ట్ ద్వారా పొరుగు దేశాలతో ఆర్థిక సహకార, సామాజిక సంబంధాల్లో నూతన అవకాశాలను సృష్టించేందుకు అవసరమైన డిజిటల్ మార్గాలను అన్వేషిస్తోందన్నారు. సరిహద్దుల వ్యాపారంలో విప్లవాత్మక మార్పులకు, భద్రతను పెంచడానికి అత్యాధునిక వనరులను ల్యాండ్ పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా సమకూర్చిందన్నారు. అట్లాగే ల్యాండ్ పోర్ట్ మేనేజ్మెంట్ సిస్టమ్ (LPMS) ద్వారా ఆన్‌లైన్ పార్కింగ్ రిజర్వేషన్, ఆటోమేటెడ్ స్టోరేజ్, సులభతర నియంత్రణ అనుమతులు వంటి సౌకర్యాలతో ల్యాండ్ పోర్ట్ కార్యకలాపాలను డిజిటైజ్ చేస్తుందన్నారు. ఇది కేవలం ఆపరేషనల్ సమర్థతను పెంచేదే కాకుండా, సరకు మరియు ప్రయాణికుల భద్రతను కూడా మెరుగుపరుస్తోందన్నారు. ల్యాండ్ పోర్ట విస్తరణ కేవలం రోడ్డు మార్గం వరకు పరిమితం కాదన్నారు. మల్టీమోడల్ కనెక్టివిటీకి మార్గం సుగమమైందన్నారు. రైల్వే, అంతర్రాష్ట్ర జలమార్గాలను రోడ్డుకు కనెక్ట్ చేసి పొరుగుదేశాలతో మరింత వాణిజ్య సామర్థ్యాన్ని పెంపొందించడమే ల్యాండ్ పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా లక్ష్యమన్నారు. భవిష్యత్తులో భూమి, రైల్వే, జలమార్గాలను కలిపి సరిహద్దుల మధ్య సరకు, సేవలు నిరంతరం కొనసాగేలా మద్దతు ఇవ్వాలన్న లక్ష్యంతో పనిచేస్తున్నామని బండి సంజయ్ తెలిపారు. దీనివల్ల లాజిస్టిక్స్ ఖర్చులు తగ్గుతున్నాయన్నారు. 2030 నాటికి లాజిస్టిక్స్ పర్ఫార్మెన్స్ ఇండెక్స్‌లో ప్రస్తుత టాప్ 25 దేశాల జాబితాలో చేరాలన్న ప్రభుత్వ విజన్ కు కూడా నేటి కార్యక్రమం బలాన్ని ఇస్తుందన్నారు.



# రాచాల ఎఫెక్ట్... ఇర్ఫాన్ ట్రాన్స్ ఫర్

## వనపర్తి సివిల్ సప్లయ్ అధికారి ఇర్ఫాన్ ను రిలీవ్ చేసిన కలెక్టర్



బిసి పొలిటికల్ జెఏసి చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్



**వనపర్తి జిల్లా వెలుతురు నవంబర్ 07:**
వనపర్తి జిల్లా సివిల్ సప్లయ్ అధికారి ఇర్ఫాన్ ను రిలీవ్ చేస్తూ జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. వివరాల్లోకి వెళ్తే గత నెల 30 న ఇక్కడ నుండి బదిలీ అయిన ఇర్ఫాన్ ప్రభుత్వ ఉత్తర్వులను బేఖాతరు చేస్తూ రిలీవ్ కాకుండా నిబంధనలకు విరుద్ధంగా ఇక్కడే కొనసాగుతుండటంతో బిసి పొలిటికల్ జెఏసి చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ బుధవారం వనపర్తిలో ప్రెస్ మీట్ పెట్టి అవినీతి అధికారి ఇర్ఫాన్ ను వెంటనే రిలీవ్ చేయాలనీ లేనిపక్షంలో రాష్ట్ర ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తానని హెచ్చరించడంతో స్పందించిన కలెక్టర్ అతనిని వెంటనే రిలీవ్ చేశారు.

# 'సురక్షిత వాణిజ్యం దిశగా తెగుళ్ల నిర్ధారణ,

## తెగుళ్లు సోకే ప్రమాదం- విశ్లేషణ, తెగుళ్ల వ్యాప్తి, తెగుళ్ల నివారణ చర్యలు' అన్న అంశాలపై ఈ నెల 6 నుంచి 19 వరకు శిక్షణ కార్యక్రమం.

**హైదరాబాద్ వెలుతురు నవంబర్ 07:**
విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ పరిధిలోని కేంద్ర జాతీయ సాంకేతిక, ఆర్థిక సహకార సంస్థ (ITEC)తో కలిసి హైదరాబాద్ లోని జాతీయ మొక్కల ఆరోగ్య యాజమాన్య సంస్థ (ఎన్ఐపీహెచ్ఎం) 'సురక్షిత వాణిజ్యం దిశగా తెగుళ్ల నిర్ధారణ, తెగుళ్లు సోకే ప్రమాదం- విశ్లేషణ, తెగుళ్ల వ్యాప్తి, తెగుళ్ల నివారణ చర్యలు' అన్న అంశాలపై 14 రోజుల శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. ఈ నెల 6 నుంచి 19 వరకూ ఈ కార్యక్రమం జరుగుతుంది. ఈ అంతర్జాతీయ స్థాయి శిక్షణ... తెగుళ్ల వ్యాప్తి నిరోధానికి ఉద్దేశించిన చట్టపరమైన చర్యల అమలు, తెగుళ్ల ప్రమాదాలపై విశ్లేషణ, తెగుళ్ల గుర్తింపు-నిర్ధారణ, తెగుళ్లు వ్యాపించకుండా పర్యవేక్షణ, సురక్షిత వాణిజ్యం కోసం తెగుళ్ల నివారణ చర్యలు (ఫైటోశానిటరీ ట్రీట్మెంట్) అంశాల్లో నైపుణ్యాభివృద్ధికి ఉద్దేశించినది.

रा व स्वा प्र सं
NIPHM

బంగ్లాదేశ్, భూటాన్, కోట్ డి ఐవరీ, ఇథియోపియా, ఎరిత్రియా, ఘనా, నైజీరియా, జమైకా, శ్రీలంక, మలేషియా, మాల్దీవులు, మొరాకో, పెరూ, దక్షిణ సూడాన్, సురినామ్, థాయిలాండ్, జాంబియాతో సహా 17 దేశాలకు చెందిన 26 మంది అధికారులు ఈ శిక్షణ కార్యక్రమానికి హాజరవుతున్నారు. ఎన్ఐపీహెచ్ఎం- డైరెక్టర్ జనరల్ ఐపీవోఎస్ డాక్టర్ సాగర్ హనుమాన్ సింగ్ శిక్షణను ప్రారంభించారు. వ్యవసాయ/ఉద్యాన వస్తువుల సురక్షిత అంతర్జాతీయ వాణిజ్యం ప్రాధాన్యాన్ని ఆయన ప్రముఖంగా పేర్కొన్నారు. డబ్ల్యూటీవో వైద్య, తెగుళ్ల నివారణ (ఫైటో శానిటరీ) ప్రమాణాలకు అనుగుణంగా వాణిజ్య వస్తువుల్లో స్థానిక తెగుళ్లను గుర్తించడం కోసం అత్యాధునిక పద్ధతులను అవలంబించడం ఆవశ్యకమన్నారు. ఇతర ఆక్రమణ జాతులు, తెగుళ్ల గుర్తింపు పద్ధతుల వంటి కీలక అంశాల్లో అవసరమైన నైపుణ్యాలు, అధునాతన పరిజ్ఞానాన్ని అందించడంలో ఈ శిక్షణ కీలక పాత్ర పోషిస్తుందని స్పష్టం చేశారు. గుర్తింపులో అధునాతన పద్ధతులు, తెగుళ్ల నష్టంపై విశ్లేషణ, దాని ప్రభావవంతమైన నిర్వహణ వ్యూహాలు, సరికొత్త పర్యవేక్షణ నైపుణ్యాలు, తెగుళ్ల నివారణ చర్యలు ఇందులో ఉంటాయి. ఈ శిక్షణలో నిపుణుల నేతృత్వంలో సదస్సులు ఉంటాయనీ, ప్రపంచవ్యాప్తంగా పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన మొక్కలను వాణిజ్యపరంగా అందించడానికి ఇవి విశేషంగా ఉపయోగపడతాయని ఆయన పేర్కొన్నారు. పెరుగుతున్న మార్కెట్ అవసరాలను తీర్చడానికీ, కొత్త మార్కెట్లను అందుబాటులోకి తేవడానికీ, వ్యవసాయోత్పత్తులను పరిరక్షించి తద్వారా మొక్కల్లో జీవ భద్రతా సామర్థ్యాన్ని పెంచి ఆహార భద్రతను అందించడానికి ఇది అత్యావశ్యకం.

# సమగ్ర కుటుంబ సర్వేలో పాల్గొనాలని పిలుపునిచ్చిన మంత్రి సీతక్క

**రాపర్తి భాస్కర్ గౌడ్**



**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో. నవంబర్ 7:**
కాంగ్రెస్ ఫైర్ (బ్రాండ్స్), సమ్మక్క సారలమ్మ వారసురాలు మంత్రి సీతక్క మహారాష్ట్ర ఎన్నికల రసవత్తర పోరులో బిజీబిజీగాగడుపుతున్నారు. అయితే రాష్ట్రంలో సమగ్ర కుటుంబ సర్వే ను ప్రారంభించడానికి వచ్చినటువంటి రాహుల్ గాంధీకి ధన్యవాదాలు తెలియజేశారు. తనంతరం మంత్రి సీతక్క మాట్లాడుతూ సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో ప్రజలంతా పాల్గొనాలని పిలుపునిచ్చారు. రాహుల్ గాంధీ గొప్ప వారియర్ అని అన్నారు. కులగణన కోసం ఎంతో కాలంగా పోరాటం చేస్తున్నారు, వారి కులగణన ఆలోచనను తెలంగాణ ఆచరిస్తోందని అన్నారు. దేశంలో కుల గణన జరిగితే అట్టడుగు వర్గాలకు మరియు అభివృద్ధికి దూరంగా ఉన్న కులాలకు న్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. ఊరూరా ఉత్సవంగా, ఉద్యమంగా తమ వివరాలు నమోదు చేసుకోవాలని విజ్ఞప్తి చేసారు. మహారాష్ట్ర పర్యటనలో ఉన్న మంత్రి సీతక్క వీడియో ద్వారా తమ సందేశాన్ని ప్రజలకు తెలిపారు.

# 2 లక్షల ఉద్యోగాలకు జాబ్ క్యాలెండర్ ద్వారా భర్తీ చేస్తాం: ఉప ముఖ్యమంత్రి



( రాపర్తి భాస్కర్ గౌడ్)

**వెలుతురు. హైదరాబాద్ బ్యూరో. నవంబర్ 7:**
నీళ్లు, నిధుల, నియామకాల పునాదిగా పోరాడి సాధించుకున్న తెలంగాణలో ఖాళీగా ఉన్న 2 లక్షల ఉద్యోగాలు జాబ్ క్యాలెండర్ ద్వారా భర్తీ చేస్తామని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రకటించారు. గురువారం నాడు హైదరాబాద్ లోని అశోక్ నగర్ లో రావోస్ సివిల్ సర్వీసెస్ కోచింగ్ సెంటర్ ను ఆయన ప్రారంభించారు ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడారు.నిరుద్యోగులు ఉన్నత ఉద్యోగాలకు ప్రిపేరవుతున్న విద్యార్థులకు సరైన గైడెన్స్ ఉన్నప్పుడే వాళ్లు విజయాలు సాధిస్తారని, ఒకప్పుడు తెలుగు సమాజం దేశం లోనే సివిల్ సర్వీస్ ఎంపిక లో మూడో స్థానంలో ఉండేదని, ఇప్పుడు అది తగ్గిందని, ఇక ప్రజా ప్రభుత్వం అధికారం చేపట్టిన తరువాత జాబ్ కాలెండర్ ఇచ్చి ఇప్పటికే విజయవంతంగా 50 వేల నియామకాలను చేపట్టిందని ఉపముఖ్యమంత్రి విక్రమార్క అన్నారు. ఈ సందర్భంగా సమాజం నుంచి తీసుకుని సమాజానికే ఇవ్వడం అనే ఆలోచన నుండి వచ్చిన రావూస్ అకాడమీ మోహన్ రావు ని ఈ సందర్భంగా భట్టి విక్రమార్క గారు అభినందించారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

# నేడు సీఎం మూసి పాద యాత్ర

## రూటు మ్యాప్ ను పరిశీలిస్తున్న మంత్రులు కోమటి రెడ్డి, తుమ్మల

(రాపర్తి భాస్కర్ గౌడ్)




**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, నవంబర్ 7:**
మూసీ పునరుజ్జీవం కోసం సీఎం రేవంత్ రెడ్డి చేస్తున్న పాదయాత్రకు మద్దతుగా అన్నివర్గాల ప్రజలు తరలిరావాలని రాష్ట్ర రోడ్లు. భవనాలు & సినిమాటోగ్రఫీ శాఖమాత్యులు కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి కోరారు. ఈ నెల 8న వలిగొండ మండలం సంగెం వద్ద మూసీని సీఎం రేవంత్ రెడ్డి పరిశీలించనుండగా, సీఎం నడిచే దారిని, ఏర్పాట్లనుమంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు తో కలిసి పరిశీలించిన మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి, ఇక్కడ పండిన పంటలు, చేపలు కూడా ఎవరూ తినలేని పరిస్థితి నెలకొంది. దీనివల్ల రైతులు, మత్స్యకారులు ఇబ్బందులు పడుతున్నారు , ఉపాధి కోల్పోతున్నార ని వెంకట్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కాలుష్యమయమైన మూసీని ప్రక్షాళన చేసి పునరుజ్జీవం చేయడానికి ప్రభుత్వం కృషి చేస్తుంటే ప్రతిపక్షాలు అడ్డుపడుతున్నాయని మంత్రి వెంకట్ రెడ్డి మండిపడ్డారు. ఈ కార్య క్రమంలో ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి. ఏమ్మెల్యేలు కుంభం అనిల్ కుమార్ రెడ్డి. బీర్ల ఐలయ్య యాదవ్ లు,ఉమ్మడి నల్గొండ జిల్లా ప్రజా ప్రతినిధులు. కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# అక్రమంగా పిజి మెడికల్ సీట్ విక్రయం

## మాజీమంత్రి మల్లారెడ్డికి ఇడి నోటీసులు



**హైదరాబాద్,నవంబర్7( వెలుతురు):**
పీజీ మెడికల్ కాలేజీ సీట్లు అక్రమంగా విక్రయించారనే అభియోగాలపై మాజీ మంత్రి సిహెచ్ మల్లారెడ్డికి ఈడీ అధికారులు గురువారం నోటీసులు జారీ చేశారు. దీనిపై ఈ రోజు జరిగే విచారణకు హాజరు కావాలని ఆయనకు జారీ చేసిన నోటీసుల్లో ఈడీ స్పష్టం చేసింది. దీంతో ఈడీ ఎదుట విచారణకు మల్లారెడ్డి మెడికల్ కాలేజీ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ సురేందర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఈడీకి ఆయన వివరణ ఇచ్చినట్లు సమాచారం. తెలంగాణలో పలు మెడికల్ కాలేజీల్లో పోస్ట్ గ్రాడ్యుయేషన్ సీట్లు విక్రయించారంటూ ఆరోపణలు వెల్లువెత్తాయి. ఆ క్రమంలో ఈడీకి ఫిర్యాదులు అందాయి. ఈ నేపథ్యంలో ఈడీ రంగంలోకి దిగింది. అందులోభాగంగా గతేడాది జూన్‌లో మాజీ మంత్రి సీహెచ్ మల్లారెడ్డి నివాసం, మెడికల్ కాలేజీతోపాటు కార్యాలయాలపై ఈడీ సోదాలు నిర్వహించింది. అలాగే 12 మెడికల్ కాలేజీల్లో సైతం సోదాలు చేపట్టింది. ఈ సందర్భంగా కీలక డాక్యుమెంట్లు, పెన్‌డ్రైవ్‌లు, హార్డ్‌డిస్క్‌లను సైతం ఈడీ స్వాధీనం చేసుకుంది. రాష్ట్రంలోని 10 ప్రైవేట్ మెడికల్ కాలేజీల్లోని 45 సీట్లను బ్లాక్ చేసి విక్రయించినట్లు.. ఈడీ తన సోదాల్లో గుర్తించింది. దాంతో దీనిపై వివరణ ఇవ్వాలంటూ మాజీ మంత్రి సీహెచ్ మల్లారెడ్డితోపాటు వివిధ ప్రైవేట్ మెడికల్ కాలేజీలకు ఈడీ నోటీసులు జారీ చేసింది.




# ఫార్ములా ఇష్యూలో అసలు దోషీ రేవంతే

## రూ.800 కోట్ల నుంచి 900 కోట్లు రాకుండా అడ్డుకున్నాడు

## రేవంత్‌ను జైలుకు పంపాలి : టీఎస్ రెడ్కో మాజీ చైర్మన్ వై.సతీష్ రెడ్డి

**హైదరాబాద్, నవంబర్ 7 ( వెలుతురు) :**
ఫార్ములా ఈ రేసు విషయంలో అసలు దోషి రేవంత్ రెడ్డి అని, ప్రస్తుతం రాష్ట్రానికి మున్సిపల్ మంత్రిగా ఉన్న రేవంత్ రెడ్డే.. రూ.50 కోట్లు నష్టపోవడానికి కారణమయ్యారని టీఎస్ రెడ్కో మాజీ చైర్మన్ వై.సతీష్ రెడ్డి ఆరోపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..రాష్ట్రానికి రావాల్సిన దాదాపు రూ. 800 కోట్ల నుంచి రూ.900 కోట్ల పెట్టుబడులు రాకుండా అడ్డుకున్నారని విమర్శించారు. కావున రేవంత్‌పై చర్యలు తీసుకొని జైలుకు పంపాలన్నారు.ఎలక్ట్రిక్ వాహనాల వైపు ప్రజలు ఆసక్తి చూపించేలా వారికి అవగాహన కల్పించే ఉద్దేశంతో నాడు ఫార్ములా ఈ రేస్ నిర్వహించడానికి మున్సిపల్ శాఖ మంత్రిగా కేటీఆర్ ఎంత కష్టపడ్డారో.. రెన్యూయెబుల్ ఎనర్జీ డెవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గా నేను దగ్గరుండి చూశాన్నారు. ఫార్ములా ఈ ఆపరేషన్స్ సంస్థను ఒప్పించి, ప్రమోటర్లను తీసుకొచ్చి విజయవంతంగా ఈవెంట్ నిర్వహించారు. మొట్టమొదటి ఫార్ములా ఈ రేస్ ఎక్కడ జరిగింది అంటే.. హైదరాబాద్ లోనే అని భవిష్యత్ తరాలు కూడా చెప్పుకుంటాయి. అంతేకాదు ఈ మొబిలిటీ వీక్ పేరుతో కార్యక్రమాలుచేపట్టి ఎలక్ట్రిక్ వాహనాల గురించి ప్రజలకు అవగాహన కల్పించే ప్రయత్నం చేశారని గుర్తు చేశారు. అలాగే ఫార్ములా ఈ రేస్ నిర్వహణతో హైదరాబాద్‌కు గ్లోబల్ ఇమేజ్ వచ్చింది. అంతర్జాతీయ ప్రముఖులు, సినీ, క్రీడారంగా ప్రముఖులు హైదరాబాద్‌కు వచ్చి ఈ ఈవెంట్‌లో పాల్గొన్నారు. ప్రస్తుతం బీజేపీ ఎంపీగా ఉన్న కొండా విశ్వేశ్వర్ రెడ్డి కూడా ఫార్ములా ఈ రేస్ ను స్వాగతించారు. స్వయంగా ఆయన కుమారుడే ఈ రేస్ లో పాల్గొన్నారని పేర్కొన్నారు. 2023లో జరిగిన ఈవెంట్‌కు ప్రభుత్వం చేసిన ఖర్చు ఒక్క రూపాయి కూడా వృథా కాలేదు. దాదాపు రూ.700 కోట్ల విలువైన పెట్టుబడులు వచ్చాయన్నారు. ప్రభుత్వం స్వయంగా ఖర్చు పెట్టింది తక్కువే అయినా.. రాష్ట్రానికి జరిగిన లాభం మాత్రం చాలా ఎక్కువని స్పష్టం చేశారు. 2024లో కూడా రేస్ మన రాష్ట్రంలోనే జరగాలని, మరిన్ని పెట్టుబడులు వస్తాయని కేటీఆర్ భావించారు.

# సంపాదకీయం..

## భారత్‌తో బంధం బలపడేనా ?

అమెరికా అధ్యక్షుడుగా ట్రంప్ మరోమారు ఎన్నిక కావడంతో..ఇప్పుడు మనదేశం కోణంలో చూస్తే సంబంధాలు బలంగానే ఉండే అకాశం ఉంది. ట్రంప్‌తో ప్రధాని మోడీకి మధ్య మంచి మితృత్వం ఉన్న కారణంగా ఆశాజనకంగా ఉంటుందన్న అంచనాలు మొదలయ్యాయి. అయితే ప్రధానంగా హెచ్-1 వీసాలు, గ్రీన్ కార్డులు, ఉద్యోగావకాశాలు వంటి వాటిపైనే యువత దృష్టి సారిస్తోంది. నిజానికి ఇప్పుడు ఉద్యోగ భద్రత అన్నది అమెరికాలో లేకుండా పోయింది. ఏ రోజు ఎవరిని ఊడబెరుకుతారో అన్నది సమస్యగా మారింది. ఈ అంశాల్లో మోడీ కూడా ట్రంప్‌తో అమరమరికలు లేకుండా మాట్లాడాలి. అమెరికాకు మళ్లీ స్వర్ణయుగాన్ని తీసుకువస్తానని అధ్యక్ష ఎన్నికల్లో విజయం సాధించిన డొనాల్డ్ ట్రంప్ ఇప్పటికే చెప్పారు. నిజానికి రాజకయింగా మార్పు జరిగి నప్పుడు ప్రపంచంలో ఏ దేశంలో అయినా కొత్త ఆశలు పుట్టుకుని వస్తాయి. అగ్రరాజ్యం అమెరికాలో కూడా ఇప్పుడు అదే పరిస్థితి ఉంది. ఈ రాజకీయ మార్పు అమెరికాను మళ్లీ గొప్పదిగా చేసేందుకు దోహదం చేయగలిగితే..అది ప్రపంచ దేశాలపైనా ప్రభావంచూపుతుంది. ఈ ఎన్నికల్లో రిపబ్లికన్లు నిర్వహించిన ప్రచారం అతిపెద్ద రాజకీయ ఉద్యమంగానే చూడాలి. బైడెన్ వయసు మీద పడడంతో సరిగ్గా నిర్ణయాలు తీసుకోలేక పోయారు. అలాగే కమలా హారిస్ కూడా అధ్యక్షుడిని ప్రభావితం చేసి ధృఢమైన నిర్ణయాలకు అడుగువేయలేక పోయారు. ఇది ఓ రకంగా సగటు అమెరికన్లను కలచి వేసిందనే చెప్పాలి. అందుకే గతంలో ఎప్పుడూ లేనంతగా అమెరికా గతంలో ఎన్నడూ చూడని విజయాన్ని ట్రంప్ చేజిక్కించుకున్నారు. అందువల్ల ఈ విజయానికి మరింత ప్రాముఖ్యత ఉంది. అమెరికా ను బలంగా, సురక్షితంగా, సుసంపన్నంగా చేసేవరకు విశ్రమించబోనని కూడా ట్రంప్ ప్రకటించారు. దేశాన్ని తీర్చిదిద్దే ప్రయత్నంలో, తన కర్తవ్య నిర్వహణలో ప్రజలంతా చేతులు కలపాలని కోరుతున్నట్లుగా కూడా ట్రంప్ ప్రకటించారు. అమెరికా చరిత్రలో ఎప్పుడూ లేనంతగా ప్రజలు ఏకపక్షంగా ట్రంప్ విజయానికి దోహదపడ్డారు. భిన్నమైన సంస్కృతులు నేపథ్యాలున్నవారు ఉమ్మడి లక్ష్యాల కోసం ఏకతాటిపైకి రావడం చరిత్రాత్మకం. ప్రజలకిచ్చిన వాగ్దానాలు పూర్తిచేయడంలో ఏ శక్తీ తనను ఆపజాలదని ట్రంప్ కూడా ధృడంగానే ఉన్నారు. అసలైన అమెరికన్లకు దేశంలో ఉద్యోగ అవకాశాలు దక్కకుండా పోతున్నాయనీ, అమెరికా ఉత్పత్తుల అమ్మకాలకు అన్నిచోట్ల అడ్డంకులు ఎదురవుతున్నాయన్నదే ట్రంప్ నినాదం. తొలిసారి అధ్యక్షుడిగా ఎన్నికైనప్పుడు కూడా ఆయన ఇదే అభిప్రాయంతో ఉన్నారు. ట్రంప్ పదేపదే చెబుతు న్నట్లుగా.. అమెరికా ఎదుర్కొంటున్న ఈ సమస్యకు కారణం నాలుగు దశాబ్దాలుగా ఆ దేశ పాలకులు అనుసరించిన విధానాలేనని చెప్పవచ్చు. అలాగని అమెరికా మీద ఆధారపడ్డ ఇతర దేశాల వారిని చులకన చేయడం కూడా మంచిది కాదు. అన్ని దేశాల ఆర్థిక విధానాలను నయానా భయాన సరళీకరించి విదేశీ పెట్టుబడులకు ద్వారాలు తెరిచేలా చేసింది అమెరికా విధానకర్తలే. 1990ల నుంచి బాగా ఊపందుకున్న ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఒక దశ దాటిన తర్వాత అవసరమైన స్థాయిలో అమెరికన్ యువతకు ఉద్యోగాలను సృష్టించలేదు. ఈ రంగంలో కూడా చౌకగా లభ్యమయ్యే ఆసియా నిపుణులే ఎక్కువగా లబ్ది పొందారు. ఇటీవల వచ్చిన కృత్రిమ మేధో సాంకేతిక పరిజ్ఞానం కూడా ఊడిపోయే ఉద్యోగాలతో పోల్చితే సృష్టి అయ్యే ఉద్యోగాల సంఖ్య తక్కువే. కోవిడ్ అనంతరం ఐటీ రంగంలో హేమాహేమీలు అనదగిన కంపెనీలు కూడా పోటీలు పడి ఉద్యోగులను తగ్గించుకునే పనిలో పడ్డాయి. ఈ పరిణామాల నేపథ్యంలో ట్రంప్ ప్రధానంగా మధ్యతరగతి శ్వేత జాతీయులను ఆకర్షించడమే లక్ష్యంగా చేసుకుని రాజకీయాలను మొదలుపెట్టారు. మొదటిదఫా అధ్యక్ష ఎన్నికల్లో పోటీపడేనాటికే ఆ దిశలో అడుగులు వేసి విజయం సాధించారు. శ్వేతజాతి మధ్యతరగతికి ఉద్యోగ అవకాశాలు దక్కకపోవటానికి విదేశాలే కారణమని దుమ్మెత్తిపోశారు. తన ఉత్పత్తులతో అమెరికా మార్కెట్‌ను ముంచెత్తిన చైనాతో మొదలుపెట్టిన రాజకీయయుద్ధంలో అవసరమను కున్న చోట భారత్‌నీ లాగారు. అమెరికా ఉత్పత్తులపై భారత్ విపరీతంగా దిగుమతి సుంకాలు విధిస్తోందని విరుచుకుపడ్డారు. తాజా ఎన్నికల్లో అయితే మంచి జీతాలుండే ఉద్యోగాలన్నిటినీ భారతీయులు కొట్టేస్తున్నారనీ ఆక్షేపించారు. వివిధ రంగాల్లో అమెరికా ఆధిపత్యం తగ్గటానికి, ఉద్యోగాల క్షీణతకు ఇతర దేశాల చర్యలే కారణమన్నట్లుగా ఆయన చేసిన ప్రచారానికి లక్ష్యం శ్వేత జాతీయులను ఆకర్షించడమే. అమెరికా జనాభాలో 60 శాతానికి కాస్త అటుఇటుగా ఉన్న శ్వేతజాతీయులను తనవైపు తిప్పుకోవటంలో మొదటిసారిలాగే రెండోసారి ట్రంప్ విజయం సాధించారు. శ్వేతజాతీయుల ఆధిపత్యానికి ముప్పు ముంచు కొస్తుందనే ఒకరకమైన భయాన్ని, ఆందోళనను కలిగించటంలో ట్రంప్ సఫలీకృతమయ్యారు. ఉద్యోగ భద్రతను, ఉద్యోగ కల్పనను తగినంత ఇవ్వలేని ఆర్థిక వ్యవస్థ అభద్రతా సమాజాన్ని సృష్టిస్తుంది. కాలం గడుస్తున్న కొద్దీ రాజకీయ నాయకుల్లో మార్పుని చూడటం సహజం. కానీ ట్రంప్‌ని నిశితంగా చూసిన వారెవరూ ఆయన ఆలోచనల్లో మార్పు వచ్చిందని భావించటం లేదు. నియంతలే కాకుండా, ప్రజాస్వామ్య ఎన్నికల ద్వారా అధికారం చేపట్టి నియంతృత్వ పోకడలను ప్రదర్శిస్తున్న నేతలు ట్రంప్ రెండోసారి అధికారం చేపట్టటాన్ని తమకు సానుకూలంగా భావిస్తున్నారు. రష్యా అధినేత పుతిన్ కొంత ఊపిరి పీల్చుకునే అవకాశం ఉంది. రష్యా పెట్టే షరతులకు ఉక్రెయిన్ అంగీకరించేలా చేసి యుద్ధాన్ని విరమింపచేస్తానని ట్రంప్ బహిరంగంగానే ప్రకటించారు. ఇజ్రాయెల్ నేత నెతన్యాహుకు కూడా ట్రంప్ పట్ల వ్యతిరేకత ఉందని చెప్పలేం. హమాస్ నిర్మూలన పేరుతో గాజాలో సాగుతున్న నరమేధాన్ని ఆపేలా ట్రంప్ తనపై ఒత్తిడి తెస్తారని ఇజ్రాయెల్ పాలకవర్గాలూ భావించటం లేదు. వీటన్నిటికంటే ముఖ్యమైంది వాతావరణ మార్పులపై కార్యాచరణ. అసలు వాతావరణ మార్పులే ప్రమాదకరంగా లేవనీ ప్రమాదకరమని ప్రచారం చేసే వాళ్లవి డొల్ల వాదనేనని ట్రంప్ అనేకసార్లు ఈసడించారు. ప్యారిస్ వాతావరణ ఒప్పందం నుంచి అమెరికా వైదొలుగుతున్నట్లు తాను గతంలో అధ్యక్షుడిగా ఉన్నప్పుడే ప్రకటించారు. పాత వైఖరికే కట్టుబడి ట్రంప్ వ్యవహరిస్తే ప్రపంచానికి వాతావరణపరంగా గడ్డుకాలం తప్పదనే అనుకోవాలి. మొత్తంగా భారత్‌తో ఉన్న సంబంధాల విషయంలో పెద్దగా కఠిన వైఖరిని ప్రదర్శించే అవకాశం ఉండకపోవచ్చు.

# ఆందోళనకరంగా అంతర్జాతీయ పరిణామాలు

### ఉద్యోగాల కోతతో భారతీయులపై ప్రభావం

### గుబులు పుట్టిస్తున్న హెచ్1 బి వీసాల వ్యవహారం

**న్యూఢిల్లీ,నవంబర్7( వెలుతురు):** దేశంలో నిరుద్యోగం తాండవిస్తున్న వేళ అంతర్జాతీయ పరిస్థితులు కూడా భారతీయులకు ఆందోళన కలిగిస్తున్నాయి. ప్రధానంగా అమెరికా తదితర దేశాల్లో పనిచేస్తున్న వారికి ఆందోళన కలిగించేవిగా ఉన్నాయి. ట్విట్టర్,మెటా తదితర సంస్థల్లో పరిణామాలతో చాలామంది రోడ్డున పడే ప్రమాదం ఏర్పడింది. ట్విట్టర్ లో ఉద్యోగం కోల్పోయిన అమెరికాలోని మనోళ్లకు కొత్త చిక్కు వచ్చి పడింది. హెచ్ 1బీ వీసాపై అక్కడ ఉంటున్న మనోళ్లు.. రెండు నెలల్లోగా కొత్త ఉద్యోగంలో చేరాలి. లేదంటే అమెరికా వదిలి వెళ్లిపోవాల్సి ఉంటుంది. దీంతో ట్విట్టర్ తదితర సంస్థల్లో ఉద్యోగం కోల్పోయిన మనోళ్లందరూ కొత్త జాబ్ కోసం ప్రయత్నాలు చేస్తున్నారు. అమెరికాలోని కంపెనీలు నాన్ ఇమిగ్రెంట్ వీసా హెచ్ 1బీ కింద ఇతర దేశాల ఎంప్లాయీస్ ను తీసుకుంటాయి. ఈ వీసా కింద ఎక్కువ శాతం మన దేశం, చైనా వాళ్లే వెళ్తుంటారు. హెచ్-1బీ వీసాతో మూడేండ్ల పాటు అమెరికాలో ఉండొచ్చు. ఈ గడువు పొడిగించుకునే అవకాశం కూడా ఉంది. మొత్తం మీద ఆరేండ్లకు మించి ఉండరాదు. అయితే చట్ట ప్రకారం.. ఉద్యోగం లేకుండా హెచ్ 1బీ వీసాపై అమెరికాలో ఉండడానికి వీల్లేదు. ఈ వీసా ఉండి ఉద్యోగం కోల్పోయిన వాళ్లు రెండు నెలల వరకు దేశంలో ఉండొచ్చు. అంతలోపు వేరే ఉద్యోగంలో చేరాలి. లేదంటే దేశం వదిలి వెళ్లాల్సి ఉంటుంది. ఈ క్రమంలో ఎక్స్‌లో ఎంతమందిని కంపెనీ తొలగించిందనేది




స్పష్టత లేదు. ఒకవేళ కొత్త జాబ్ దొరకకున్నా హెచ్ 1బీ వీసాదారులు అమెరికాలో ఉండేందుకు ఒక అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. వాళ్లు బీ2 వీసాకు మారాలని సూచిస్తున్నారు. ఇది విజిటర్ వీసా. దీనిపై గరిష్టంగా 6 నెలలు అమెరికాలో ఉండొచ్చు. ఆ తర్వాత కొన్ని నెలలు పొడిగించుకునే అవకాశం కూడా ఉంది. 45 రోజుల్లోగా జాబ్ దొరక్కపోతే బీ2 వీసాకు దరఖాస్తు చేసుకోవాలి. దీంతో మాజీ ఉద్యోగులకు కొంత టైమ్ దొరుకుతుంది. అప్పుడు కొత్త జాబ్ చూసుకొని మళ్లీ హెచ్ 1బీకి మారిపోవచ్చు. అయితే బీ2 వీసాపై ఉద్యోగం చేసేందుకు అవకాశం లేదు. ఈ టైమ్‌లో బతికేందుకు అవసరమైన డబ్బులు సమకూర్చు కోవాలని యూఎస్ ఇమిగ్రేషన్ సూచిస్తోంది. కాగా, మాజీ ఉద్యోగులు కొంద రు వర్సిటీల్లో అడ్మిషన్లకు ప్రయత్నిస్తున్నారు. మరోవైపు ఫేస్ బుక్ మాతృసంస్థ మెటా భారీ సంఖ్యలో ఉద్యోగుల్ని తొలగించేందుకు సిద్ధమైనట్లు తెలుస్తోంది. ఈ వారంలోనే వేలాది మంది ఉద్యోగుల్ని ఇంటికి సాగనంపేం దుకు ప్రణాళిక సిద్ధం చేసినట్లు సమాచారం. అయితే దీనిపై స్పందించేందుకు మెటా నిరాకరించింది. సెప్టెంబర్ క్వార్టర్ లో నిరాశజనక ఫలితాలు నమోదవుతాయని భావిస్తున్న మెటా వచ్చే ఏడాది నాటికి కంపెనీ స్టాక్ వాల్యూ 67బిలియన్ డాలర్ల మేర తగ్గుతుందని అంచనా వేస్తోంది. ఈ ఏడాది ఇప్పటికే మెటా అర ట్రిలియన్ డాలర్ల మేర నష్టాన్ని మూటగట్టుకుంది. దీనికి తోడు ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక వృద్ధిరేటు తగ్గడం, టిక్ టాక్ నుంచి ఎదురవుతున్న పోటీ, యాపిల్ ప్రైవసీ పాలసీలో చేసిన మార్పులు, మెటావర్స్ కోసం భారీ మొత్తంలో పెట్టుబడి పెట్టాల్సి ఉండటం తదితర అంశాలు తలకు మించిన భారాన్ని మోపుతున్నట్లు మెటా చీఫ్ జూకర్ బర్గ్ భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఇక మెటావర్స్ కోసం భారీ మొత్తంలో పెడుతున్న పెట్టుబడి నుంచి పదేళ్ల తర్వాత గానీ రాబడి వచ్చే అవకాశం లేదు. కాస్ట్ కట్టింగ్‌లో భాగంగా ఉద్యోగ నియామకాలను పక్కన బెట్టడంతో పాటు ఉన్న ఉద్యోగులను సైతం సాగనంపాలని అనేక కంపెనీలు నిర్ణయించినట్లు సమాచారం. ఇలాంటి పరిస్తితి అమెరకిన్లకైనా, మనకైనా తట్టుకోవడం కష్టం. అలా కాకుండా మానవ వనరులను ఉపయోగించుకునేలా ఆయా కంపెనీలు ప్రణాళికలు సిద్ధం చేసుకోవడం ఉత్తమం.

# అమెరికా రాజకీయాల్లో కొత్త శక్తి

### అనూహ్యంగా పైకి వచ్చిన ఎలెన్ మస్క్

**వాషింగ్టన్,నవంబర్7( వెలుతురు):** అమెరికా అధ్యక్ష ఎన్నికలను మస్క్ శాసించాడనటం అతిశయోక్తి కాదేమో. ఇప్పుడెక్కడ చూసినా ఇదే చర్చ సాగుతోంది. మస్క్ ప్రొఫైల్‌లో మాత్రం కొత్త ట్యాగ్ యాడ్ అవ్వడం పక్కాగా కనిపిస్తోంది. అమెరికా రాజకీయాల్లో మస్క్ మార్క్ మొదలుకానుంది. ఆయన తనకున్న ఫాలోయింగ్‌తో పాటు ఇతర పద్ధతుల ద్వారా ట్రంప్ గులుపు లక్ష్యంగా పనచేశారని చెప్పవచ్చు. ఈ ఎన్నికలతో కొత్త స్టార్‌గా ఎలాన్ మస్క్ ఆవిర్భవించాడని డొనాల్డ్ ట్రంప్ స్వయంగా పేర్కొనడం విశేషం. అసలు హాఫ్ డెమోక్రట్, హాఫ్ రిపబ్లికన్‌ను అని కొన్నేళ్ల కిందట చెప్పుకొన్న మస్క్ ఇప్పుడు పూర్తిగా ట్రంప్ పక్షం వహించారు. అసలు 2016, 2020 ఎన్నికల్లో డెమొక్రట్ల పక్షానే మస్క్ నిలిచారు. కానీ, బైడెన్ కార్యవర్గంతో ఆయనకు విభేదాల కారనంగా ట్రంప్ వైపు మొగ్గు చూపారు. మస్క్ మొదటి నుంచీ ట్రంప్‌నకు వ్యతిరేకి. 2016 తర్వాత ఒకసారి 'అధ్యక్షుడిగా ఆయన సరైన వ్యక్తి కాదు' అని వ్యాఖ్యానించారు. 2022 మొదట్లో కూడా ట్రంప్ మళ్లీ ఎన్నికల్లో నిలబడకూడదని వ్యాఖ్యానించారు. అంతేకాదు.. ట్రంప్ పాలనలో నిత్యం చాలా హైడ్రామా ఉంటుందన్నారు. కానీ, మస్క్ ట్విటర్‌ను కొనుగోలు చేశాక ఇద్దరి మధ్య సంబంధాల్లో మార్పు వచ్చింది. అప్పటికే ట్రంప్‌ను సోషల్ మీడియాలు వెలివేశాయి. ఆ సమయంలో మస్క్ ఆయన్ను ఎక్స్ లోకి తిరిగి ఆహ్వానించారు. ట్రంప్ అకౌంట్‌ను పునరుద్ధరించారు. మస్క్ సాధారణంగా తాను తటస్థంగా ఉంటానని చెబుతుంటారు. కొవిడ్ సమయంలో బైడెన్ బాధ్యతలు చేపట్టారు. ఆయన పరిపాలన తీరు, పాలసీలు కొన్ని మస్క్‌కు నచ్చలేదు. వీటిని అతడు బహిరంగంగానే తప్పు పట్టాడు. దీంతో విభేదాలకు బీజం పడింది. 2021లో శ్వేతసౌధంలో విద్యుత్తు వాహనాలపై ఓ సదస్సు జరిగింది. దీనికి అమెరికాలోని పెద్ద కంపెనీ టెస్లాను ఆహ్వానించలేదు. దేశంలో 74శాతం విద్యుత్తు వాహనాలు టెస్లావే. 2021 సెప్టెంబర్లో మస్క్ కంపెనీ స్పేస్‌ఎక్స్ పౌర అంతరిక్ష యాత్రను విజయవంతంగా చేపట్టింది. బైడెన్ తప్ప అందరూ ఆయనకు అభినందనలు తెలిపారు. తాము అనుకున్నది చేయడం సాధ్యం కావడంలేదని మస్క్ ఓ సందర్భంలో అసంతృప్తి వ్యక్తం చేశారు. 2022లో డెమొక్రటిక్ పార్టీ విభజనకారులకు నిలయమని, అది విద్వేష పూరితమైన పార్టీ అని అభివర్ణించారు. అందుకే తాను రిపబ్లికన్ల వైపు మారిపోతున్నట్లు చెప్పారు. అందుకే దేశాన్ని రక్షించేందుకు ట్రంప్‌నకు ఓటు వేయాలని పిలుపు నిచ్చారు. కమలాహారిస్ విజయం సాధిస్తే ఎక్స్‌ను మూసేయిస్తుందని ఆరోపించారు. మస్క్ మొత్తం ఆరు కంపెనీలు నిర్వహిస్తున్నారు. ఇవి ఆయా రంగాల్లో సృజనాత్మకంగా పనిచేసేవే. ముఖ్యంగా టెస్లా, స్పేస్ ఎక్స్, న్యూరాలింక్ కంపెనీలపై ప్రభుత్వ నిబంధనల ప్రభావం అధికంగా ఉంటుంది. ఈనేపథ్యంలో ట్రంప్‌తో ఉన్న సంబంధాలను వాడుకొని కంపెనీలపై ప్రభుత్వ ఏజెన్సీల నిబంధనల సడలింపులు, ఒత్తిడిని ఆయన తగ్గించుకోవచ్చని విశ్లేషకులు భావిస్తున్నారు. మీడియా, టెక్నాలజీలతో పాటు



ఉన్నతరంగాల ప్రముఖుల పట్ల జోబైడెన్ వ్యవహరిస్తున్న తీరుపై పలుమార్లు ఎలాన్ మస్క్ బహిరంగంగా విమర్శలు గుప్పించారు. ప్రజల్లో ట్రంప్‌పై ఉన్న వ్యతిరేకతను సైతం అనుకూలంగా మార్చేలా మస్క్ తన వ్యూహ, ప్రతివ్యూహాలతో ఆకట్టుకున్నారు. అలాగే ట్రంప్ గెలిస్తే కలిగే ప్రయోజనాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో సూపర్ సక్సెస్ అయ్యారు. అలాగే ప్రపంచకుబేరుల జాబితాలో మస్క్ ముందు వరుసలో ఉండడం, ఆకట్టుకునేలా మాట్లాడం కూడా ట్రంప్‌నకు అనుకూలంగా పనిచేశాయి.

# మహారాష్ట్రలో హోరాహోరీ

### మోదీ ప్రతిష్టకు సవాల్‌గా ఎన్నికలు

### బలపడుతున్న ఇండియా కూటమి




**ముంబయి,నవంబర్7( వెలుతురు):** దేశంలోని ఏ రాష్ట్రంలోనూ జరగని విధంగా మహారాష్ట్రలో శాసనసభ ఎన్నికల సమరం సాగబోతోంది. ఈ ఎన్నికలలో ఆరు కీలక పార్టీలు తలపడుతున్నాయి. గతంలో శివసేనను చీల్చి దానిని చికాకు పెట్టిన మోడీకి ఇప్పుడు ఈ ఎన్నికలు సవాల్ లాంటివే. శిసేనను చీల్చి ఏక్‌నాథ్ షిండేను సిఎంగా చేసినా...ఫలితం లేదు. అక్కడి ప్రజలు బిజెపి కూటమికి వ్యతిరేకంగా ఉన్నారు. మొన్నటి పార్లమెంట్ ఎన్నికల్లో ఇది స్పష్టం అయ్యింది. రాష్ట్రంలో మొత్తం శాసనసభ స్థానాలు 288. ఏ ఒక్క పార్టీకీ రాష్ట్రవ్యాప్తంగా మద్దతు లేదు. ఒక్కో పార్టీకి ఒక్కో ప్రాంతంలో బలం ఉంది. ఈ ఎన్నికలలో పలు అంశాలు ప్రభావం చూపబోతున్నాయి. మరాఠాలు,ఒబిసిల మధ్య వివాదం, ఉల్లి రైతుల డిమాండ్లు, చెరకు పండించే ప్రాంతాలలో ఆందోళనలు? ఇవన్నీ ఓటర్లపై ప్రభావం చూపే అంశాలే. ఈ ప్రాంతంలో చెరకు తోటలు అధికంగా ఉన్నాయి. అవిభక్త ఎన్‌సిపి, కాంగ్రెస్ పార్టీలకు ఇక్కడ మంచి ఆదరణ ఉంది. ఈ ప్రాంతంలోని ఆరు జిల్లాలలో 70 శాసనసభ స్థానాలు ఉన్నాయి. పశ్చిమ మహారాష్ట్ర రాజకీయాలపై సహకార రంగం ప్రభావం ఎక్కువ. 1960 నుండి మహారాష్ట్రను పాలించిన 20 మంది ముఖ్యమంత్రులలో ఐదుగురు ఈ ప్రాంతం వారే. సీనియర్ నేత శరద్ పవార్‌ది కూడా పశ్చిమ మహారాష్టే. 2014 వరకూ ఇక్కడ కాంగ్రెస్-ఎన్‌సిపి కూటమిదే హవా. గత శాసనసభ ఎన్నికలలో అవిభక్త ఎన్‌సిపి 27, కాంగ్రెస్ 12 స్థానాలు గెలుచుకోగా, బిజెపికి 20, శివసేనకు ఐదు స్థానాలు వచ్చాయి. ఇటీవలి లోక్‌సభ ఎన్నికలలో ఈ ప్రాంతంలోని మొత్తం 10 స్థానాలలో ఎంవిఎకు 8 సీట్లు లభించాయి. ఇప్పుడు శరద్ పవార్, ఆయన మేనల్లుడు అజిత్ పవార్ మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమంటోంది. బిజెపి నుండి సీనియర్ నేతలను ఆకర్షించడంలో శరద్ పవార్ విజయం సాధించగలిగారు. రాబోయే శాసనసభ ఎన్నికలలో అజిత్ పవార్ నాయకత్వంలోని ఎన్‌సిపి ఏ మేరకు ప్రభావం చూపుతుందో వేచి చూడాల్సి ఉంది. పశ్చిమ ప్రాంతంలో నెలకొన్న వ్యవసాయ సంక్షోభాన్ని తనకు అనుకూలంగా మార్చుకోవాలని ప్రతిపక్ష ఎంవిఎ ప్రయత్నిస్తోంది పోటీలో కాంగ్రెస్, బిజెపి జాతీయ పార్టీలు కాగా శివసేన, శివసేన (యుబిటి), ఎన్‌సిపి, ఎన్‌సిపి (శరద్ పవార్) ప్రాంతీయ పార్టీలు. అధికారంలో ఉన్న మహాయుతిలో బిజెపి 152, ఏక్‌నాథ్ షిండే నేతృత్వంలోని శివసేన 78, అజిత్ పవార్ నాయకత్వంలోని ఎన్‌సిపి 52 స్థానాలలో అభ్యర్థులను నిలిపాయి. ప్రతిపక్ష మహా వికాస్ అఘాడీ (ఎంవిడి)లో కాంగ్రెస్ 102, సేన (యుబిటి) 96, ఎన్‌సిపి ఎస్‌పి) 87 స్థానాలకు పోటీ చేస్తున్నాయి. ఈ రెండు శిబిరాలూ తమ మిత్రపక్షాలైన చిన్న చిన్న పార్టీలకు కొన్ని స్థానాలను వదిలేశాయి. ప్రస్తుతానికి ఇరు పక్షాల పరిస్థితి నువ్వానేనా అన్నట్టుగా ఉందని రాజకీయ విశ్లేషకులు చెప్పారు. లోక్‌సభ ఎన్నికలలో ఎంవిడికి అధిక స్థానాలు వచ్చినప్పటికీ రెండు కూటములకు వచ్చిన ఓట్ల శాతంలో తేడా స్వల్పమేనని అభరు తెలిపారు. మజ్లిస్, ప్రహార్ జనశక్తి పార్టీ (పిజెపి), వంచిత్ బహుజన్ అఘాడీ (విబిఎ), మహారాష్ట్ర నవనిర్మాణ సేన (ఎంఎన్‌ఎస్) వంటి పార్టీలు ఎన్నికల ఫలితాలను ప్రభావితం చేసే అవకాశాలు లేకపోలేదు. రాజ్ థాకరే నాయకత్వంలోని ఎంఎన్‌ఎస్ మహిమ్‌లో సేన (యుబిటి) ఓట్లకు, నాసిక్‌లో మహాయుతికి నష్టం చేకూర్చవచ్చునని దేశ్‌పాండే అంచనా. హిందుత్వ సంస్థల వేదికగా ఉన్న హిందూ సకాల్ సమాజ్ పలు ప్రాంతాలలో ర్యాలీలు నిర్వహిస్తోంది. ఈ సంస్థ కూడా ఎన్నికల ఫలితాలపై కొంతమేర ప్రభావం చూపే అవకాశం ఉంది. మహారాష్ట్రలో ఆరు ప్రాంతాలు, 36 జిల్లాలు ఉన్నాయి. ఈ ప్రాంతంలోని నాలుగు జిల్లాలలో కలిపి 35 శాసనసభ స్థానాలు ఉన్నాయి. ఇక్కడ గిరిజనులు, ఓబీసీలు అధికంగా ఉంటారు. ఓబీసీల ఓట్లు సంఘటితం కావడంతో గతంలో బిజెపి లబ్ది పొందగలిగింది. ఉల్లి పండించే రైతులలో పెల్లుబుకుతున్న ఆగ్రహం మహాయుతిని దెబ్బతీసే అవకాశాలు కన్పిస్తున్నాయి. గత లోక్‌సభ ఎన్నికలలో బిజెపికి కేవలం రెండు స్థానాలు మాత్రమే వచ్చాయి. కాంగ్రెస్‌కు రెండు, ఎన్‌సిపి (పవార్), శివసేన (యుబిటి)లకు ఒక్కో స్థానం దక్కాయి. గత శాసనసభ ఎన్నికలలో బిజెపికి 13 సీట్లు లభించాయి. ఎన్‌సిపి 7, సేన 6, కాంగ్రెస్ 5 స్థానాలు గెలుచుకున్నాయి. ఉత్తర మహారాష్ట్రలో మజ్లిస్ పార్టీకి రెండు స్థానాలు వచ్చాయి. త సంవత్సరం డిసెంబరులో ఉల్లి ఎగుమతులపై విధించిన నిషేధాన్ని ఈ మేలో తొలగించారు. ఉల్లిపై ఎగుమతి సుంకాన్ని 40 శాతం నుండి 20 శాతానికి తగ్గిస్తూ కేంద్రం గత సెప్టెంబరులో నిర్ణయం తీసుకుంది. ఈ అంశాలు ఓటర్లపై ప్రభావం చూపవచ్చు. ఐదు జిల్లాలలో విస్తరించి ఉన్న కోస్తా ప్రాంతంలో 39 శాసనసభ స్థానాలు ఉన్నాయి. ఇక్కడ బాల్ థాకరే నేతృత్వంలోని అవిభక్త శివసేన ప్రభావం ఎక్కువే. థానే ప్రాంతంలో ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండేకు గట్టి పట్టుంది. ఈ ప్రాంతంలో కూడా మహాయుతి ప్రభుత్వం భారీ మౌలిక సదుపాయాల ప్రాజెక్టులపై ఆశలు పెట్టుకుంది. గతంలో శివసేనకు కంచుకోటలుగా ఉన్న కొంకణ్, రత్నగిరి, సింధుదుర్గ్‌లో కాలూనాలని బిజెపి ప్రయత్నిస్తోంది. కొన్ని దశాబ్దాలుగా ముంబయి, దాని పరిసర జిల్లాలలో అవిభక్త శివసేనకు మంచి పట్టుంది. బృహన్ ముంబయి మున్సిపల్ కార్పొరేషన్‌పై శివసేన పాతిక సంవత్సరాల పాటు అప్రతిహతంగా ఆధిపత్యం చెలాయించింది. రాష్ట్రంలో కొత్తగా చేపట్టిన పారిశ్రామిక ప్రాజెక్టులను ప్రభుత్వం పొరుగున ఉన్న గుజరాత్‌కు కట్టబెడుతోందని ప్రతిపక్షాలు ఆగ్రహం వ్యక్తం చేశాయి. ప్రత్యేక విదర్భ రాష్ట్ర ఏర్పాటుకు బిజెపి వ్యూహాత్మకంగా మద్దతు ఇవ్వడం ఆ పార్టీకి బాగా కలిసొచ్చింది. శివసేన వ్యతిరేకించడంతో ఆ ప్రతిపాదన ఎన్నడూ ముందుకు రాలేదు. విదర్భను పారిశ్రామికంగా అభివృద్ధి చేస్తానంటూ బిజెపి కొత్త పల్లవి అందుకుంది. 2019 శాసనసభ ఎన్నికలలో బిజెపికి 29, శివసేనకు 7 సీట్లు వచ్చాయి. ఇటీవలి సార్వత్రిక ఎన్నికలలో విదర్భలోని 10 స్థానాలలో ఎంవిఎకు 7 సీట్లు లభించాయి. ఆర్‌ఎస్‌ఎస్ కేంద్ర కార్యాలయం ఈ ప్రాంతంలోని నాగపూర్‌లోనే ఉంది. బిజెపికి చెందిన గడ్కరీ, ఫడ్నవీస్ వంటి ప్రముఖ నేతలు ఇక్కడి వారే. సోయాబీన్, పత్తి పండించే రైతులకు పెట్టుబడి వ్యయం అధికంగా ఉండడం ఎన్నికలపై ప్రభావం చూపే అవకాశం ఉంది.



ఇండో- భూటాన్ బార్డర్లో భూటాన్ ప్రధాన మంత్రి శ్రీ దాషో షేరింగ్ తొబ్ గే గారితో కలవడం జరిగింది. ప్రధాని సెక్యూరిటీ, ఆయన అధికారులు, చివరికి జర్నలిస్టు లు కూడా వారి సంప్రదాయ దుస్తుల్నే ధరిస్తారు. సంగప్ప బిజెపి రాష్ట్ర అధికారిక ప్రతినిధి తెలంగాణ

అస్సాం వెలుతురు నవంబర్ 07:

# ఐఎఫ్ఎఫ్ఐ 2024: వర్క్-ఇన్-ప్రోగ్రెస్ ల్యాబ్‌లో ప్రదర్శనకు ఆరు చలనచిత్రాలు

**హైదరాబాద్ వెలుతురు 07 నవంబర్ 2024:**
ఔత్సాహిక దర్శకులకు ఇఫీ "వర్క్-ఇన్-ప్రోగ్రెస్ ల్యాబ్'లో మార్గదర్శనం. ఈ సంవత్సరం ఇండియా ఇంటర్నేషనల్ ఫిలిమ్ ఫెస్టివల్ (ఇంటర్ నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ ఆఫ్ ఇండియా – 'ఐఎఫ్ఎఫ్ఐ')లో వర్క్-ఇన్-ప్రోగ్రెస్ ల్యాబ్ లో ప్రదర్శించడానికి అధికారికంగా ఎంపిక చేసిన ఆరు అసాధారణ ఫిక్షన్ సినిమాల వివరాలను ఫిలిమ్ బజార్ ప్రకటించింది.

ఎంపికైన చలన చిత్రాలు ఇవీ..:

1. త్రిబేణీ రాయ్ (నేపాలీ చిత్రం) షేప్ ఆఫ్ మోమోస్
2. శక్తీధర్ బీర్ (బెంగాలీ చిత్రం) గాంగ్‌శాలిక్ (గాంగ్‌శాలిక్ – రివర్ బర్డ్)
3. మోహన్ కుమార్ వలసల (తెలుగు చిత్రం) ఎర్ర మందారం
4. రిధమ్ జన్వే (గద్దీ, నేపాలీ చిత్రం) కాట్టీ రీ రాట్టీ
5. సిద్ధార్థ్ బాడీ (మరాఠీ చిత్రం) ఉమాల్
6. వివేక్ కుమార్ (హిందీ చిత్రం) ద గుడ్, ద బ్యాడ్, ద హంగ్రీ.

వర్క్-ఇన్-ప్రోగ్రెస్ ల్యాబ్ ఈ సంవత్సరం కూడా ఇటు ఆఫ్‌లైన్ సమావేశాలతో పాటు, అటు ఆన్‌లైన్ సమావేశాలను




నిర్వహించనుంది. ఈ పద్ధతి దర్శకులు, గురువులు వాస్తవ కాల ప్రాతిపదికన మేధోమథనం జరపడానికి, పోస్ట్- ప్రొడక్షన్ సంబంధిత అండదండలను ఏయే విధాలుగా అందుకోవచ్చో తెలుసుకొనే అవకాశాన్ని ఇస్తుంది. ఎంపిక చేసిన ఆరు చలనచిత్రాలలో అయిదు చలన చిత్రాలు యువ దర్శకుల, వర్ధమాన దర్శకుల తొలి ప్రయత్నాలే. ఈ సినిమాలు వైవిధ్య భరిత చిత్ర కథాకథనాలను కళ్ళకు కట్టడం ఒక్కటే కాకుండా సంస్కృతిని లోతుగా పరిశీలించే దృష్టి కోణాల్లోని వైశిష్ట్యానికి కూడా అద్దం పడతాయి. ఇండియా ఇంటర్నేషనల్ ఫిలిమ్ ఫెస్టివల్ (ఐఎఫ్ఎఫ్ఐ) ఈ నెలతో 55వ సంవత్సరంలోకి అడుగు పెడుతోంది. మరి ఇది తన శ్రద్ధను యువ చలనచిత్ర రూపకర్తలపై కేంద్రీకరిస్తూ, వారు కథను చెప్పే సరికొత్త పద్ధతులకు ప్రాచుర్యాన్ని కల్పిస్తోంది. సృజనాత్మకతను పెంచి పోషించడానికి అండదండలను అందివ్వాలన్న ఐఎఫ్ఎఫ్ఐ నిబద్ధతను వర్స్-ఇన్-ప్రోగ్రెస్ (డబ్ల్యుఐపీ) విభాగం ప్రతిబింబిస్తోంది. వర్తమాన జీవన సంక్లిష్టతలను నవతరం కళాకారులు తాము అవగాహన చేసుకున్న తీరులను భిన్న అభిరుచులు కలిగి ఉండే ప్రేక్షకుల ముందుకు తీసుకు పోవాలనే ఉద్దేశం కూడా వర్స్-ఇన్-ప్రోగ్రెస్ విభాగానికి ఉంది. ఇది సినిమా రంగానికి ఎంతో ఉద్వేగ భరితమైన ఘట్టం. చలనచిత్ర రంగంలోకి పొలికేక పెడుతూ ప్రవేశించిన ప్రతిభామూర్తులను రెండు చేతులూ చాచి ఆప్యాయంగా ఆహ్వానించడంలో ఫిలిమ్ బజార్ ముందు వరుసలో నిలుస్తోంది.

# ఈ నెల 17, 18 తేదీలలో గ్రూప్- III పరీక్షలు

**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వెలుతురు నవంబర్ 07:**
తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా గ్రూప్-III పరీక్ష ఈ నెల 17, 18 తేదీలలో నిర్వహిస్తున్న పరీక్షలకు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో మొత్తం 115 పరీక్షా కేంద్రాలలో 65,361 మంది అభ్యర్థులుఈ పరీక్షలకు హాజరు కానున్నారని మేడ్చల్ మల్కాజిగిరి జల్లా కలెక్టరు గౌతం పొట్రు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పరీక్షలు రెండు సెషన్‌లు ఉంటాయని పేపర్-1- 10:00 AM నుండి 12:30 PM వరకు మరియు పేపర్-2- 3:00 PM నుండి 05:30 PM వరకు మరియు 18/11/2024 పేపర్ 3- 10:00 AM నుండి 12:30 PM వరకు నిర్వహించడం జరుగుతుందని అభ్యర్థులు 10/11/2024 నుండి కమిషన్ వెబ్‌సైట్ https://www.tspsc.gov.in నుండి హాల్ టిక్కెట్‌లను డౌన్‌లోడ్ చేసుకోవచ్చని కలెక్టరు సూచించారు. పరీక్ష రోజు ఉదయం 08:30 గంటల నుండి ముందస్తు సెషన్‌కు మరియు మధ్యాహ్నం 1:30 గంటల నుండి మధ్యాహ్న సెషన్‌కు అభ్యర్థులు పరీక్షా కేంద్రం లోపలికి అనుమతించబడతారు. పరీక్షా కేంద్రం గేట్ ఉదయం 09:30 గంటలకు మరియు మధ్యాహ్నం సెషన్ కోసం మధ్యాహ్నం 2:30 గంటలకు మూసివేయబడుతుందని, గేట్లు మూసివేసిన తర్వాత అభ్యర్థులెవరూ పరీక్షా కేంద్రంలోకి అనుమతించబడరు. పరీక్షలకు మొదటి సెషన్‌కు ఉపయోగించిన హాల్ టికెట్ కాపీని మిగిలిన సెషన్‌లకు ఉపయోగించాలని సూచించారు. తుది ఎంపిక ప్రక్రియ పూర్తయ్యే వరకు అభ్యర్థులు తప్పనిసరిగా హాల్ టికెట్ మరియు అన్ని సెషన్‌ల ప్రశ్నా పత్రాలను భద్రపరచుకోవాలని సూచించారు. ఏదైనా సాంకేతిక సమస్యలు ఉన్నట్లయితే అభ్యర్థులు TGPSC టెక్నికల్ హెల్ప్ డెస్క్‌ని ఫోన్ నంబర్లు 040-23542185 లేదా 040-23542187లో సంప్రదించవచ్చు లేదా helpdesk@tspsc.gov.inకు ఇమెయిల్ చేయవచ్చు. హెల్ప్ డెస్క్ కాల్ టైమింగ్స్: 10:30 A.M. నుండి 1:00P.M. & 1:30 P.M. నుండి 5:00 P.M. అన్ని పని దినాలలో సంప్రదించవచ్చని కలెక్టరు తెలిపారు.



భారతీయ జనతా పార్టీ రాష్ట్ర సంస్థాగత ఎన్నికల సమాయత్త సమావేశం సికింద్రాబాద్ లోని రాజరాజేశ్వరి గార్డెన్ లో కామారెడ్డి శాసన సభ్యులు కాటేపాక వెంకటరమణ రెడ్డి గారితో బిజెపి రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యులు బోసుపల్లి ప్రతాప్, బిజెపి ఎస్సిమోర్చా రాష్ట్ర కోశాధికారి రమేష్ బచ్చిగళ్ళ

హైదరాబాద్ వెలుతురు నవంబర్ 07:

# డిప్యూటి సిఎం శాంతిభద్రతలు లేవంటే..అర్ధం


**దళిత హోంమంత్రి మీద ఇంత అక్కసా**

**చంద్రబాబును ప్రశ్నించే ధైర్యం పవన్‌కు లేదు**

**మాజీ సిఎం, వైకాపా అధినేత జగన్ విమర్శలు**




**అమరావతి, నవంబర్7 వెలుతురు :**
డిప్యూటీ సీఎం స్థాయి వ్యక్తి లా అండ్ ఆర్డర్ లేదని అనటం ఆశ్చర్యంగా ఉందని మాజీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్ అన్నారు. దళిత మంత్రి మీద విమర్శలు చేసి ఊరుకున్నారని.. లా అండ్ ఆర్డర్ గురించి ప్రశ్నించాల్సింది చంద్రబాబుని అంటూ ఆయన పేర్కొన్నారు. చంద్రబాబును ప్రశ్నించే ధైర్యం పవన్‌కు లేదన్నారు. దళిత మహిళ కాబట్టి పడుతుంది అని పవన్ ఆమెపై విమర్శలు చేశారన్నారు. సొంత నియోజకవర్గంలో అత్యాచారం చేస్తే పవన్ ఏం చేశారని జగన్ ప్రశ్నించారు. సినిమా డైలాగ్‌లు కొట్టమంటే మాత్రం పవన్ తోలు తీస్తా అని డైలాగ్‌లు కొడతారంటూ ఎద్దేవా చేశారు. డీజీపీ చట్టం వైపు, న్యాయం వైపు నిలబడాలన్నారు. డీజీపీకి మా ప్రభుత్వ హయంలో మంచి పదవి ఇచ్చామన్నారు. పదవీ వ్యామోహంతో డీజీపీ ఇలా తయారయ్యాడని విమర్శించారు. డీజీపీ అధికార పార్టీ కార్యకర్తల మాదిరి మాట్లాడుతున్నారని ఆరోపించారు. ప్రస్తుత ప్రభుత్వంలో పోలీసులు సరిగా పనిచేస్తే అత్యాచారాలు, హత్యలు ఎందుకు జరుగుతాయని ప్రశ్నించారు.సుప్రీం కోర్టు ఆదేశాలను కూడా వెటకారం చేస్తున్నారని మండిపడ్డారు. ఇదే రీతిలో వ్యవహరిస్తున్న పోలీసులు ప్రభుత్వం ఎప్పుడు ఇదే ఉండదు అని తెలుసుకోవాలన్నారు. పోలీసులపై ప్రైవేట్ కేసులు వేస్తామన హెచ్చరించారు. జమిలి గిమిలి అంటున్నారని.. అధికారం కూడా త్వరగా కోల్పోవచ్చని జగన్ జోస్యం చెప్పారు. లేకపోయినా నాలుగేళ్ల సమయం మాత్రమే ఉంటుందన్నారు. తర్వాత వైసీపీ ప్రభుత్వం వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. రిటైర్ అయ్యాక కూడా పోలీసుల సంగతి కూడా చూస్తామన్నారు.సప్త సముద్రాల అవతల ఉన్నా పోలీసులను ఇక్కడకు పిలిపిస్తామన్నారు. చేసిన తప్పులను బయటకు తీసి చట్టం ముందు దోషులుగా నిలబెడతామని హెచ్చరించారు. రెడ్ బుక్ పెట్టడం వాళ్లకు మాత్రమే తెలుసా.. రెడ్ బుక్ పెట్టడం పెద్ద విషయం కాదన్నారు. బాధితులు అందరూ రెడ్ బుక్ పెట్టుకుంటారన్నారు. వాళ్లు అందరూ వచ్చి నాకు వినతులు ఇస్తే చూస్తూ ఊరుకోనన్నారు. వెయ్యి ఎకరాల్లో 4 ఎకరాలు ప్రభుత్వ భూమి ఉందని.. ఆ ప్రభుత్వ భూమి కూడా తీసుకోలేదని ఎమ్మార్వో చెప్పిందని జగన్ వెల్లడించారు. అలాంటి చోటుకి పవన్ వెళ్లారన్నారు. పక్కనే భవ్య సిమెంట్స్ వాళ్లు ఎకరం 50 నుంచి 90 వేలకు కొన్నారని.. మేం ఎకరం 3 లక్షలకు తక్కువకు కొనలేదని జగన్ చెప్పారు. గ్రామ సభల్లో ఎకరం 2.70 లక్షలు అడిగితే తాను 3 లక్షలు ఇవ్వాలని చెప్పానన్నారు. తాడిపత్రి దివాకర్ రెడ్డిపై అనేక ఆరోపణలు గతంలో వచ్చాయన్నారు. తాను తీసుకున్నది అంతా ప్రైవేట్ భూములు మాత్రమేనని జగన్ వెల్లడించారు. సిమెంట్ ఫ్యాక్టరీ లకు నీరు ఇవ్వటం ప్రభుత్వ బాధ్యత కాదా అంటూ ప్రశ్నించారు. పవన్ అసలు ఎలా మంత్రి అయ్యారో అర్థం కాదని ఎద్దేవా చేశారు. పవన్‌కు ఏం బుద్ధి ఉందో ఏం జ్ఞానం ఉందో ఏంటో అంటూ విమర్శించారు. గతంలో చంద్రబాబు నన్ను ఇబ్బంది పెడితే కోర్టుకు వెళ్ళగా అనుకూలంగా తీర్పు ఇచ్చిందన్నారు. పరిశ్రమలు పెట్టే జిందాల్ కడపలో పరిశ్రమ పెట్టడం కోసం పనులు మొదలు పెట్టారన్నారు. జిందాల్‌ను ఇబ్బంది పెట్టడం కోసం జిత్వానీతో తప్పుడు ఫిర్యాదులు చేయించి ఇబ్బంది పెట్టారని అన్నారు.ఒరిస్సాలో ఆర్సెల్లర్ మిట్టల్ పరిశ్రమ పెడితే ఇక్కడ కూడా పెడుతున్నారు అంటూ ప్రచారం చేస్తున్నారన్నారు. సరస్వతి పవర్ కట్టక పోవటానికి కారణం టీడీపీ కాంగ్రెస్ వాళ్ళే కదా అంటూ విమర్శించారు. వీళ్ళ కేసులు వల్లే సరస్వతి భూములు ఈడీ అటాచ్ చేసిందని జగన్ అన్నారు.



# ప్రజా సమస్యలపై ప్రజలతో కలిసి పోరాడాలి

## సి.పి.ఐ.( ఏం ) యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి ఏం.డి జగంగీర్




**సంస్థాన్ నారాయణపురం మండలం వెలుతురు నవంబర్ 07:** సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని రాఘవేంద్ర గార్డెన్ లో దోడ వినోద్ రెడ్డి ప్రాంగణంలో సి.పి.ఐ.( ఏం ) పార్టీ 8వ మండల మహాసభ కు జి .శ్రీనివాసాచారి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా జిల్లా కార్యదర్శి ఏం.డి జహంగీర్ పాల్గొని మాట్లాడారు.ఒకే దేశం ఒకే ఎన్నిక అంటూ బిజెపి రాష్ట్రాల హక్కులను హరించే ప్రయత్నం చేస్తుందన్నారు.ప్రజాస్వామ్య పరిరక్షణ,కార్మికుల రాజ్యస్థాపన కమ్యూనిస్టుల ప్రధాన లక్ష్యమన్నారు.కమ్యూనిస్టు కార్యకర్తలు స్థానిక సమస్యలపై ప్రజలతో కలిసి పోరాడాలి అన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆదాని రూ.100 కోట్లు ఇయ్యడం వెనుక రూ.2400 కోట్ల కథ ఉందన్నారు. ఆదాని 4 పరిశ్రమల స్థాపన కోసం చేసుకున్న ఒప్పందంలో భాగంగానే రామన్నపేట మండలం లో 'అంబుజ' సిమెంట్ పరిశ్రమ ఒకటి అన్నారు.మూసి సుందరీ కరణ వెనుక పెద్దల ప్రయోజనం దాగి ఉందని జాంగిర్ విమర్శించారు.సుందరీకరణ పేరుతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైదరాబాద్ లోని మూసి పరివాహక ప్రాంతం వెంట 21 కి.మీ మేర విస్తరించి ఉన్న 12వేల మంది పేదల గుడిసెల్ని ఖాళీ చేయించి రిసార్ట్ లు, హెూటల్లో ఏర్పాటు చేసేందుకే ప్రయత్నం చేస్తున్నారన్నారు.మూసి ప్రక్షాళన పై చిత్తశుద్ధి ఉంటే యాదాద్రి భువనగిరి జిల్లాలో 60 కి.మీ పొడవున విస్తరించి ఉన్న మూసిని ఎందుకు చేయరని ప్రశ్నించారు.అభివృద్ధిపై చిత్తశుద్ధి ఉంటే పాలమూరు రంగారెడ్డి ఎందుకు పూర్తి కావడం లేదు అని అన్నారు. సీపీఐ(ఎం) పార్టీలో నారాయణపురం మండలానికి త్యాగాల చరిత్ర ఉందని జహంగీర్ కొనియాడారు.పార్టీ కోసం ప్రాణ త్యాగాలు చేసిన అమరులు ఇక్కడే జన్మించారన్నారు.క్రమం తప్పకుండా సమావేశాలు,సమిష్టి నిర్ణయాలు,ప్రజా సంఘాల నిర్మాణాలు, స్థానిక సమస్యలపై పోరాటాలు వంటివి చేయడం ద్వారానే పార్టీ అభివృద్ధి చెందుతుందన్నారు.ఈ మహాసభలు పార్టీ అభివృద్ధికి ఒక మలుపు కావాలన్నారు. ముందుగా మహాసభల ప్రారంభ సూచికంగా ఆ పార్టీ సీనియర్ నాయకులు తుమ్మల నర్సిరెడ్డి జండా ఆవిష్కరణ చేశారు. అమరవీరుల స్తూపం వద్ద ఏర్పాటుచేసిన సీపీఐ(ఎం) ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి చిత్రపటానికి జహంగీర్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం)రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ, పిఎన్ఎం రాష్ట్ర సహాయ కార్యదర్శి జక్కిడి నర్సిరెడ్డి, సీపీఐ(ఎం)జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దోనూరు నర్సిరెడ్డి,సీనియర్ నాయకులు సర్కంటి శ్రీనివాసరెడ్డి, దొంతగోని పెద్దులు, అయితరాజు గాలయ్య,మల్లెపల్లి లలిత,పిట్ట రాములు,చింతకాయల నరసింహ,పిఎన్ఎం జిల్లా కార్యదర్శి ముత్యాలు,గుండు నరసింహ,రాచకొండ కృష్ణ,శివశట్టి లాలయ్య,దొంతగోని అమరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలు చేయకపోతే ప్రజా ఆగ్రహానికి గురికాక తప్పదు

## సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్ వెస్లీ




**వెలుతురు న్యూస్ సూర్యాపేట నవంబర్ 7:** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలన్నింటినీ అమలు చేయకపోతే ప్రజా ఆగ్రహానికి గురికాక తప్పదని సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్ వెస్లీఅన్నారు.గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని మల్లు వెంకట నరసింహారెడ్డి భవన్ లో జరిగిన జిల్లా కేంద్ర కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాల కాలంలో చేసినఅప్రజాస్వామిక విధానాలను విసుగు చెందిన ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వానికి ఓట్లు వేసి గెలిపించాలని అన్నారు. తాము అధికారంలోకి వస్తే గడీల పాలన ఉండదని ప్రజా పాలన ఉంటుందని చెప్పిన రేవంత్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం అవుతున్న నేటికీ ప్రజానీకానికి ఇచ్చిన ఏ ఒక్క హామీ అమలుకు నోచుకోలేదన్నారు. తక్షణమే రేవంత్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయకపోతే రానున్న రోజుల్లో ప్రజా ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. హైదరాబాదులో హైడ్రా పేరుతో హడావుడి చేస్తూ ఆ పేరుతో అవినీతి అక్రమాలకు తెరలేపారని విమర్శించారు. హైడ్రా పేరుతో పేదల ఇండ్లను కూల్చితే ఊరుకునే ప్రసక్తే లేదన్నారు. హైడ్రాలో ఇల్లు కోల్పోతున్న పేదలకు నష్టపరిహారంతో పాటు పునరావాసం కల్పించిన తర్వాతనే పేదల ఇళ్లను కూల్చివేయాలని డిమాండ్ చేశారు. ఇందిరమ్మ ఇండ్లను అర్హులైన పేదలందరికీ ఇవ్వాలని కోరారు.ఇందిరమ్మ ఇండ్ల మంజూరు ఇందిరమ్మ కమిటీల ద్వారా ఎంపిక చేయడం సమంజసం కాదన్నారు. దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలనిఅన్నారు. ఇళ్ల స్థలాలు లేని పేదలందరికీ ప్రభుత్వమే కొనుగోలు చేసి ఇండ్లు నిర్మించాలని కోరారు. రాష్ట్రంలో అధికారంలోకి రావాలని బిజెపి,బిఆర్ఎస్ పార్టీలు గోటికాడి నక్కలాగా చూస్తున్నాయని అన్నారు.రానున్న రోజుల్లో రాష్ట్రంలోని 10 వామపక్ష పార్టీలు, ప్రజా సంఘాలను కలుపుకొని రాష్ట్రవ్యాప్తంగా విశాల ఉద్యమాన్ని ఉధృతం చేస్తామన్నారు. గ్రామస్థాయి నుండి మండల, జిల్లా, రాష్ట్ర మహాసభలు పూర్తిచేసి మహాసభల అనంతరం ప్రజా పోరాటాలకు శ్రీకారం చుడుతామన్నారు. రాష్ట్రంలోకాంగ్రెస్, బిజెపి, బి ఆర్ఎస్ పార్టీలకు ప్రత్యామ్నాయంగా వామపక్షాలు ఎదగడం ఖాయమన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం రోజు రోజుకు నిత్య అవసర వస్తువుల ధరలను పెంచిపేద,మధ్యతరగతి ప్రజలపై తీవ్ర భారం పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.అధిక ధరలకు వ్యతిరేకంగా ప్రజలు పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి మద్దెల జ్యోతి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలోసిపిఐ (ఎం )జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి,సిపిఐ (ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులుకో లిశెట్టి యాదగిరిరావు, మట్టిపల్లి సైదులు, చెరుకు ఏకలక్ష్మి, కోట గోపి, సిపిఐ (ఎం )జిల్లా కమిటీ సభ్యులుఎల్గూరి గోవింద్,వేల్పుల వెంకన్న,జిల్లపల్లి నరసింహారావు, దండ వెంకటరెడ్డి, పులుసు సత్యం,చిన్నపంగా నరసయ్య, సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎం రాంబాబు, సిపిఐ (ఎం) పార్టీ వన్ టౌన్ కార్యదర్శి వల్లపు దాసు సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మృతదేహానికి పూల మాల వేసి ప్రగాఢ సానుభూతి సంతాపం తెలియజేసిన నకిరేకల్ ఏమ్మెల్యే వేముల వీరేశం



**రామన్నపేట వెలుతురు న్యూస్ నవంబర్ 7:** ఇంద్రపాల నగరం గ్రామానికి చెందిన కనకబోయిన మదర్ అకాల మరణం చెందగా వారి పార్థివదేహానికి పూలమాల వేసి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలియజేసి, మనోధైర్యం చెప్పి ఎల్లపుడు కుటుంబానికి అండగా ఉంటా, అని తెలియజేసిన నకిరేకల్ శాసన సభ్యులు వేముల వీరేశం వారి వెంట జిల్లా నాయకులు పూస బాలకిషన్ , మార్కెట్ కమిటీ డైరెక్టర్ పెద్దగోని వెంకటేష్, మాజీ సింగల్ విండో డైరెక్టర్ నాగు ఆంజనేయులు, మందడి గోపాల్ రెడ్డి,మండల జానీ, బంధారపు వెంకటేష్,కృష్ణ పార్, మేకల నరేష్, కేస సాయి, తదితరులు పాల్గొనడం జరిగింది.

# హంస ఫౌండేషన్ చైర్మన్ సేవకురాలు చెరుకు లక్ష్మి

## - డాక్టర్ చెరుకు సుధాకర్ గౌడ్ ఆర్థిక సహాయం



**రామన్నపేట వెలుతురు న్యూస్ నవంబర్ 7:** శోభనాద్రి పురం గ్రామానికి నిరుపేద కుటుంబానికి చెందిన మహమ్మద్ జహంగీర్ కుమార్తె సానియా తొలి ప్రయత్నంలోనే, నీట్ ఎంట్రన్స్ లో అర్హత సాధించి, గవర్నమెంట్ మెడికల్ కాలేజీ లో ఎంబిబిఎస్ సీటు పొందారు. చదవడానికి ఆర్థిక స్తోమత లేదని, తెలుసుకొని, తన వంతు సహాయంగా, రిటైర్డ్ టీచర్,హంస ఫౌండేషన్ చైర్మన్, సంఘ సేవకురాలు చెరుకు లక్ష్మి డాక్టర్ చెరుకు సుధాకర్ గౌడ్ పదివేల రూపాయలు ఆర్థిక సహాయం హంస ఫౌండేషన్ జిల్లా అధ్యక్షులు షేక్ చాంద్ ద్వారా అందజేశారు. అనంతరం సానియాను శాలువాతో సత్కరించారు. మాట్లాడుతూ ఇష్టం తోటి చదివితే, ఎంత కష్టమైనా అనుకున్నది, సాధించవచ్చని. సానియా నిరూపించిందని. జిల్లా అధ్యక్షులు షేక్ చాంద్ అన్నారు. ఈ కార్యక్రమంలో కూనూరు శ్రీనివాస్ గౌడ్, ఎండి లతీఫ్,ఎండి ఎజాస్, బొడ్డుపల్లి రాజు, ,కందుల నరసింహ, ఎండి జానీ పాషా, మల్లం సైదులు గౌడ్, మాంద్ర రామచంద్రం, కూనూరు అంజన్ కుమార్, సర్ద కృష్ణ , నోముల శేఖర్ గౌడ్, ఎగే మల్లయ్య. తదితరులు పాల్గొన్నారు.

# అసంపూర్తి రోడ్డును మరమ్మత్తులు చేయాలని సిపిఎం ధర్నా

రామన్నపేట వెలుతురు న్యూస్ నవంబర్ 7: రామన్నపేట పట్టణం సుభాష్ రోడ్ లో కుమ్మరవాడ ఏడో వార్డు కు వెళ్లే ప్రధాన కూడలి వద్ద అసంపూర్తిగా ఉన్న రోడ్డు విస్తరణ పనులను వెంటనే పూర్తి చేయాలని రామన్నపేట సిపిఎం పార్టీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు కందుల హనుమంతు మరియు రామన్నపేట సిపిఎం పట్టణ కార్యదర్శి మునికుంట్ల లెనిన్ మాట్లాడుతూ, రామన్నపేట పట్టణంలో ప్రధాన కూడలిగా ఉన్న కుమ్మరి వాడకు వెళ్లే రోడ్డు వద్ద విస్తరణ పనులు మధ్యలోనే, అసంపూర్తిగా నిలిచిపోయాయి. ఇక్కడ కేవలం డస్ట్ ఎత్తుగా పోసి వదిలేయడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. కుమ్మరివాడ 7వ వార్డు ప్రధాన దారి గుండా వెళ్లాలంటే మూల మలుపు ఎత్తుగా, ఇరుకుగా మారింది. దీంతో ద్విచక్ర వాహనాలు, కార్లు, ఆటోల రాకపోకలకు పూర్తి అసౌకర్యంగా మారింది. ద్విచక్ర వాహనాలు జారీపడి ప్రమాదాలు జరుగుతున్నాయి. అని వారు తెలిపారు. కావున పాత చేపల మార్కెట్ వద్ద ఉన్న ఇట్టి రోడ్డును ప్రధాన కూడలిగా, విస్తరణ చేసి 7వ వార్డు కుమ్మరివాడ వెళ్లే దారి వద్ద ఉన్న ఎత్తును తొలగించి, అట్టి సమస్యను పరిష్కరించాలని, సిపిఎం రామన్నపేట పట్టణ శాఖ తరపున, డిమాండ్ చేశారు. లేని పక్షంలో, పట్టణ శాఖ ఆధ్వర్యంలో ప్రజలను కూడగట్టి సమస్య పరిష్కరానికై ఆందోళన కార్యక్రమాలు చేస్తామని, హెచ్చరిక చేశారు. అలాగే ఈ నెల 8న జరిగే సిపిఎం రామన్నపేట మండల మహాసభలను జయప్రధం చేయాలనీ, ఈ సందర్బంగా వారు కోరారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు గాదే నరేందర్, భాండ్లపల్లి బాలరాజు, గొరిగే సోములు, ఆముద ఆంజనేయులు, బావుండ్లపల్లి సత్యం, పల్లె సత్యం, కుందూరు వెంకటేశ్వర్లు, పాల్వంచ ప్రతాప్, రాసాల రమేష్, టి వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# నిరుపేద గిరిజన కుటుంబానికి సాయం అందజేత



**సంస్థాన్ నారాయణపురం మండలం వెలుతురు నవంబర్ 07:** సంస్థాన్ నారాయణపురం మండలంలోని వెంకంభావి తండా కు చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన కరంటోతు రాము,నాజీ తృతీయ పుత్రుడు కరంతోతు రవి, మనీషా, వివాహానికి స్థానిక వెంకంభావి తండా మాజీ సర్పంచ్, మండల సర్పంచ్ల ఫోరం ఉపాధ్యక్షులు పానుగోతుపాండురంగ నాయక్ కుటుంబ సభ్యులు వీరి వివాహానికి ఒక క్వింటాల్ బియ్యం వివాహ సందర్భంగా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు కరం టోతు రాము, కరంటోతు నాజీ , కరంటోతు రాజు, లలిత,కరంటోతు లక్ష్మణ్, కరంటో తు రవి, గ్రామ నాయకులు కరంటోతు మోత్య, కోర్ర శ్రీను ,రఘు,దాస్య, తరుణ్ ,ఆకాష్ రాజ్, శోభ, చంటి,రవి, దేవజా, కిరణ్, శ్రీకాంత్, లోకేష్, జీవన్, చింటు, రాంరెడ్డి, రాజు, భోజ్యా, కృష్ణ, కిట్టీ,గణేష్, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర రైతు కమిషన్ సభ్యునిగా ఎన్నికైన చెవిటి వెంకన్న యాదవ్ ను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**వెలుతురు న్యూస్ నూతనకల్ నవంబర్ 7** తెలంగాణ రాష్ట్ర రైతు సంక్షేమ కమిషన్ సభ్యునిగా ఎన్నికైన సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్ ను మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చెవిటి వెంకన్న యువసేన సభ్యులు మిర్యాల వెంకట్ మరియు నూతనకల్ కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు తొణుకునూరి సైదులు,సేవాదళ్ తుంగతుర్తి ఇంచార్జ్ గంగాధరి శ్రీధర్, వెంకేపల్లి గ్రామ అధ్యక్షులు కుంట చెంద్ర రెడ్డి మరియు కాంగ్రెస్ నాయకులు పాల్వాయి పర్శరాములు,పాల్వాయి రవి, పబ్బతి సుమన్,పాల్వాయి సూరయ్య,పాల్వాయి బిక్షం, పేర్ల గంగరాజు యాదవ్, సైరెడ్డి అది రెడ్డి, పాల్వాయి నాగార్జున గంగధారి లక్మికాంత్, పాల్వాయి లింగయ్య,మాతంగి సాయి,గంగధారి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# MBBS సీటొచ్చినా.. కూలి పనులకు!



**వెలుతురు న్యూస్ సూర్యాపేట నవంబర్ 7:** సూర్యాపేట జిల్లాకు చెందిన ఓ యువతికి ఎంబీబీఎస్ సీటొచ్చినా కూలి పనులకు వెళ్తున్నారు. తుంగతుర్తి మండలం వెంపటికి చెందిన శిగ గౌతమి మూడేళ్ల వయసులోనే తల్లిదండ్రులను కోల్పోయారు. నానమ్మ తాతయ్యలు ఏదో విధంగా ఇప్పటివరకు చదివించగలి గారు, నీట్ లో సీటు రావడంతో చాలా సంతోషించారు.నీట్ లో 507 మార్కులు సాధించి మంచిర్యాల మెడికల్ కాలేజీలో సీటు సంపాదించారు. పుస్తకాలు, దుస్తులు, ఫీజులకు రూ.1,50,000 ఖర్చు అవుతుంది. కానీ అంత డబ్బు తమ దగ్గర లేకపోవడంతో కూలి పనులకు వెళ్తున్నారు. దాతలు ఆదుకోవాలని కోరుతున్నారు.

# సాగర్ నుంచి శ్రీశైలం కు లాంచ్ ను ప్రారంభించిన పర్యాటక శాఖ



**వెలుతురు. హైదరాబాద్ బ్యూరో. నవంబర్ 7:** నాగార్జున సాగర్ నుండి శ్రీశైలం వరకు లాంచ్ ను ప్రారంభించిన తెలంగాణ రాష్ట్ర పర్యాటకశాఖ.120 కిలోమీటర్లు, 6 గంటల ప్రయాణంలో, నాగార్జున కొండ, నందికొండ, సలేశ్వరం నల్లమల అటవీ అందాల మధ్య సాగే అద్భుత ప్రయాణం.ప్రకృతి పర్యాటకులు ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న నాగార్జున సాగర్ నుండి శ్రీశైలం వరకు అద్భుత బోటు ప్రయాణాన్ని కార్తీక మాసం తొలిరోజున పర్యాటకశాఖ ప్రారంభించింది. ప్రస్తుత వర్షాకాల సీజన్లో విస్తృతస్థాయిలో వర్షాలు పడడం వల్ల కృష్ణానది తీరం వెంట, అటు శ్రీశైలం నుండి నాగార్జున సాగర్ నుండి శ్రీశైలం వరకు లాంచ్ ప్రయాణాన్ని ప్రారంభించిన తెలంగాణ నందికొండ, సలేశ్వరం నల్లమల అటవీ అందాల మధ్య సాగే అద్భుత ప్రయాణం.ప్రకృతి పర్యాటకులు ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న నాగార్జున సాగర్ నుండి శ్రీశైలం వరకు అద్భుత బోటు ప్రయాణాన్ని కార్తీక మాసం తొలిరోజు పర్యాటకశాఖ ప్రారంభించింది. ప్రస్తుత వర్షాకాల సీజన్లో విస్తృతస్థాయిలో వర్షాలు పడడం వల్ల కృష్ణానది తీరం వెంట, అటు శ్రీశైలం నుండి ఇటు నాగార్జున సాగర్ డ్యాం వరకు గరిష్ట మట్టంలో నీటి లభ్యత ఉండటం వల్ల రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ నాగార్జున సాగర్ నుండి శ్రీశైలం వరకు ఈ బోట్ (లాంచ్ ) ప్రయాణాన్ని ప్రారంభించింది.

# చెలీ...రా...

చెలీ... రా...
నా కళ్ళతో ఈ లోకం చూపిస్తా
దేగ కళ్ళు నిను కాటేస్తాయేమో
నా బాహువు లలో నిను దాచేస్తా

చెలీ...రా...
నీ పాదాలు కంది పోకుండా
నువు వచ్చే దారినంతా
పచ్చని పచ్చిక పరిచా



చెలీ...విను...
నేను ఆలాపించే
వినిపించని రాగాల
వింత మాధుర్యం

చెలీ...పాడు...
మధురము గా
కూసే కోయిలలే
తమ గొంతు సరిచేసుకునేలా

చెలీ... ఆడు...
నీ నాట్యం చూసి
మయూరాలేజి
విస్తుపోయేలాజి

చెలీ...పవళించు...
మెత్తని పరుపులు
తేలేని నేను
నా ఎదదని పరిచా



రచనః బాసరాజు యాదగిరి
స్కూల్ అసిస్టెంట్(జీ.శా.)
జి ప ఉ పా జనంపల్లి
9866255775

# డివిజన్ అభివృద్దే లక్ష్యం

## - మేయర్ అజయ్ యాదవ్



**మేడిపల్లి, వెలుతురు:**
బోడుప్పల్ నగరపాలక సంస్థ 21 డివిజన్ పరిధిలో రూ.. 40 లక్షలు నిధులతో అభివృద్ధి పనులు చేస్తునట్టు మేయర్ తోటకూర అజయ్ యాదవ్ తెలిపారు.. డివిజన్ పరిధిలోని రాజశేఖర్ కాలనీలో డ్రైనేజీ మరియు సిసి రోడ్ల నిర్మాణానికి గురువారం శంకుస్థాపన చేసి భూమి పూజ చేశారు.. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పట్టణాలతో పాటు పల్లెల అభివృద్ధికి కట్టుబడి ఉందని తెలిపారు.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర అభివృద్ధి దిశగా చర్యలు చేపడుతున్నారని వివరించారు.. డివిజన్ లోని ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పిస్తూ, డివిజన్ ను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని అజయ్ పేర్కొన్నారు.. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కొత్త స్రవంతి కిషోర్ గౌడ్, స్థానిక కార్పొరేటర్ భూక్య సుమన్ డివిజన్ సీనియర్ నాయకులు, కాలనీల అసోసియేషన్ సభ్యులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# కూకట్ పల్లి లో 'ఫ్రీడం పార్క్' ప్రారంభం...



**కూకట్ పల్లి వెలుతురు నవంబర్ 07 :**
పార్కులు పచ్చదనానికి ప్రతీకలుగా నిలవాల్సిన అవసరం ఉందని జెమిని ఎడిబుల్ ఫ్యాట్స్ ఇండియా లిమిటెడ్ మార్కెటింగ్ సీనియర్ ఉపాధ్యక్షుడు అక్షయ్ చౌదరి, చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. కూకట్ పల్లి బాలాజీ నగర్ లో జిఈఎఫ్ ఇండియా కార్పొరేట్ సంస్థ సామాజిక బాధ్యతలో భాగంగా ఫ్రీడం పార్క్ ని 2.76 కోట్ల రూపాయల నిధులతో అభివృద్ధి చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక ప్రజలు వారాంతంలో కాకుండా ప్రతిరోజు ఆహ్లాదం కోసం పార్కులకు వచ్చేందుకు వారికి కావలసిన సదుపాయాలని కల్పించడం జరిగిందన్నారు. చిన్నారుల కోసం ప్రత్యేకంగా రంగురంగుల స్వింగ్ లతో కూడిన ఆట పరికరాలు అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు. పార్కు లో గ్రీనరీ తో పాటు ఆట పరికరాలను ప్రతిరోజు శుభ్రంగా ఉంచుకోవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. పచ్చదనాన్ని పెంపొందించి పార్కులను సుందరీకరించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామ న్నారు. కాంక్రీట్ జంగల్ గా మారిన నగరంలో కాస్తంత ఉపశమనం పొందేందుకు పార్కులు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. జిహెచ్ఎంసి భాగస్వామ్యంతో పార్కును మరింత సుందరీకరించి ఇక్కడి ప్రాంత ప్రజల కోసం అందుబాటులోకి తీసుకొస్తామన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల ను కేటాయించాలని డిమాండ్

## - ఇబ్రహీంపట్నం ఏమ్మెల్యే ను కలిసిన సిపిఐ నాయకులు



**వెలుతురు. రంగారెడ్డి జిల్లా. నవంబర్ 7:**
ఇబ్రహీంపట్నం నియోజకవర్గ శాసనసభ్యుడు మల్ రెడ్డి రంగారెడ్డి ని గురువారం నాడు మర్యాదపూర్వకంగా కలిసి పేద ప్రజలకు ఇందిరమ్మ ఇండ్లను త్వరగా కేటాయించి ఇవ్వాలని. అలాగే పలు అభివృద్ధి కార్యమాలు చేయాలని కోరిన సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ ఆందోజు రవీంద్రచారి,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కామ్రేడ్ ముత్యాల యాదిరెడ్డి ,సైదులు ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# మహేశ్వరంలో కరెంట్ కొరత లేకుండా చూడాలి

## విద్యుత్ అధికారులతో కెఎల్ ఆర్ చర్చ.



**వెలుతురు. మహేశ్వరం. నవంబర్ 7:**
మహేశ్వరం నియోజకవర్గంలో విద్యుత్ సమస్య లేకుండా చూడాలని విద్యుత్ శాఖ అధికారులను మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి కోరారు. తుక్కుగూడ లోని కేఎల్ఆర్ క్యాంపు కార్యాలయంలో ఎస్ఈ, డీఈ, ఏడీ సహా ఏఈలు మర్యాదపూర్వకంగా లక్ష్మారెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా కిచ్చెన్న మాట్లాడుతూ ట్రాన్స్ఫర్మర్ల కొరత, విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలన్నారు. అవసరమైన కరెంటు సామగ్రి కోసం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో మాట్లాడి అన్ని ఏర్పాట్లు చేస్తానని కేఎల్ఆర్ హామీ ఇచ్చారు. భవిష్యత్ (20 ఏళ్ల పాటు) విద్యుత్ అవసరాలకు దృష్టిలో పెట్టుకుని అందుకు అనుగుణంగా ఏర్పట్లు చేసుకోవాలని అధికారులను సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ అధికారులతోపాటు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# కూకట్పల్లిలో జోరుగా బిజెపి మెంబర్షిప్ డ్రైవ్

## సంస్థాగతంగా పార్టీ బలోపేతానికి సభ్యత్వ నమోదు ఎంతో కృషి... మాధవరం కాంతారావు



**కూకట్ పల్లి వెలుతురు నవంబర్ 7:**
సంస్థాగతంగా పార్టీ బలోపేతానికి సభ్యత్వ నమోదు ఎంతో కృషి చేస్తుందని భారతీయ జనతా పార్టీ కూకట్పల్లి అసెంబ్లీ ఇంచార్జ్ మాధవరం కాంతారావు అన్నారు. గురువారం అసెంబ్లీ పరిధిలోని బాలాజీ నగర్ 115వ డివిజన్ అధ్యక్షులు వినోద్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో వివేక్ నగర్ బస్తీ నందు నిర్వహించిన బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాంతారావు హాజరై సభ్యత్వ నమోదు తీరును పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం ఉత్సవంలా జరుగుతుందని, భాజపా అభిమానులు, మద్దతుదారులతో పాటు సామాన్యులు సైతం పార్టీ మెంబర్షిప్ తీసుకోవడం రెట్టింపు ఉత్సాహాన్ని పార్టీ శ్రేణుల్లో నింపుతుందని అన్నారు. కాగా అసెంబ్లీ స్థాయిలో ఇప్పటికే యాభై వేలు పై చిలుకు సభ్యత్వాలను పూర్తి చేసామని నిర్ణీత సమయానికి ఈ సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని, 88 00 00 2024 నెంబర్ కు మిస్డ్ కాల్ ఇవ్వడం ద్వారా వచ్చే లింక్ లో వివరాలు జతపరచి బీజేపీ సభ్యత్వం సులువుగా పొందవచ్చని తెలిపారు. ఒకవేళ స్మార్ట్ ఫోన్ లేకుంటే, స్థానిక బీజేపీ కార్యకర్త అందించే పేపర్ ఫాంలో సమాచారాన్ని నింపి పార్టీ సభ్యులుగా పొందే సదుపాయం ఉందని తెలిపారు. ప్రధాని మోది వికసిత్ భారత్ లక్ష్యానికి మద్దతుగా ప్రతిఒక్కరూ భాజపా సభ్యులుగా చేరాలని దేశంలో బిజెపి నాయకత్వాన్ని బలపరచాలని ఈ సందర్భంగా కాంతారావు ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డివిజన్ బిజెపి శ్రేణులు భగవంత్ రెడ్డి, సోమశేఖర్ రెడ్డి, రాము, గోపి, అనీల్, సంతోష్, సూరిబాబు, ప్రేమ్ కుమార్, చందు, సాయి, లహరి తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు అండగా ముఖ్యమంత్రి సహాయనిధి..

## పిఎసి చైర్మన్ అరికెపూడి గాంధీ



**కూకట్ పల్లి వెలుతురు నవంబర్ 7:**
నిరుపేదలకు అండగా ముఖ్యమంత్రి సహాయనిధి ఆర్థిక భరోసా కల్పిస్తోందని పిఎసి చైర్మన్, శేర్లింగంపల్లి శాసనసభ్యులు అరికెపూడి గాంధీ పేర్కొన్నారు. శేర్లింగంపల్లి నియోజకవర్గం లో పలువురు ముఖ్యమంత్రి సహాయనిధి కోసం దరఖాస్తు చేసుకొనుగా ముఖ్యమంత్రి సహాయనిది ద్వారా మంజూరు అయిన ఇరవై నాలుగు లక్షల అరవై వేల రూపాయల చెక్కులను పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి పేద ప్రజలకు గొప్ప వరం అని ప్రజాక్షేమమే ప్రభుత్వ లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదల పక్షపాతి అని పునరుద్ఘాటించారు. ముఖ్యమంత్రి సహాయ నిధి నిరంతరం సేవలను అందిస్తూ ఆపదలో ఉన్న వారికి ఆపన్న హస్తంలా ఆదుకుంటున్నదని, అనారోగ్యంకు గురై ఆర్థిక స్థోమత లేక ఆసుపత్రిలో చికిత్స పొందిన నిరుపేదలకు, అభాగ్యులకు అండగా సీఎం సహాయ నిధి ఆర్థిక భరోసా నిస్తుందని తెలియచేశారు. పేద మధ్యతరగతి ప్రజలకు ఆసుపత్రిలో బిల్లులు కట్టలేని పరిస్థితిలో ఉన్న వారికి రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తూ ఆర్థిక సాయంని అందిస్తుందని దీనిలో భాగంగానే నియోజకవర్గ వ్యాప్తంగా ఇప్పటివరకు ఎన్నో వందలాది కుటుంబాలను ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆదుకున్నామని తెలిపారు. గతంలో ఉన్న బిల్లులకు అనుగుణంగానే ప్రస్తుతం ఆర్థిక సాయం అందిస్తుందని దానిని మరింత పెంచేలా కృషి చేసేందుకు ముఖ్యమంత్రికి త్వరలోనే కలిసి వినతి పత్రాన్ని అందజేస్తానని ,మరింత ఆర్థిక సహాయం పెంచితే పేద ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుందని గాంధీ అన్నారు. ఈ సందర్భంగా వైద్య చికిత్స కి సహకారం అందించిన ఆరెకపూడి గాంధీ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేస్తున్నామని బాధితుల కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సంజీవ రెడ్డి ,అక్తర్, శ్రీనివాస్ ,పోతుల రాజేందర్ ,కాశినాథ్ యాదవ్ ,ఇబ్రహీం, అష్రాఫ్, అనిల్, శ్రీనివాస్ రెడ్డి, శ్రీధర్ పంతులు, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# కాలనీ వాసులతో కె ఎల్ ఆర్ భేటీ



**వెలుతురు. తుక్కుగూడ, నవంబర్ 7:**
తుక్కుగూడ మున్సిపాలిటీ హిమామ్ గూడలో ఉన్న కావూరి ఫారెస్టు నెస్ట్ విల్లాల ఓనర్స్ తో గురువారం నాడు ప్రత్యేకంగా మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్ఛార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు తాము ఎదుర్కొంటున్న కాలనీ సమస్యలు, రోడ్లు, స్ట్రీట్ లైట్స్ ఏర్పాటుపై కె ఎల్ ఆర్ తో కలిసి చర్చించారు. ఈకార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు, స్థానిక కౌన్సిలర్ సహా పలువురు ఉద్యోగులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

# మాతా శిశు సంరక్షణనే ధ్యేయం

## జిల్లా వైద్య అధికారి వెంకటేశ్వర్ రావు



**వెలుతురు, రంగారెడ్డిజిల్లా. నవంబర్ 7:**
రంగారెడ్డి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ జిల్లా కార్యలయంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లాలోని వివిధ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలల క్షేత్ర స్థాయిలో విధులు నిర్వహించే సూపర్ వైజర్ ల తో మాతా శిశు సంరక్షణ కార్యక్రమాలపై అవగాహన సదస్సు ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య అధికారి వెంకటేశ్వర్ రావు మాట్లాడుతూ గర్భిణి మహిళలకు సూచించవలసిన జాగ్రత్తలు, మరియు తల్లి ఆరోగ్యలకు సంబందించి పాటించవలసిన నియమాలు, భోదించారు. గర్భిణీ మహిళల ప్రసవించే తేది రిజిష్టర్లు సబ్- సెంటర్ వారు నిర్దేషించిన రంగులచే పాటించాలని కోరారు. ప్రసవం తర్వాత శిశువులకు తల్లి యొక్క ముర్రు పాలు అందించే విధంగా సూపర్ వైజర్లు అవగాహన కల్పించాలని, అలాగే శిశువు ప్రపపం తర్వాత తల్లి, బిడ్డ ఆరోగ్యం విధిగా సమీక్షించాలని కోరారు. మానసిక ఒత్తడికి గురైనా, " మహళలకు టెలి- మానస్ సహాయక కార్యక్రమము అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా డిప్యుటీ. డి. యమ్ అండ్ ఎచ్. ఒ ప్రాగామ్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

# కులగణనను వ్యతిరేకించే రాజకీయ పార్టీల భరతం పడతాం

## చేసే ప్రభుత్వాలను చేయనీయండి : జాజుల లింగంగౌడ్

## మీకు చేతనైతే దేశవ్యాప్తంగా జనగణనలో కులగణను చేర్చి కులాల లెక్కలు తీయండి.

## బీసీ కులగణనపై అనుచిత వ్యాఖ్యలు చేసిన బిజెపి శాసనసభ పక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం చేసిన బీసీ సంఘాల నేతలు




**హైదరాబాద్ వెలుతురు నవంబర్ 07:**
తెలంగాణ రాష్ట్రంలో కులగణన సర్వే ప్రారంభమైన నేపథ్యంలో బిజెపి శాసనసభ పక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి కులగణనపై అనుచిత వ్యాఖ్యలు చేయడం పట్ల బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బషీర్బాగ్ చౌరస్తాలో నిరసన వ్యక్తం చేస్తూ ఆయన దిష్టిబొమ్మను దగ్ధం చేయడం జరిగింది. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ మాట్లాడుతూ బీసీలకు వెంటనే అయన క్షమాపణ చెప్పాలనీ డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కులగణన చేసి బీసీలకు రిజర్వేషన్లు ఇస్తామని చెప్పి కుల గణన మొదలుపెడితే, బీజేపీ నాయకులు ఓర్వలేనితనంతో బీసీలను ఇంకా ఓట్లు వేసే యంత్రాలు గాని చూడాలని బిజెపి నేతలు, పూటకొకరు కులగణన పై విషం కక్కుతూ అడ్డుపడుతున్నారు, ఇది మంచి పద్ధతి కాదని. కులగణన ఒక యజ్ఞం లా సాగుతుంటే దానిని రాజకీయ రంగు పులిమి మద్యంతరంగా అడ్డుకోవాలని చూస్తున్నటువంటి రాజకీయ నాయకులను భరతం పడతామని వారి పార్టీలకు పుట్టగతులు లేకుండా చేస్తామని హెచ్చరించారు, కులగణన సర్వే బీసీల తలరాతలు మార్చే విధంగా వారి లెక్కలు వారు తెలుసుకునే విధంగా సర్వే కొనసాగుతుంటే కొంతమంది లేనిపోని అబండాలు వేసి ఆ సర్వేపై దుష్ప్రచారం చేస్తున్నటువంటి రాజకీయ పార్టీల ప్రతినిధులను రాష్ట్ర బహిష్కరణ చేయాల్సి వస్తుందని, మెజారిటీ కులాలకు అధికారం కోసం కులగణన ఉపయోగపడుతుందని వారి పీఠాలు ఎక్కడ కదులుతాయోనని భయపడుతూ లేనిపోని అపోహలు సృష్టిస్తున్నటువంటి రాజకీయ పార్టీలు మెజార్టీ ప్రజలకు రాజకీయ అధికారం దక్కకుండా అన్ని రాజకీయ పార్టీలలోని కొంతమంది పెత్తందారులు దీని అడ్డుకోవాలని చూస్తున్నారని వారు ఆరోపించారు. ఎవరిని అడ్డంకులు సృష్టించిన కులగణను ఆగదని దానిని నిర్వహించి మెజార్టీ ప్రజలకు రాజ్యాధికారమే లక్ష్యంగా పోరాడుతామని వారు కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు కుల్కచర్ల శ్రీనివాస్ ముదిరాజ్ జాతీయ బీసీ విద్యార్థి సంఘం అధ్యక్షులు తాటికొండ విక్రమ్ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఈడిగ శ్రీనివాస్ బీసీ సంక్షేమ సంఘం



హైదరాబాద్ అధ్యక్షులు మాదేశి రాజేందర్ అర్జున్ నరసింహా నాయక్ గుంటి మహేష్ తదితరులు పాల్గొన్నారు

# తిరుమలలో దళారి వ్యవస్థపై నిఘా

**తిరుమల, వెలుతురు నవంబర్ 07:**
తిరుమల శ్రీవారి దర్శనం కోసం ఒక్కొక్కరిది ఒక్కో ప్రయాస. ఎలాగైనా తిరుమల శ్రీవారిని దర్శించుకోవాలన్న ఆత్రుత. సామాన్యుడి నుంచి సంపన్నుడి దాకా వెంకన్న దర్శనం కోసం చేసే ప్రయత్నం కొందరు దళారులకు వ్యాపారంగా మారింది. ఇందులో భాగంగానే సిఫారసు లేఖలకు గిరాకీ నెలకొంది. ఆన్లైన్, ఆఫ్లైన్ లో శ్రీవారి దర్శనం టికెట్లు లభించని కొందరు భక్తులు, సిఫారసు లేఖలు దక్కని మరికొందరు అవసరమే ఆసరాగా తిరుమలలో దళారీల దందా కొనసాగుతోంది. కొండపై దళారు వ్యవస్థకు మంగళం పడేలా ఎన్నో చర్యలు చేపట్టిన టిటిడి పటిష్ట నిఘా కొనసాగిస్తోంది. అయినా ఏదో ఒకలా దళారీల దందా కంటిన్యూ అవుతూనే ఉంది. ఇందులో భాగంగానే వీఐపీల సిఫార సు లేఖలు దళారీలకు ఆదాయ వనరుగా మారిపోయింది. ప్రజా ప్రతినిధులకు, ప్రముఖులకు పీఆర్వోలు, పీఏలుగా వ్యవహరిస్తున్న కొందరు దళారీలతో చేతులు కలిపి వెంకన్న దర్శనంలో చేతివా టాన్ని ప్రదర్శిస్తున్నారు. ఇలా అడ్డంగా దొరికిపోతున్నారు. ఇలా శ్రీవారి దర్శనం కోసం దేశ విదేశాల నుంచి వచ్చే భక్తులకు దర్శనం టికెట్లు, వసతి గదులు అధిక ధరలకు విక్రయించి జేబులు నింపుకుంటున్నారు. కొత్త ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలోకి వచ్చాక తిరుమల ప్రక్షాళన పై దృష్టి సారించడంతో తిరుమలలో దళారీల దందా కు కళ్లెం వేసేలా నిఘా పెరిగింది. టీటీడీ విజిలెన్స్ వింగ్, పోలీసు శాఖ సంయుక్తంగా దృష్టి సారించి దళారీలను ఏరి వేసే పని ప్రారంభమైంది. సి ఆర్ ఓ ఆఫీస్, జేఈవో కార్యాలయం, ఎంబీసీ 34, వైకుంఠం క్యూ కాంప్లెక్స్ ల వద్ద నిఘా పెరిగింది. అనుమానితులను అదుపులోకి తీసుకొని కూపీ లాగుతున్న విజిలెన్స్ వింగ్ దళారీ వ్యవస్థలో అసలు సూత్రధారుల పాత్రలను బయటపెడుతోంది. గత ఐదేళ్లుగా తిరుమలలో కొనసాగిన దళారీల దందాపై నమోదైన కేసులను పరిశీలిస్తోంది. 2019లో 50, 2020లో 34, 2021లో 46, 2022 లో 72, 2023లో 57,



2024లో ఇప్పటిదాకా 38 కేసులు నమోదయినట్లు టీటీడీ విజిలెన్స్ విభాగం లెక్కలు స్పష్టం చేస్తున్నాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 4నెలల్లో 18 కేసులు నమోదు కాగా దళారులు, ఇతర మోసగాళ్ళ మోసాలపై 64 వరకు ఫిర్యాదులు విజిలెన్స్ కు వచ్చాయి. ఈ మధ్యనే వైసీపీ ఎమ్మెల్సీ పిఏ వీఐపీ బ్రేక్ దర్శనం టికెట్లను రూ. 65 వేలకు విక్రయించినట్లు తిరుమల వన్ టౌన్ పిఎస్ లో కేసు నమోదు అయింది. పుదుచ్చేరి సీఎం కార్యాలయం నుంచి సిఫారసు లేఖను పొందిన దళారీ విఐపి బ్రేక్ దర్శనం టికెట్లను విక్రయించి అడ్డంగా దొరికిపోయాడు. ఇక తిరుపతిలోని శ్రీనివాసం, విష్ణు నివాసం అతిథి గృహాల్లోనూ దళారీల దందా కొనసాగుతున్నట్లు విజినెస్ గుర్తించింది. లాకర్లు తీసుకునే భక్తులను బురిడీ కొట్టించిన ఆన్ లైన్ మోసగాడి వ్యవహారం కూడా వెలుగు చూసింది. ఆదార్ తో శ్రీవారి దర్శనం గదులను తరచూ తీసుకునే వారిని గుర్తించేందుకు టీటీడీ ఆధార్ సీడింగ్ ను కూడా ప్రారంభించబోతుంది. ఈ మేరకు అనుమతులు తీసుకున్న టిటిడి, రాష్ట్ర ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేయగానే పూర్తిస్థాయిలో ఆధార్ డేటాతో దళారులను గుర్తించే పని చేపట్టనుంది. దళారీలను ఏరివేసేందుకు టెక్నాలజీని కూడా అందుబాటులోకి టీటీడీ తీసుకురాబోతోంది. దళారులను గుర్తించేందుకు టోల్ ఫ్రీ నంబర్ 18004254141 ను కూడా అందుబాటులోకి తెచ్చింది టీటీడీ విజిలెన్స్. ఇక విఐపి సిఫారసు లేఖలే దళారీల దందా కు ఆదాయ వనరుగా మారిపోగా మరోవైపు సిఫారసు లేఖలపై ఒక్కొక్కరిది ఒక్కో వాదనగా మారిపోయింది. తెలంగాణ నుంచి వచ్చే విఐపి సిఫారసు లేఖలను అనుమతించని టీటీడీ వైఖరి పై ఆ రాష్ట్ర ప్రజా ప్రతినిధుల డిమాండ్ ఇప్పుడు చర్చగా మారింది. తెలంగాణ ప్రజా ప్రతినిధులు స్వయంగా వస్తే దర్శనం అవకాశం కల్పిస్తున్న టీటీడీ సిఫారసు చేస్తే అనుమతించని పరిస్థితి ఉంది. దీంతో ఆ రాష్ట్రానికి చెందిన అన్ని రాజకీయ పార్టీల నేతలందరూ టీటీడీ తమ సిఫారసులను పరిగణలోకి తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ వ్యవహారంపై రాష్ట్ర ప్రభుత్వంపై తెలంగాణ ప్రజా ప్రతినిధుల నుంచి ఒత్తిడి వస్తోందిఇలా సిఫారసు లేఖల వ్యవహారంపై తెలంగాణ ప్రజా ప్రతినిధుల వార్నింగ్ ను పట్టించుకోని టీటీడీ ఇప్పటిదాకా దీనిపై ఏ నిర్ణయము తీసుకోలేదు. అయితే సిఫారసు లేఖలపై కొందరు స్వామిజీల వాదన మరోలా ఉంది. అసలు విఐపి సిఫారసు లేఖలనే రద్దు చేయాలని డిమాండ్ వినిపిస్తున్నారు.. శ్రీవారి దర్శనంలో అందరూ సమానులే అని ఏపీ సాధు పరిషత్ స్వామిజీలు పేర్కొంటున్నారు. ఇలా సిఫారసు లేఖల పై ఎవరి వాదన ఎవరిది కాగా, తిరుమలలో సిఫారసు లేఖలే కొందరు దళారీలకు పెట్టుబడిగా మారిపోయింది. దీంతో సిఫారసు లేఖల వ్యవహారం పై ఏపీ సర్కార్ నిర్ణయం ఏంటి, కొత్త పాలక మండలి ఈ సమస్యను ఎలా ఎదుర్కోబోతోందన్నదే సవాలుగా మారబోతోంది.

## రంజోల్ రైతు వేదికలో శనగ చిరు విత్తనాల సంచుల పంపిణీ....

### పంపిణీ చేసిన వ్యవసాయ సంచాలకులు బిక్షపతి...



**జహీరాబాద్ వెలుతురు నవంబర్ 07:**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మండలం రంజోల్ రైతు వేదికలో గురువారం వ్యవసాయ సంచాలకులు బిక్షపతి రైతులకు ప్రయోగాత్మక ప్రదర్శన క్షేత్రాల నిమిత్తం సాగు చేయుట కొరకు వ్యవసాయ శాఖ పంపిణీ చేసిన ఎన్బిఈజీ 49 రకం శనగ విత్తనాలను రైతులకు పంపిణీ చేశారు. ఈ యొక్క శనగ రకం ఎండు తెగులును తట్టుకుంటుందని మంచి దిగుబడులు వచ్చే అవకాశం ఉందని తెలియపరిచారు. ఈ విత్తనం సాగు చేసిన రైతులు వచ్చే సంవత్సరం మిగతా రైతులకు పంపిణీ చేయుట కొరకు నిలువ ఉంచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ వ్యవసాయ సంచాలకులు బిక్షపతి, వ్యవసాయ అధికారి లావణ్య, అవినాష్ వర్మ, వ్యవసాయ విస్తరణ అధికారి ప్రదీప్ కుమార్, రైతులు అంజన్న ఫెరోజ్, గుడ్డు, పాషా మియా, అబ్దుల్లా, రాములు, అఫ్జల్ మియా తదితరులు పాల్గొన్నారు

## సొంత డబ్బులతో రోడ్డు మరమ్మత్తులు చేయించిన బిఆర్ఎస్ నాయకుడు శ్రీనివాస్...



**జహీరాబాద్ వెలుతురు నవంబర్ 07:**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మండలం బుచ్చనెల్లి గ్రామం రోడ్డుపై ఏర్పడిన గుంతలను అదే గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ నాయకుడు శ్రీనివాస్ తన సొంత డబ్బులతో ఊరు రోడ్డు పాడవడంతో మట్టిపోసి చదును చేయించారు. 65వ జాతీయ రహదారి నుంచి బూచినెల్లి గ్రామం వరకు గల పంచాయతీరాజ్ రోడ్డు అధ్వానంగా తయారైంది. రోడ్డు దెబ్బతినడంతో ప్రజలు నరకం చూస్తున్నారు. మర మ్మతుల కోసం గ్రామస్తులు అధికారుల చుట్టూ ఎన్ని సార్లు తిరిగి ఫిర్యాదు చేసినా ప్రయోజనం లేకుండా పోయింది. గత ప్రభుత్వ హయాంలో 5 రోడ్డు మరమ్మతులకు రూ.2 కోట్ల నిధులు కూడా మంజూరయ్యాయి. ప్రభుత్వం మారడంతో నిధు లు రద్దు అయ్యాయి. రోడ్డంతా గుంతలమయంగా ఉండటంతో తరుచూ ప్రజలు ప్రమాదాలబారిన పడుతున్నారు. నవంబర్ నెలలో మండలంలోని హొతి(బి) గ్రామానికి చెందిన ఆటో బూచినెల్లికి వస్తున్న క్రమంలో ప్రమాదం జరిగింది. రోడ్డు ప్రమాదంలో గాయపడిన ఆటో డ్రైవర్ చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందారు. విషయం తెలిసి చలించిన శ్రీనివాస్ సొంత డబ్బులతో మట్టిని పోయించి రోడ్డుకు మరమ్మతులు చేయించారు.

## లబ్దిదారులకు ముఖ్య మంత్రి సహాయ నిధి చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే మాణిక్ రావు...



**జహీరాబాద్ వెలుతురు నవంబర్ 07:**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం స్థానిక శాసనసభ్యులు కోనింటీ మాణిక్ రావు, జహీరాబాద్ మండల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ, పి ఏ సి సి ఎస్ చైర్మన్ మచెందర్ లతో కలిసి హగ్గెల్లి గ్రామానికి చెందిన సతీశ్ కుమార్ కి 36 వేల రూపాయలు, మీర్జా పూర్ గ్రామానికి చెందిన మొఖిమ్ అహ్మద్ కి 12 వేల రూపాయల విలువ కలిగిన ముఖ్య మంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైనా చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. చెక్కులు అందుకొన్న లబ్ధిదారులు ఎమ్మెల్యే మాణిక్ రావుకు, మండల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ కి, బి ఆర్ ఎస్ నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ రాములు, నాయకులు దత్త రెడ్డి, ఇమ్రాన్, చిన్న రెడ్డి, విజయ్ రాథోడ్, మోహన్ రాథోడ్, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## కష్టపడి చదివితేనే జీవితంలో రాణిస్తారు

### - అంగన్వాడి టీచర్ మేఘమాల



**కొల్చారం, వెలుతురు న్యూస్ నవంబర్ 7:**
కష్టపడి చదివితేనే జీవితంలో రాణిస్తారని కొల్చారం అంగన్వాడి టీచర్ చౌరి గారి మేఘమాల అన్నారు. మండల కేంద్రమైన కొల్చారంలోని మూడో నెంబర్ అంగన్వాడి కేంద్రంలో అంగన్వాడి టీచర్ చౌరిగారి మేఘమాల మనుమరాళ్ళు మోదిని ఆశ్రిత ఎనిమిదవ జన్మదినం, మోదిని హన్విక నాలుగవ జన్మదినం పురస్కరించుకొని గురువారం అంగన్వాడి విద్యార్థులకు బ్యాగులు, పలకా బలపాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చిన్నారులు క్రమశిక్షణతో పౌష్టికాహారం తింటూ చదువుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి పాఠశాల ఆయమ్మ ప్రమీల, మౌనిక, చిన్నారుల తల్లులు పాల్గొన్నారు.

# జహీరాబాద్ మున్సిపల్ కాంట్రాక్టు కార్మికుల కోటి రూపాయల పిఎఫ్, ఈఎస్ఐ ల కుంభకోణం

### సమగ్ర విచారణ జరుపాలని డిమాండ్...

### కె.నర్సిములు, సీపీఐ డివిజన్ కార్యదర్శి ఆరోపణ

**జహీరాబాద్ వెలుతురు నవంబర్ 07:**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మునిసిపల్ కార్యాలయంలో కాంట్రాక్ట్ కార్మికులుగా విధులు నిర్వహించే 237 మందికి సంబందించిన పీఫ్, ఈ ఎస్ ఐ డబ్బులు ఒక్క కోటి రూపాయలు కుంభకోణం జరిగిందని సీపీఐ డివిజన్ కార్యదర్శి కె. నర్సిములు ఒక ప్రకటనలో ఆరోపించారు. దీనికి సంభాదించి వారు వెల్లడించిన పూర్తి వివరాల ప్రకారం....ప్రతి నెల కార్మికుల వేతనాల నుండి పీఫ్, ఈ ఎస్ ఐ డబ్బులు కటింగ్ చేస్తూ ఒక్క సంవత్సరం నుండి వాటిని ఆ యొక్క సంస్థలకు చెల్లించకుండా ఏకంగా ఒక్క కోటి రూపాయలు అవకతవకలు జరిగాయని ఆయన ఆరోపించారు. కోటి రూపాయలు కాళీ కార్మికులకు సంబంధించినవి మాత్రమే మరి రెండవ పద్దు గా కార్యాలయం నుండి పీఫ్ కార్యాలయానికి చెల్లించాలి అది కలుపు కుంటే రేటింపు కావచ్చు అని ఆయన అన్నారు. 237 మంది కార్మికులు వివిధ వృతిలో విధులు నిర్వహిస్తున్నారు. కార్మికుల పీఫ్ షేర్ ప్రతినెలా ఒక్క కార్మికుడి వేతనం నుండి1800 రూపాయలు కటింగ్ చేస్తారు మరి కార్యాలయం నుండి కూడా1800 రూపాయలు అనగా ఇద్దరి షేర్లు కలిపి మొత్తం ప్రతి నెల ఒక్క కార్మికుడి పీఫ్ డబ్బులు 3600 రూపాయలు పీఫ్ కార్యాలయానికి చెల్లించాలి. ఈ విదంగా పీఫ్ కార్యాలయానికి డబ్బులు చెల్లించకుండా ఇక్కడ కార్మికులకు ఇవ్వకుండా అట్టు మునిసిపాలిటీ లో లేకుండా మరి ఒక్క కోటి రూపాయలు ఏమైనట్టు అధికారులు దానికి సమాధానం చెప్పాలని వారు డిమాండ్ చేశారు. పీఫ్ డబ్బులు కట్టనందుకు పీఫ్ కమిషనర్ మునిసిపల్ అధికారులపై కేసు వేసి వారికి పెనాల్టీ కూడా వేయడం జరిగిందని తెలిపారు. కానీ అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు ఉండడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. 2014 నుండి 2024 వరకు సుమారుగా 9 మంది కార్మికులు మరణించడం జరిగిందని, పీఫ్ డబ్బుల విషయమై మరణించిన కార్మికుల కుటుంబాలు మునిసిపల్ కార్యాలయం చుట్టు తిరిగిన వారిని ఎవ్వరు పట్టించుకొన్న పాపాన పోలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. మరణించిన వారికి ఇంత వరకు డబ్బులు రాలేదని, మరణించి సంవత్సరాలు గడుస్తున్నా ఒక్క రూపాయి కూడా వారి కుటుంబాలకు అందలేదని పేర్కొన్నారు. ఈ ఎస్ ఐ సంస్థకు చెల్లించని డబ్బులు ఆరు నెలలకు సంబంధించినవి 1,70,000.రూపాయిలు చెల్లించాలి, మరి డబ్బులు ఏమైనట్లు అని ప్రశ్నించారు. ఈ ఎస్ ఐ డబ్బులు చెల్లించనందుకు కార్మికులు అనారోగ్యానికి లోనైనపుడు ఈ ఎస్ ఐ ఆస్పత్రికి వెళ్ళితే మీ మునిసిపల్ నుండి మా సంస్థకు డబ్బులు




చెల్లించలేదని, మీకు ట్రీట్ మెంట్ చెయ్యడం జరగదు అని తిప్పి పంపడంతో కార్మికులు పై వేటు ఆస్పత్రులకు వెళ్లడం జరుగుతుందని తెలిపారు. అక్కడ లక్షలు అప్పు చేసుకుని ట్రీట్ మెంట్ తీసుకుంటున్నారు. ఈ యొక్క సమస్యను జిల్లా కలెక్టర్ ఆదేశాలతో లేబర్ కమిషనర్, పీఫ్ కమిషనర్ లతో పీఫ్, ఈఎస్ఐ లపై విచారణ జరిపించి అక్రమాలకు పాలుపడిన అధికారుల పై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. కార్మికులకు న్యాయం జరిగే వరకు పోరాడుతానని ఆయన తమ ప్రకటనలో తెలిపారు. అసలు కార్యాలయంలో ఎంత మంది విధులు నిర్వహిస్తున్నారో, మాకు మొఖం తెలియని వారి ఇండ్లలలో పనులు చేయడానికి పంపుతున్నారు. కలెక్టర్ అప్రోల్ లేకుండానే కొత్త కొత్త గా మనుషులను విధుల్లో పెట్టు కుంటున్నారు. వీరికి ఎవ్వరు అడిగే వారు లేరని కౌన్సిల్ లేదని ఇష్టం వచ్చిన విదంగా చేస్తున్నారన్నారు. అందుకని మునిసిపల్ లో ఎం జరుగుతున్నది అనే దానిపై వెంటనే విచారణ జరుపే వరకు పోరాడుతానని ఇట్టి విషయాన్ని జిల్లా కలెక్టర్, సి డి ఎం ఏ, కార్మిక శాఖ కమిషనర్, పీఫ్ కమిషనర్ ల దృష్టికి తీసుకెళ్తానని ఆయన తమ ప్రకటన ద్వారా హెచ్చరించారు.

# జహీరాబాద్ లో త్వరలో ప్రారంభం కానున్న సెట్విన్ శిక్షణ కేంద్రం

### మీడియా సమావేశంలో వెల్లడించిన సెట్విన్ మేనేజింగ్ డైరెక్టర్ వేణుగోపాల రావు

### మీడియా సమావేశంలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర సెట్విన్ చైర్మన్ ఎన్ గిరిధర్ రెడ్డి...

**జహీరాబాద్ వెలుతురు నవంబర్ 07:**
తెలంగాణ రాష్ట్ర సెట్విన్ చెర్మన్ గా ఎన్. గిరిధర్ రెడ్డి ప్రమాణం స్వీకారం చేసిన తర్వాత సెట్విన్ కేంద్రాలను జంట నగరాలకే కాకుండా రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు విస్తరింప చేయాలని ఉద్దేశంతో ముందుకు వెళ్తున్నారని సెట్విన్ మేనేజింగ్ డైరెక్టర్ వేణుగోపాల రావు అన్నారు. సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణములోని ఎంపీడీఓ కార్యాలయంలో గురువారం తెలంగాణ రాష్ట్ర సెట్విన్ చైర్మన్ ఎన్ గిరిధర్ రెడ్డి తో కలిసి వారు మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.....తెలంగాణలోని జహీరాబాద్, హుస్నాబాద్, నల్గొండ, జడ్చర్ల, మహబూబ్ నగర్ లలో కొత్తగా ట్రైనింగ్ సెంటర్లను ఏర్పాటు చేయనున్నట్లు వారు తెలిపారు .ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా 23 సెంటర్లు



ఉన్నాయని, అదనంగా 5 సెంటర్లను త్వరలోనే ప్రారంభించబోతున్నామని తెలిపారు. తమ సంస్థ ద్వారా 60 కోర్సులలో యువతకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు తమ సంస్థ నందు శిక్షణ పొందినటువంటి వారు దేశ విదేశాల్లో వివిధ రంగాల్లో ఉపాధి పొందుతున్నారని పేర్కొన్నారు. ఈనెల 17 వ తేదీన హుస్నాబాద్ లో మొదట సెంటర్ ను ప్రారంభించి రెండవ సెంటర్ ను ఇదే నెల 25 వ తేదీ లోపు జహీరాబాద్ లో ప్రారంభించనున్నట్లు తెలిపారు. యువతకు ఉపాధి కల్పించడంతోపాటు వారికి కుటుంబ పోషణకు కావలసినటువంటి ఆర్థిక వనరులను సేకరించుకునే విధంగా తయారు చేయనున్నట్లు తెలిపారు. ప్రధానంగా జహీరాబాద్ లో ఏసీ రిపేరింగ్, మొబైల్ రిపేరింగ్, సీసీ కెమెరాల రిపేరింగ్ , ప్రీ ప్రైమరీ టీచర్స్, టైలరింగ్ తో పాటు ఫ్యాషన్ డిజైనింగ్, బ్యూటీషియన్ లాంటి కోర్సులను మొదట ప్రారంభిస్తున్నామని తెలిపారు. ఆయా కోర్సులను బోధించేందుకు డిగ్రీ పాసై డిప్లమా పొందినటువంటి వారు ఈ నెల 15 లోపు స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. దరఖాస్తుదారులను ఈ నెల 19వ తేదీన ఇంటర్వ్యూలో నిర్వహించి వారి నైపుణ్యతను బట్టి నెలకు 15 నుండి 20 వేల రూపాయలవరకు నెలసరి జీతం గా చెల్లించనున్నట్లు తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు విద్యార్థులకు తరగతులు బోధించాల్సి ఉంటుందని తెలిపారు. ఒక ఒక బ్యాచ్ నందు 40 మంది విద్యార్థులు ఉంటారని తెలిపారు. శిక్షణ పొందినటువంటి విద్యార్థిని విద్యార్థులకు ఇక్కడే జాబ్ మేళా నిర్వహించి వివిధ కంపెనీల్లో ఉద్యోగాలు వచ్చే విధంగా చర్యలు చేపడతామని తెలిపారు. జహీరాబాద్ ప్రాంతంలో ఉన్నటువంటి వివిధ పరిశ్రమల నుండి విజ్ఞప్తులను స్వీకరించి వారికి ఏ విధమైనటువంటి శిక్షణ పొందినటువంటి వారు కావాలో ఆ విధమైనటువంటి శిక్షణను ఇచ్చేందుకు కూడా ఏర్పాట్లు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ ముఖ్య నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యానికి ప్రాధాన్యత ఇవ్వాలి

### - జిల్లా ఎన్నికల పరిశీలకుడు




**వెలుతురు, మేడ్చల్ మల్కాజ్ గిరి. నవంబర్ 7:**
ప్రజాస్వామ్యానికి ప్రాధాన్యతనిచ్చే దిశగా స్వచ్ఛమైన, పవిత్రమైన ఎన్నికలను నిర్వహించేందుకు జాతీయ ఎలక్షన్ కమీషన్ గత అనుభవాలతో ఎప్పటికప్పుడు నూతన మార్గదర్శకాలను రూపొందిస్తుందని మేడ్చెల్ మల్కాజిగిం జిల్లా ఎన్నికల పరిశీలకులు రహమ్మత్ అలీ అన్నారు. గురువారం మేడ్చేల్ మల్కాజిగిరి జిల్లా విసి హాల్ లో ఏర్పాటు చేసిన సమావేశా నికి మల్కాజిగరి నియోజక వర్గ ఎంఎల్ఎ మర్రిరాజ శేఖర్రెడ్డి, జిల్లా ఎన్నికల అధికారి/ జిల్లా కలెక్టరు గౌతం పొట్రుతో కలిసి జిల్లా ఎన్నికల పరిశీలికులు రహమ్మత్ అలీ హాజరయ్యారు.ఈ సందర్భంగా పరిశీలకులు మాట్లాడుతూ గత ఎన్నికలలో జరిగి లోటు పాట్లను, చిన్న చిన్న అంశాలను కూడా దృష్టిలో పెట్టుకొని భవిష్యత్తులో స్వచ్ఛమైన, పవిత్రమైన ఎన్నికలను నిర్వహించేందుకు గాను జాతీయ ఎన్నికల కమీషన్ అవసరమైన మార్గదర్శకాలను రూపొందిస్తూ ఎప్పటికప్పుడు సవరిస్తూ ప్రజాస్వామ్యానికి అత్యంత ప్రాధాన్యతనిస్తుందని అన్నారు. ఇందులో భాగంగా స్పెషల్ సమ్మరీ రివిజన్ నిర్వహించేందుకు గాను తనను మేడ్చెల్ మల్కాజిగిరి జల్లాకు పరిశీలకులుగా నియమించడం జరిగిందని, దశల వారీగా ఈ స్పెషల్ సమ్మరీ రివిజన్ ను నిర్వహించడం జరుగుతుందని స్పష్టం చేసారి మేడ్చెల్ మల్కాజిగరి జిల్లాలో 2435 పోలింగ్ బూతులు ఉన్నప్పటకి ఓటింగ్ శాతం తక్కువగా ఉందని, ఈ శాతాన్ని పెంచవలసిన అవసరం ఎంతైన ఉందన్నారు. ఇందుకు జిల్లా యంత్రాంగంతో పాటు ప్రజా ప్రతినిధులు,రాజకీయ పార్టీల ప్రతినిధులు సమన్వయంతో కృషి చేస్తే తప్పకుండా ఓటింగ్ శాతం పెరుగుతుందని అన్నారు. ఓటరు ఎన్రోల్మెంట్ ప్రక్రియను తీవ్రంగా పరిగణించి సవరణలు, డెత్ కేసులను ఎప్పటికప్పుడు సవరించేలా సంబంధిత ఫారాలలైన 6,6ఎ,7ఎ, 8లలో నమోదు చేసుకునేలా బిఎల్ఎలు, బిఎల్ఓలు ప్రజలకు తెలయజేసి ఓటరు జాబితాను అప్ డేట్ చేయాలన్నారు. సవరణ జాబితలో పెండింగ్ లో ఉన్న 6642 నమోదులను డిసెంబరు నాటికి పూర్తిచేయా లన్నారు.ఈ ఆర్ఓలు, పార్టీ ప్రతినిధులు, బిఎల్ఓలు, బిఎల్ఎలు బూతు, గ్రామీణ, మండల స్థాయిలలో క్రమం తప్పకుండా సమావేశాలను ఏర్పాటు చేసి ఓటరు నమోదు కార్యక్రమాన్ని నిరంతరం కొనసాగించాలన్నారు. ఎలక్షన్ల సమయంలోనే కాకుండా బిఎల్ఒలతో పాటలు బిఎల్ఎలను నియమిస్తే ఏలాంటి లోపాలు జరుగకుండా ఓటరు నమోదు, ఓటరు జాబితా సవరణలు పారదర్శకంగా జరుగుతాయని సూచించారు. ఇందులో భాగంగా ఓటరు నమోదు ప్రక్రియలో ఏలాంటి జాప్యం జరుగకుండా 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు తప్పనిసరిగా ఓటరుగా తమ పేర్లను నమోదు చేసుకునేలా బిఎల్ఓలు, బిఎల్ఎలు యువతలో అవగాహన పెంపొందిం చాలని రహమ్మత్ అలీ అన్నారు. అందుకు అవసరమైన కార్యాచరణ ప్రణాళికలను ఎప్పటికప్పుడు ఏర్పాటు చేసుకొని బూతు, గ్రామీణ, మండల స్థాయిలలో అవగాహన కార్యక్రమాలను నిర్వహించి యువతను చైతన్యపరచాలన్నారు. అంతే కాకుండా జిల్లాలో ఓటరు జాబితాలో లింగ సమస్య అధికంగా ఉందని, మహిళా ఓటర్ల శాతాన్ని పెంచే దిశగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సమావేశానికి హాజరైన ప్రజా ప్రతినిధులు, వివిధ పార్టీల ప్రతినిధులు వారి వారి సలహాలను, సూచనలను ఇవ్వవలసందిగా పరిశీలకులు కోరారు.



మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరు మాట్లాడుతూ జిల్లాలో 60 శాతం జిహెచ్ఎంసి పరిధిలో ఉందని, అందుకు గాను జనాభా ఎక్కువగా ఉందన్నారు. గ్రామీణ స్థాయిలో ఓటరు శాతం తగ్గుతుందన్నారు. ఎంఎల్ఎ తెలిపిన సమస్యలకు సమాధానమిస్తూ కలెక్టరు ఆన్ లైన్ లో నమోదు ప్రక్రియలో సాఫ్ట్ వేర్ సర్వర్ సమస్యను కేవలం ఎలక్షన్ కమీషన్ వారు మాత్రమే సవరించగలరని తెలపారు. జాబితాలో సవరణలను సకాలంలో సవరిస్తామని కలెక్టరు తెలిపారు. ఓటర్లు స్థల మార్పిడి జరిగనప్పు డు వారు ఫారం 8లో దరఖాస్తు చేసుకునేలా బవిఎల్ఎలు అవగా హాన కల్పించాలన్నారు. అంతే కాకుండా క్రమం తప్పకుండా సమావేశాలను నిర్వహించాలని స్వీప్ అధికారికి కలెక్టరు సూచించారు. మల్కాజిగరి నియోజక వర్గ ఎంఎల్ఎ మర్రిరాజ శేఖర్ రెడ్డి మాట్లాడుతూ కొత్తగా ఆన్ లైన్ లో నమోదు చేసుకునే వారికి సాఫ్ట్ వేర్ సమస్యలు ఎక్కువగా ఉన్నాయని, చాలా సమ యం కేటాయించినప్పటికి రిజిస్ట్రేషన్ కావడం లేదని తెలిపారు. జియే ట్యాగింగ్ సకాలంలో జరుగనందున ఓటరు లిస్టులో ఒక కుటుంబంలోని వారికి వేరేవేరే బూతులలో కేటాయించడ జరుగు తుందని, ఓటింగ్ శాతం తగ్గడానికి ఇది ఒక కారణమన్నారు. బిఎల్ఓల రెమ్యూనరేషన చాలా తక్కువగా ఉందని, రెమ్యూనరేషన్ పెంచేందుకు మరియు హాస్టల్స్ లలో ఉండే విద్యార్థులకు ఓటరు నమోదుప్రక్రియలో చాలా సమస్యలు తలెత్తుతున్నాయని, వాటి పరిష్కారానికి గాను ఎలక్షన్ కమీషన్ దృష్టికి తీసుకుపోవాలని ఎంఎల్ఎ పరిశీలకులను కోరారు. ఈ సమావేశంలో మేడ్చెల్ మల్కాజగిరి జిల్లా అదనపపు కలెక్టరు విజయేందర్ రెడ్డి, డిఆర్ఓ హరిప్రియ, ఆర్డిఓ సైదులు, స్వేప్ అధికారి సాంబశివరావు, వివిధ పార్టీల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## ఛట్ పూజ సందర్భంగా చెరుకు పంపిణీ చేసిన గుండ్ల సుజాత మహేందర్ రెడ్డి



**బొల్లారం వెలుతురు నవంబర్ 07:**
ఉత్తరాది ప్రజలు అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించే ఛట్ పూజ సందర్భంగా బొల్లారం మున్సిపల్ పరిధిలోని బాలాజీనగర్ కాలనీలో ఉన్న గణేష్ మండపం దగ్గర స్థానిక కౌన్సిలర్ గుండ్ల సుజాత మహేందర్ రెడ్డి ఉత్తరాది ప్రజలకు చెరుకును పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బొల్లారం భిన్నత్వంలో ఏకత్వాన్ని ప్రదర్శిస్తున్న విషయంలో బాలాజీనగర్ నిలిచిందని చెప్పారు. దేశంలోని వివిధ రాష్ట్రాల ప్రజలు బాలాజీనగర్ లో నివసిస్తున్నారు అని గుర్తు చేసారు.అందరి సంక్షేమం మరియు ఆర్థిక అభ్యున్నతి కోసం బాలాజీనగర్ యువకులు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఛట్ పూజ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు.

## దుర్గా భవాని ప్రత్యేక పూజల పట్టు వస్త్రాలు కలుశాన్ని సమ్మి గౌడ్ కి అందజేసిన తాళ్ల పూసపల్లి యువత



**కేసముద్రం వెలుతురు నవంబర్ 07:**
కేసముద్రం మండలం తాళ్ల పూసపల్లి గ్రామంలో యంగ్ స్టార్ యూత్ ఆధ్వర్యంలో శ్రీ దుర్గా భవాని మాతా దేవి ప్రత్యేక పూజల్లో తొమ్మిది రోజులపాటు ఉన్నటువంటి కలుశాన్ని, ప్రతిరోజు అమ్మవారి అలంకరణలో భాగంగా ఉన్న పట్టు వస్త్రాలను తాళ్లపూస పల్లి యువత సమ్మి గౌడ్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కాంగ్రెస్ మండల నాయకులు చిలువేరు సమ్మయ్య గౌడ్ కి గురువారం అందజేశారు.ఈ సందర్భంగా సమ్మయ్య గౌడ్ మాట్లాడుతూ ఆ దుర్గామాత తల్లి పూజలతో వర్ధిల్లిన పట్టు వస్త్రాలు,కలుశం యంగ్ స్టార్ యూత్ నాకు అందే విధంగా చూసిన దుర్గామాతకు,యంగ్ స్టార్ యూత్ సభ్యులందరికీ నా తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని అన్నారు.. ఈ కార్యక్రమంలో ఎర్రం శెట్టి అశోక్,రవి,పబ్బతి ప్రశాంత్ గౌడ్,యంగ్ స్టార్ యూత్ సభ్యులు శీలం రాములు,తీగల శ్రీనివాస్,వల్లాల రాజేందర్,వల్లాల శ్రావణ్,వంగ సురేందర్, మెంచు మునేష్ తదితరులు పాల్గొన్నారు...

## సమస్యల వలయంలో ఖని ప్రభుత్వ ఆసుపత్రి...

ఆస్పత్రిని సందర్శించిన ఏఐవైఎఫ్,నాయకులు




**గోదావరిఖని, వెలుతురు,నవంబర్ 7:**
సమస్యల వలయంలో ఖనిప్రభుత్వఆసుపత్రి, విఫలమైన శానిటేషన్ వ్యవస్థ,ఫార్మసీలో మందులు కరువు –ఎమ్మారై స్కానింగ్ సెంటర్ మంజూరు చేయండి,ఆసుపత్రి సూపరిండెంట్ ను వెంటనే మార్చాలని ఏఐవైఎఫ్ డిమాండ్,చేస్తూ చలో సర్కార్, దవఖాన పేరట గోదావరిఖని ప్రభుత్వ ఆసుపత్రిని గురువారం,బృందం, సందర్శించారు. ఆస్పత్రిలోని సౌకర్యాలను పేషెంట్లను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ పెద్దపెల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి మార్కాపూర్ సూర్య, మాట్లాడుతూ గోదావరిఖని ప్రభుత్వ ఆసుపత్రిలో అనేక సమస్యలు నెలకొన్నాయని వాటిని పరిష్కరించాలంటే కొత్త సూపరిన్నెంట్ నియమించాలని ఆయన డిమాండ్ చేశారు.ఆస్పత్రిని సందర్శిస్తున్న క్రమంలో ఆస్పత్రిలోశానిటేషన్ వ్యవస్థను మెరుగుపరచవలసిన అవసరం ఉందన్నారు. రోగులకు వాడుతున్న దూదిని,సర్జరీ చేసిన దూదిని ఓపెన్గా పెట్టడం ద్వారా ఈగలు ముసిరి రోగాలతో వచ్చే వారు కూడా రోగాలు ఎక్కువ అయ్యే అవకాశం ఉన్నదని ఆయన పేర్కొన్నారు, ఆసుపత్రిలో మందుల కొరత కూడా ఉన్నదని పేషెంట్లు, మా దృష్టికి తీసుకువచ్చారు. ఇంత పెద్ద ఆసుపత్రిలో మందులు సరఫరా జిల్లా వైద్యాధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని వారు పేర్కొన్నారు. ఆసుపత్రిని సందర్శించిన వారిలో అఖిల భారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్,నగర అధ్యక్ష కార్యదర్శులు సాదుల శివకుమార్, ఆసాల నవీన్,వినయ్ కుమార్,పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి బండోజు సాయికుమార్ ని, ఎస్ సి,సెల్ అధ్యక్షులు తీట్ల కిష్టయ్య ను పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ బ్లాక్ వన్ అధ్యక్షుడు మధుర బోయిన రవికుమార్





**గోదావరిఖని, వెలుతురు, అక్టోబర్. 7:**
రామగుండం మున్సి పల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ బ్లాక్ 1 అధ్యక్షులు సీనియర్ కాంగ్రెటస్, నాయకులు మాదరబోయిన రవికుమార్,గురువారం,రామగుండం కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి బండోజు సాయికుమార్, గత కొద్దిరోజుల క్రితం సింగరేణి ఆధ్వర్యంలో నిర్వహించిన కబడ్డీ పోటీలోగాయపడి హైద్రాబాద్,కామినేని హాస్పటల్లోసర్జరీ చేసుకొనివచ్చిన విషయం తెలుసుకొని వారి ఇంటికి వెళ్లి, పరామర్శించారు. మరియు రామగుండం మున్సిపల్, కార్పొరేషన్,7వ డివిజన్ ఎస్సీ, సెల్ అధ్యక్షులు తీట్ల కిష్టయ్య,అనారోగ్యాంగా వున్నాడాని తెలుసుకొని వారిఇంటికి, వెళ్లి పరామర్శించి ఆరోగ్యాంగా ఉండడానికి పలు సూచనలుతెలియ జేశారు. ఆడివిజన్, నాయకుడు కంకణాల రాజు,ఉన్నారు.

## చనిపోయిన హెూం గార్డ్స్, కుటుంబ సభ్యులకు ఆర్థిక చేయూత,,



**గోదావరిఖని, వెలుతురు, నవంబర్. 7**
రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధిలో విధులు నిర్వహిస్తూ ఆరోగ్య సమస్యలతో చనిపోయిన హెూం గార్డ్స్,బి.శ్యామ్ కుమార్ –921, బి.వెంకటేశం –116,కె. నగేష్ –207,ఎం. ఏ ఫెరోజ్ ఖాన్ –667 లకుతెలంగాణ రాష్ట్ర హెూంగార్డ్స్,సంక్షేమ నిధినుండి ఒక్కొక్కరికి 15 వేల రూపాయలచొప్పున మంజూరైనచెక్ లను రామగుండం పోలీస్ కమిషనర్ సీఎం శ్రీనివాస్,ఐపిఎస్., ఐజి, వారి కార్యాలయంలో హెూంగార్డ్స్, కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అడిషనల్,డీసీపీ అడ్మిన్, రాజు, ఏ ఆర్ ఏ సి పి ప్రతాప్, హెూంగార్డ్స్,ఆర్ ఐ మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.

## రామగుండం నియోజవర్గంలో కక్ష పూరిత రాజకీయాలు జరుగుతున్నాయి

### టిఆర్ఎస్ నేత తోట వేణు

**గోదావరిఖని, వెలుతురు, నవంబర్ 7:**
రామగుండం నియోజకవర్గంలో కక్షాపూరిత రాజకీయాలు జరుగుతున్నాయని బి ఆర్ ఎస్, నాయకులు తోట వేణు ఆరోపించారు. ఈ మేరకు ఆయన గురువారం, మీడియాతో మాట్లాడుతూ రామగుండం కార్పొరేషన్ పరిధిలో 45వేల ఇళ్లలో42వేల ఇళ్లు, యు ఎస్ జి, అనాథరైజ్డ్ కన్స్టక్షన్స్ ఉన్నాయని వాటన్నింటికీ యుఎస్ జి, ఫెనాల్టి,వేస్తుందని తెలిపారు. ఇప్పుడు ఉన్న ఇన్చార్జి, కమీషనర్,జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్,1270 రోజుల క్రితం నోటీసులు ఇచ్చిన వాటికి అపరాధం జరిగిందని ఆగమేఘాలమీద కూల్చే చర్యలకు పూనుకుందని అన్నారు. ఇప్పుడు కొత్తగా నోటీసులు ఇస్తున్నారు. చౌరస్తా నడిబొడ్డులోఎవ్వరి పర్మిషన్ లేకుండా ఆరుశెట్టర్లు నిర్మించినా పట్టించుకోరు. చట్ట ప్రకారం నడుచుకోకుండా తనఇష్టంవచ్చినట్లు నడచుకుంటూ పోతూ కోర్టు అధీనంలో ఉన్నవాటిలో బజాప్తుగా ఆరు షట్టర్లు, వేశారని వాటిని మున్సిపల్, సింగరేణి ఎందుకు అడగడం లేదని ప్రశ్నించారు..

# కబ్జాకు గురైన సింగరేణి స్థలాలను విడిపించి, పేదలకు పంచడమే ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ లక్ష్యం

అభివృద్ధిని ఓర్వలేకనే, ఇష్టానుసారం మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్.

కాంగ్రెస్ కార్పొరేటర్లు బొంతల రాజేష్, మంకాలి స్వామి,



**గోదావరిఖని, వెలుతురు, నవంబర్ 7:**
కబ్జాకు గురైన సింగరేణి స్థలాలను విడిపించి,పేదలకు పంచడమే రామగుండంఎమ్మెల్యే రాజ్ ఠాకూర్, లక్ష్యమని కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్లు బొంతల రాజేష్,మహంకాళి స్వామి,తెలిపారు. గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో గురువారం, ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడుతూ జిల్లా కలెక్టర్,ఆదేశాల మేరకు నలా పైకట్టిన నిర్మాణాలను తొలగిస్తున్న క్రమంలో సిరి ఫంక్షన్ హాల్ కట్టడాలను తొలగిస్తే దానిని ఎమ్మెల్యే పైకి నెడుతూ బావా, బామ్మర్దులు కొత్త నాటకానికితెరలేపు తున్నారని ఆరోపించారు. ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ఎక్కడా పేదవాడి ఇళ్లను కూల్చడంలేదని అన్నారు. సింగరేణి క్వాటర్లను కూల్చడం మూలంగా తమ వ్యాపారాలను నష్ట పోయినవారికి షాపింగ్ కాంప్లెక్స్ లో అవకాశం కల్పించడ జరిగిందని తెలిపారు. రామగుండం నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే నంబర్ వన్,గానిలబెట్టాలని అభివృద్ధిలోముందుకు సాగుతుంటే మాజీ ఎమ్మెల్యే చందర్, కార్పొరేటర్ పెంట రాజేష్,ఇద్దరూ కబ్జా చేసిన ఫంక్షన్ హాల్ నుండి ప్రజల దృష్టిని మరల్చడానికి డ్రామాలు ఆడుతున్నారని అన్నారు. రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్, పై కాంగ్రెస్ నాయకులు తీవ్రంగా వ్యతిరేకించారు. సింగరేణి స్థలాలను కబ్జా చేసి ఫంక్షన్ హాల్ నిర్మించుకొని కోట్ల రూపాయలు దండుకున్నారని వారు ఆరోపించారు, 70సంవత్సరాలక్రితం కట్టిన క్వాటర్లను కూల్చి నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దాలన్నఉద్దేశ్యంతో షాపింగ్,కాంప్లెక్స్ నిర్మాణం చేపట్టాలని ఎమ్మెల్యే చూస్తున్నారని తెలిపారు. కేసీఆర్ గిఫ్ట్ అనిచెప్పి మాజీ ఎమ్మెల్యే నిర్మించుకున్న ఇంటిని ఆర్ ఎఫ్ సి ఎల్,బాధితులకు అప్పగించాలని డిమాండ్ చేశారు. సింగరేణి లాండ్స్ ను ఆక్రమించుకున్న వారిని వదిలిపెట్టేది లేదని స్థలాలను లాక్కొని పేదలకు పంచడంజరుగు తుందని హెచ్చరించారు. రామగుండం నియోజకవర్గంపై అవగాహన లేని పుట్ట మధు ఇష్టం వచ్చినరీతిలో మాట్లాడడం మానుకోవాలని హితవుపలికారు. గోదావరిఖని పట్టణం తొందరలోనే సుందర నగరంగా మారనుందని, మరో20 సంవత్సరాల పాటు రామగుండం నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే ఉంటారని వెల్లడించారు. ఈ విలేఖరుల సమావేశంలోకాంగ్రెస్ పార్టీ గోదావరిఖని పట్టణఅధ్యక్షులు తిప్పారవు శ్రీనివాస్,కార్పొరేటర్ ముస్తఫా, నాయకులు గట్ల రమేష్, పెద్దెల్లి ప్రకాష్,శ్రీనివాస్ రెడ్డి,నాయిని ఓదెలు,శంకర్,కళ్యాణి సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

# విపత్కర పరిస్థితుల్లో ధైర్యంగా ఉండాలి

వైద్య కళాశాలలో నిర్వహించిన వైట్ కోట్ సేర్మనీలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష,,




**గోదావరిఖని, వెలుతురు, నవంబర్ –07:**
వైద్యవృత్తిని ఎంచుకున్న విద్యార్థులు ఎటువంటి విపత్కర పరిస్థితిలోనైనా ధైర్యంగా ఉండాలని జిల్లా కలెక్టర్ కోయశ్రీ హర్ష, అన్నారు. గురువారం రామగుండంలోని సింగరేణి వైద్యకళాశాలలో నిర్వహించిన వైట్ కోట్ సేర్మనీలోజిల్లా కలెక్టర్ కోయశ్రీ హర్ష పాల్గొన్నారు. ఈ సందర్భంగాజిల్లా కలెక్టర్,మాట్లాడుతూ, వైద్యులుగా ప్రజలకు మెరుగైన సేవలు అందించేదిశగా నిర్దేశించుకున్న లక్ష్యాలను వైట్ కోట్ సేర్మనీగుర్తుచేస్తుందని కలెక్టర్ తెలిపారు. గత 2.5 సంవత్సరాలుగా మీరుచేసిన కృషి ఫలితంగా ఈ వైట్ కోట్, సర్మనీ లో పాల్గొంటున్నారని, ఇక్కడ విద్యార్థులు వివిధప్రాంతాలు, సామాజిక ఆర్థిక పరిస్థితులనుంచి వచ్చినవారు ఉన్నారని,ప్రతి ఒక్కరికి ప్రత్యేకమైన కృషి ఉందని అన్నారు. సింగరేణిఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ గత 3సంవత్సరాలుగా ఉన్నతమైన సేవలు అందిస్తుందని, విద్యార్థులకు మెరుగైన సేవలుఅందిస్తూ రాష్ట్రంలోనే అత్యుత్తమవైద్య కళాశాలగా తీర్చిదిద్దే దిశగా,కృషిచేస్తున్నారని,అన్నారు.రాబోయే4,5 సంవత్సరాలు మీ జీవితంలో, చాలా కీలకం,కాబోతుందని, అనేకసార్లు నిరుత్సాహపడే పరిస్థితులు రావచ్చుని,ఒత్తిడి పెరగవచ్చుని, ఎటువంట పరిస్థితుల్లోనూ నమ్మకం ఆత్మవిశ్వాసం కోల్పోవద్దని, గతరెండున్నర సంవత్సరాలుగా చూపించిన ధైర్యం భవిష్యత్తులోనూ కొనసాగించాలని కలెక్టర్,తెలిపారు. సింగరేణి, వైద్య కళాశాల,నుంచి మొదటి,బ్యాచ్ గా వచ్చే150మంది వైద్యులుప్రపంచంలోనే నలుమూలల్లోఎక్కడ ఉన్న ప్రజలకు ఉత్తమమైన సేవలు అందిస్తూకళాశాలకు గర్వకారణంగా ఉంటారని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలోవైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ హిమబిందు సింగ్,సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

# కల్వర్టు నిర్మాణం పనులు నాణ్యతతో త్వరితగతిన పూర్తి చేయాలి

నగర మేయర్ బంగి అనిల్ కుమార్,



**గోదావరిఖని, వెలుతురు, నవంబర్. 7**
కల్వర్ట్ నిర్మాణ పనులు నాణ్యతతో చేపట్టి త్వరితగతిన పూర్తి చేయాలని రామగుండం నగర మేయర్ బంగి అనిల్ కుమార్ కాంట్రాక్టర్ ను ఆదేశించారు. రామగుండంనగర పాలక సంస్థ30 వ డివిజన్, మల్లిఖార్జున నగర్లో నిర్మాణంలో ఉన్న కల్వర్ట్ పనులను గురువారం ఆయన పరిశీలించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక ప్రజల సౌకర్యార్థం పట్టణ ప్రగతి నిధులతోరూ12.00 లక్షలవ్యయంతో ఈ కల్వర్ట్ నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. కల్వర్ట్ నిర్మాణం పూర్తి చేసి సాధ్యమైనంత త్వరగా ప్రజలకు ఉపయోగంలోకి తీసుకువస్తామని అన్నారు. ఆనంతరం జిల్లా సంక్షేమ శాఖ ఆద్వర్యంలో సింగరేణి ఆర్ జి వన్ కమ్యూనిటి హాల్ లో దివ్యాంగులకు ఉపకరణాలు పంపిణీకి అర్హులను ఎంపిక చేయడానికి నిర్వహిస్తున్నశిబిరాన్ని మేయర్, సందర్శించారు. అర్హులైన,శారీరక వికలాంగులకు బ్యాటరీ ఆపరేటెడ్ ట్రై సైకిళ్లను త్వరలో శాసన సభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్, చేతుల మీదుగా పంపిణీచేయడం జరుగుతుందని అన్నారు.కేంద్ర ప్రభుత్వం సహకారంతో అర్హులైన వారందరికీ పరిమితి లేకుండా ఉపకరణాలు పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు.అర్హులైన వారు సంక్షేమశాఖకు వెంటనే ధరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో జిల్లా సంక్షేమాధికారి వేణు గోపాల్ రావు, వికలాంగుల సంక్షేమ శాఖ సూపరింటెండెంట్ కొట్టె రాజయ్య,ఐ సి డి ఎస్ సిడిపిఓ, అలేఖ్య, వికలాంగుల సమాఖ్య ప్రతినిధులు సంతోష, వెంకటేశ్వర్లు, పాల్గొన్నారు.

# పవన్ కళ్యాణ్‌తో హోంమంత్రి అనిత భేటీ

తాజా రాజకీయాలతో పాటు..శాంతిభద్రతలపైన చర్చ

నేరాల అదుపులో ప్రత్యేక దృష్టి సారించాలని పవన్ సూచన

**అమరావతి, నవంబర్7 వెలుతురు:**



హోంమంత్రిపై పవన్ కళ్యాణ్ చేసిన వ్యాఖ్యల అనంతరం ఏపీ రాజకీయాలు వేడెక్కిన క్రమంలో హోంమంత్రి అనిత డిప్యూటి సిఎం పవన్ కళ్యాణత్‌తో భేటీ అయ్యారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, హోంమంత్రి అనిత మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఫేక్ పోస్టులపై ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలపై చర్చించారు. గత కొన్ని రోజులుగా రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలు, హోం శాఖ తీసుకుంటున్న చర్యలను పవన్ కళ్యాణ్‌కు అనిత వివరించారు. చిన్నారులు, మహిళలపై జరుగుతున్న నేరాలపై ప్రత్యేక దృష్టి సారించాలని, ఆడబిడ్డలకు అన్యాయం చేసిన వారిని చట్టప్రకారం కఠినంగా శిక్షించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించినట్లు అనిత తెలిపారు. జన సంక్షేమం, శ్రేయస్సు కోసం ప్రతిక్షణం శ్రమించే ప్రజా ప్రభుత్వం మన కూటమి ప్రభుత్వమని నేతలు చర్చించుకున్నారు. తానూ ఫేక్ పోస్టు బాధితురాలినంటూ అంటూ అనిత పవన్ కళ్యాణ్‌తో అన్నారు. తన కూతురు కన్నీరు చూసే తాను ఇటీవల కొన్ని వ్యాఖ్యలు చేశానని పవన్ వెల్లడించారు. ఈ క్రమంలో హోం మంత్రి అనిత ఆసక్తికర పోస్ట్ చేశారు. రాష్ట్ర సచివాలయంలో గురువారం డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కళ్యాణ్ తో మార్యదపూర్వకంగా సమావేశమైనట్లు పేర్కొన్నారు. గత కొన్ని రోజులుగా రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలు, హోంశాఖ తీసుకుంటున్న చర్యలను ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. చిన్నారులు, మహిళలపై జరుగుతున్న నేరాల విషయంలో ప్రత్యేకంగా దృష్టి సారించాలని, ఆడబిడ్డలకు అన్యాయం చేసిన వారిని చట్టప్రకారం కఠినంగా శిక్షించేలా గట్టి చర్యలు తీసుకోవాలని పవన్ కళ్యాణ్ సూచించారన్నారు. జన సంక్షేమం, శ్రేయస్సు కోసం ప్రతిక్షణం పరిశ్రమించే ప్రజా ప్రభుత్వం తమ కూటమి ప్రభుత్వం అంటూ అనిత పేర్కొన్నారు. ఇటీవల పిఠాపురం పర్యటనలో రాష్ట్రంలో జరుగుతున్న హత్యలు, అత్యాచారాలపై డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ క్రమంలో హోం మంత్రి బాధ్యత వహించాలని.. మరింత కఠినంగా వ్యవహరించాలంటూ పవన్ కళ్యాణ్ సూచించారు. అయితే.. ఈ వ్యాఖ్యలపై స్పందించిన హోంమంత్రి అనిత.. దీనిని తాను పాజిటివ్‌గా తీసుకుంటున్నానని చెప్పారు.. హోంమంత్రిగా తాను ఫెయిల్ అని పవన్ ఎక్కడా అనలేదని.. పవన్ వ్యాఖ్యలను వక్రీకరిస్తున్నారంటూ ఫైర్ అయ్యారు. ఈ క్రమంలోనే.. పవన్ కళ్యాణ్ ఢిల్లీ పర్యటనకు వెళ్లడం.. ఆ తర్వాత కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో భేటీ అవ్వడం.. వెనువెంటనే.. ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు, హోంమంత్రి అనిత సమావేశం అవ్వడం ఏపీ రాజకీయాల్లో హాట్ టాపిక్ గా మారింది.

## విద్యార్థుల అస్వస్థతపై నిర్లక్ష్యం

గిరిజన సంక్షేమాధికారిపై వేటు

**మంచిర్యాల,నవంబర్7( వెలుతురు):**
మంచిర్యాల జిల్లా గిరిజన సంక్షేమ అధికారి ఎం గంగారాంపై సస్పెన్షన్ వేటు పడింది. విధులను నిర్లక్ష్యం చేసినందుకుగాను ఆయనను సస్పెండ్ చేస్తూ కలెక్టర్ కుమార్ దీపక్ ఉత్తర్వులు జారీ చేశారు. మంచిర్యాల పట్టణంలోని సాయికుంట గిరిజన ఆశ్రమ పాఠశాలలో 12 మంది విద్యార్థినులు బుధవారం ఉదయం అల్పాహారం తిన్న తర్వాత అస్వస్థతకు గురయ్యారు. ఈ విషయాన్ని జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురాలేదు. ఈ అంశం రాష్ట్ర అధికార యంత్రాంగానికి తెలిసి వివరణ కోరగా వారిని తప్పుదోవ పట్టించేలా సమాచారం అందించారు. విషయం తెలిసిన వెంటనే అస్వస్థతకు గురైన 12 మంది విద్యార్థినులను ప్రభుత్వ దవాఖానలో చేర్పించి మెరుగైన వైద్యం అందించారు. వారంతా ప్రస్తుతం సురక్షితంగానే ఉన్నారని కలెక్టర్ పేర్కొన్నారు.

## నేరాల నియంత్రణలో భాగంగా గంగానగర్‌లో తనిఖీలుతనిఖీలు నిర్వహించిన పోలీసులు



**గోదావరిఖని, వెలుతురు, అక్టోబర్ .7**
గోదావరిఖని పట్టణంలోనీ గంగానగర్ నందు నేరాల నియంత్రణలో భాగంగా గురువారం, కార్డెన్ అండ్ సెర్చ్ నిర్వహించడం జరిగిందని, గోదావరిఖని వన్ టౌన్ సిఐ, ఇంద్రసేనారెడ్డి తెలిపారు.గంగానగర్లో గల ప్రతి ఒక్క ఇంటిని తనిఖీ చేయుచు వారి యొక్క వివరాలు తెలుసుకొని వారిని విచారించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో 11 1మోటారు సైకిళ్ళు స్వాధీనంచేసుకొని వాటికిసంబంధించిన యజమానుల వివరాలు తెలుసుకొని అప్పగించడం జరిగింది. మూడు మోటార్ సైకిళ్ళ యొక్కలైఫ్ టాక్స్ అయిపోవడంతో వాటినిపోలీస్ స్టేషన్‌కు, తీసుకొని వచ్చి జరిమానా విధించడం జరిగింది. గంగానగర్ ప్రజలకు సైబర్,నేరాల గురించి వివరించడం జరిగింది.సైబర్ నేరగాళ్లు సామాన్య పౌరులను లక్ష్యంగా చేసుకొనిసాంకేతిక పరిజ్ఞానంతో కాజేయుచున్నారు. కావున ప్రజలుగుర్తు తెలియని వ్యక్తుల ఫోన్ లకుసమాధానం ఇవ్వొద్దు అని తెలియ చేయడం జరిగిందని తెలిపారు. గంగానగర్ నందు ఎవరైనా అనుమానితులు కనపడినచో వెంటనే పోలీసు వారికి తెలియజేయాలని చెప్పడం జరిగిందని, ఇట్టి కార్యక్రమం కు సహకరించిన గంగానగర్ కాలనీ ప్రజలకు గోదావరిఖని వన్ టౌన్,పోలీస్ వారి తరఫున కృతజ్ఞతలు తెలియజేశారు.

## గ్యారీ సెల్ఫ్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మక్కన్ సింగ్ సతీమణి మానాలి ఠాగూర్,




**గోదావరిఖని, వెలుతురు,నవంబర్ 7:**
విఠల్ నగర్, గ్యారీషరీఫ్, వేడుకల్లో రామగుండం నియోజకవర్గ ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, సతీమణి, మనాలి ఠాకూర్, పాల్గొన్నారు. ఈ పండగముఖ్య ఉద్దేశ్యంఆహారాన్ని ఇవ్వడం కాబట్టి ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతీ ఒక్కరికీ స్వయంగా భోజనం వడ్డించారు, ఈ జండా పండుగలో పాల్గొని ఆ అల్లాహ్ ఆశీర్వాదం మీకు ఎల్లప్పుడూ ఉండాలని అన్నారు. మనాలి ఠాకూర్, అబ్దుల్ ఖాదిర్ జిలానీ తన జీవితకాలంలో ప్రతి చాంద్రమానంలో 11వ తేదీనతన విద్యార్థులకు ఆహారాన్ని పంపిణీ చేసేవారు.రసూల్ అల్లాహ్,సల్లల్లాహు అలైహివసల్లంకు ఇసాలేసవాబ్‌ను అందజేసేవారు. కాబట్టి అతని విసల్ తరువాత, అతని విద్యార్థులు షేక్ యొక్కఈసంప్రదాయాన్ని కొనసాగించారు. వారుఈ రోజునప్రవక్తతోపాటు షేక్,జిలానీకి ఇసాలే సవాబ్‌ను అందించడం ప్రారంభించారు. హజ్రత్ అబ్దుల్, ఖాదిర్ గిలానీ జ్ఞాపకార్థం ఈ వేడుకలు జరుపుకుంటారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు,కాంగ్రెస్ పార్టీనాయకులు పాల్గొన్నారు.

## వైసీపీ నేతలకు ఏపీ సీఎం చంద్రబాబు స్ట్రాంగ్ వార్నింగ్

సోషల్ మీడియాలో అడ్డు అదుపు లేకుండా పోతుందని ఆవేదన

ఆడపిల్లల విషయాలపై తప్పుడు ప్రచారాలు చేస్తే ఊరుకోను

**అమరావతి, నవంబర్ 7 వెలుతురు:**



ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు వైసీపీ శ్రేణులకు స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. సోషల్ మీడియా ద్వారా అడ్డు, అదుపులేకుండా ఆడపిల్లల వ్యక్తిగత విషయాలపై విష ప్రచారం చేస్తున్న వారిని ఎట్టి పరిస్థితుల్లో వదలిపెట్టేది లేదని హెచ్చరించారు. సోమవారం గుంటూరు జిల్లా తాళ్లాయపాలెంలో పలు విద్యుత్ ప్రాజెక్టుల ప్రారంభం, శంకుస్థాపనల్లో చంద్రబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన బహిరంగ సభల్లో ఆయన మాట్లాడారు. ఏపీలో సోషల్ మీడియాకు అడ్డుఅదుపులేకుండా పోయిందని , మధమెక్కి విచ్చలవిడిగా వ్యవహరిస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్, హెూంమంత్రి అనిత, ఎమ్మెల్యేలు , రాష్ట్రంలోని మహిళలపై సోషల్ మీడియా ద్వారా పోస్టింగులు పెట్టడాన్ని తీవ్రంగా పరిగణనలోకి తీసుకుంటున్నామని పేర్కొన్నారు. దేశంలో ఉన్న చట్టాలపై అవగాహన పెంచుకుని చట్టాలను పకడ్బందీగా తయారు చేసి, ప్రజాస్వామ్య పద్ధతిలో చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. ఏ రాజకీయ పార్టీ అయినా హుందాతనంతో ఉండాలని , గౌరవంగా రాజకీయాలు చేయాలని సూచించారు. దానికి భిన్నంగా వైసీపీ శ్రేణులు ఆడపిల్లల జోలికి వస్తే వదలిపెట్టబోమని హెచ్చరించారు. ఎక్కడ వాతా పెట్టాల్లో అక్కడ పెడితేనే దారిలోకి వస్తారని అన్నారు. నేరస్థులు రాజకీయ ముసుగులో ఘోరాలు, నేరాలు చేస్తూ నేడు వారే ప్రజాస్వామ్యమంటూ గగ్గోలు పెడుతుండడం అన్యాయమని పేర్కొన్నారు. కరుడు గట్టిన నేరస్థుడు అధికారంలో ఉంటే ఎలాంటి ఘోరాలు జరుగుతాయో ఆలోచించుకోవాలని సూచించారు. రాజకీయాల్లో నాతో ఆటలాడుకుంటే వారిని వదలి పెట్టే ప్రసక్తే లేదని అన్నారు.

# వాతావరణంలో ఎలాంటి మార్పు రాలేదు

**ఇంకా దిగజారుతున్న గాలిలో నాణ్యత**

**పంట వ్యర్థాలను తగలబెడితే రెట్టింపు జరిమానాలు**



**న్యూఢిల్లీ, నవంబర్ 7 ( వెలుతురు) :**

దేశ రాజధాని ఢిల్లీలో వాయు కాలుష్యం రోజురోజుకూ తీవ్రమవుతోంది. గత కొన్ని రోజులుగా ఢిల్లీ ఎన్సీఆర్ ప్రాంతంలో గాలి నాణ్యత చాలా పేలవమైన స్థాయిలో నమోదవుతోంది. ఏక్యూఐ లెవల్స్ రాజధాని ప్రాంతంలో 400కుపైనే నమోదవుతోంది. పొరుగు రాష్ట్రాలైన పంజాబ్, హర్యానాల్లో రైతులు తమ పంట వ్యర్థాలను తగలబెడుతుండటంతో రాజధాని ప్రాంతంలో ఈ పరిస్థితి తలెత్తుతోంది. కాలుష్య నియంత్రణకు పాలకులు ఎన్ని చర్యలు చేపట్టినా ఫలితం ఉండటం లేదు. రోజురోజుకూ గాలి నాణ్యత క్షీణిస్తోంది. ఈ నేపథ్యంలో కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. పంట వ్యర్థాలను దహనం చేసే రైతులకు రెట్టింపు జరిమానా విధించేలా నిబంధనలను సవరించింది. రూ.30 వేల వరకూ జరిమానాను పెంచింది. ఈ నిబంధనలు తక్షణమే అమల్లోకి వస్తాయని తెలిపింది. కేంద్ర నిబంధనల ప్రకారం.. రెండు ఎకరాల్లోపు భూమి ఉన్న రైతులకు రూ.5 వేల జరిమానా విధించనున్నారు. రెండు నుంచి ఐదు ఎకరాల మధ్య ఉన్న వారికి రూ.10 వేలు, ఐదెకరాల కంటే ఎక్కువ భూమి ఉన్న రైతులకు రూ.30 వేలు జరిమానా విధించనున్నారు. కాగా, కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి ప్రకారం.. ఉదయం 9 గంటలకు ఢిల్లీలో గాలి నాణ్యత 367గా నమోదైంది. ఆనంద్ విహార్, జహంగీర్‌పురి, అశోక్ విహార్, బావన, ముంద్కల్, రోహిని, సోనియా విహార్, వివేక్ విహార్, వాజీపూర్.. ఈ తొమ్మిది ప్రాంతాల్లో గాలి నాణ్యత తీవ్రమైన కేటగిరీలో ఉందని కాలుష్య నియంత్రణ మండలి తెలిపింది. మరోవైపు కాలుష్యం కారణంగా ఢిల్లీ వాసులు తీవ్ర ఇబ్బందులుపడుతున్నారు. ఓ వైపు వాయు కాలుష్యంతో ఊపిరితీసుకోవడం ఇబ్బందికరంగా మారగా.. మరో వైపు నీటి కాలుష్యంతోనూ సతమతమవుతున్నారు. యయునా నదిలో కాలుష్య స్థాయి విపరీతంగా ఉన్నది.

# సెంట్రల్ ఇంటెలిజెన్స్ ఏజెన్సీ చీఫ్‌గా కశ్యప్ పటేల్

**కీలక పదవి అప్పగించేందుకు ట్రంప్ ప్రయత్నాలు**



**న్యూఢిల్లీ, నవంబర్ 7 ( వెలుతురు) :**

సెంట్రల్ ఇంటెలిజెన్స్ ఏజెన్సీ చీఫ్‌గా కశ్యప్ పటేల్‌కు అవకాశం దక్కనున్నది. అమెరికా కొత్త అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్.. భారతీయ సంతతికి వ్యక్తికి ఆ కీలక పదవిని అప్పగించే ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. ట్రంప్ కోసం ఏపని అయినా చేసేందుకు కశ్యప్ సిద్ధంగా ఉన్నారు. అయితే కశ్యప్ పటేల్‌కు గుజరాతీ మూలాలు ఉన్నాయి. ఈస్ట్ ఆఫ్రికాలో ఆయన పేరెంట్స్ పెరిగారు. 1970 దశకంలో ఆయన తండ్రి ఉగాండా నుంచి వలస వచ్చారు. 1980లో న్యూయార్క్ గార్డెన్ సిటీలో ఆయన జన్మించారు. హిందువుగా ఆయన పెరిగారు. వర్ణ వివక్షకు వ్యతిరేకంగా ఆయన పోరాడారు. రిచ్‌మండ్ యూనివర్సిటీలో ఆయన గ్రాడ్యుయేషన్ పూర్తి చేశారు. న్యూయార్క్‌లో లా డిగ్రీ చదివారు. యూకేలోని యూనివర్సిటీ కాలేజీ లండన్ ఫాకల్టీ ఆఫ్ లాస్ నుంచి ఇంటర్నేషనల్ లా సర్టిఫికేట్ పొందారు. రక్షణశాఖ మాజీ కార్యదర్శి క్రిస్టోఫర్ మిల్లర్ వద్ద పనిచేశారు. నేషనల్ సెక్యూర్టీ కౌన్సిల్‌లో కౌంటర్ టెర్రరిజం సీనియర్ డైరెక్టర్‌గా చేశారు. గతంలో డోనాల్డ్ ట్రంప్ ప్రభుత్వ సమయంలో.. ఐసిస్, అల్‌ఖయిదా కీలక నేతల హత్యలకు మిషన్ నడిపించారు. హౌజ్ కమిటీకి చెందిన ఇంటెలిజెన్స్‌కు నేషనల్ సెక్యూర్టీ అడ్వైజర్‌గా చేశారు. 2016 ఎన్నికల్లో రష్యా ప్రమేయంపై విచారణాధికారిగా చేశారు. లాయర్‌గా అనేక కేసుల్ని వాదించారు. హత్యలు, నార్కో ట్రాఫికింగ్, ఆర్థిక నేరాల గురించి ఫెడరల్ కోర్టుల్లో వాదించారు. 2019లో ట్రంప్ టీంలో కశ్యప్ పటేల్ చేరినట్లు ఓ రిపోర్టు ద్వారా తేలింది. గత పాలన సమయంలో సీఏఐ డిప్యూటీ డైరెక్టర్‌గా కశ్యప్ పటేల్‌ను నియమించాలని ట్రంప్ ప్లాన్ వేసినట్లు తెలిసింది.

# ఏసీబీకి చిక్కిన మహబూబ్‌నగర్ డీఈవో

**రూ. 50 వేలు లంచం తీసుకుంటు రెడ్‌హ్యాండెండ్‌గా పట్టుబడ్డ రవీందర్**

**మహబూబ్‌నగర్,నవంబర్ 7( వెలుతురు):**



ఓ ఉపాధ్యాయుడి నుంచి లంచం తీసుకుంటూ మహబూబ్‌నగర్ డీఈవో రవీందర్ గురువారం ఏసీబీకి పట్టుబడ్డాడు. వివరాల్లోకి వెళ్తే.. ఉపాధ్యాయుడికి దక్కాల్సిన సీనియారిటీ దక్కకపోవడంతో తనకు న్యాయం చేయాలని పలుమార్లు డీఈఓకు విజ్ఞప్తి చేశాడు. డీఈవో రూ.50,000 లంచం డిమాండ్ చేశాడు. దీంతో సదరు ఉపాధ్యాయుడు ఏసీబీ డీఎస్పీ కృష్ణ గౌడ్‌ను ఆశ్రయించాడు. ఏసీబీ అధికారుల సూచన మేరకు గురువారం ఉదయం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని శ్రీనివాస కాలనీలో ఉన్న డీఈవో ఇంటికి వెళ్లి 50 వేల రూపాయలు ఇస్తుండగా డీఎస్పీ కృష్ణ గౌడ్ బృందం డీఈఓను అదుపులోకి తీసుకున్నారు. అనంతరం రూ.50 వేలు స్వాధీనం చేసుకొని విచారణ చేపట్టారు.

# మరో 'సర్దుపోటు'

**11,826కోట్ల ట్రూ అప్ వడ్డనకు డిస్కంల ప్రతిపాదన**

**19లోపు అభ్యంతరాలు తెలపాలన్న ఎపిఇఆర్‌సి**



**అమరావతినవంబర్ 7 ( వెలుతురు) :**

అధికారంలోకి ఏ పార్టీ వచ్చినా విద్యుత్ వినియోగ దారులపై భారం తప్పడం లేదు. ట్రూఅప్, సర్దుబాటు అంటూ వివిధ రకాల చార్జీల పేరుతో భారాలపై భారాలు మోపుతున్నాయి. చార్జీలు పెంచబోమంటు ఎన్నికల సమయంలో హామీలిచ్చి అందుకు భిన్నంగా ప్రజలపై భారాలు వేస్తున్నాయి. దీంతో అసలు విద్యుత్ యూనిట్ ధర కంటే వీటి ధర అధికంగా ఉంది. పెరిగిన బిల్లులు చూసుకుంటున్న వినియోగదారులు చెల్లించలేక లబోదిబోమం టున్నారు. తాజాగా 2023-24 సంబంధించిన రూ.11,826.42 కోట్లను ఫ్యూయల్ అండ్ పవర్ పర్చేజ్ కాస్ట్ అడ్జస్ట్‌మెంట్(ఎఫ్‌పిపిసిఎ) పేరుతో వసూలు చేసుకునేందుకు అనుమతి ఇవ్వాలని విద్యుత్ పంపిణీ సంస్థలు ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి(ఎపిఈఆర్‌సి)ని కోరాయి. డిస్కంలు పంపిన ప్రతిపాదనలపై ఈ నెల 19వ తేదిలోపు అభ్యంతరాలు, అభిప్రాయాలు, సూచనలు పంపాలని కమిషన్ కార్యదర్శి సోమవారం ప్రకటన విడుదల చేశారు. అయితే ప్రతిపాదించిన రూ.11,826 వేల కోట్లలో రూ.3700కోట్లను డిస్కంలు ఇప్పటికే వినియోగదారుల ముక్కు పిండి వసూలు చేశాయి. నెల నెల సర్దుబాటు పేరుతో ప్రతి నెల రూ.0.40లు 2023 మార్చి నుంచి 2024 ఏప్రిల్ వరకు వినియోగదారులపై భారం మోపింది. ఇంకా వసూలు చేయాల్సింది రూ.8,126కోట్లు ఉందని దీనికి కూడా అనుమతి ఇవ్వాలని పంపిణీ సంస్థలు ప్రతిపాదించాయి. ఇప్పటికే 2021-22 ట్రూఅప్ పేరుతో రూ. 3082.99కోట్లు కాకుండా 2023-24 సంవత్సరంలో సర్దుబాటు పేరుతో ప్రతి నెల రూ0.40ల చొప్పున రూ.3,700కోట్లు వసూలు చేశాయి. ఇవి కాకుండా 2022-23 సర్దుబాటు పేరుతో రూ.6,072కోట్లు వినియోగదారుల నుంచి వసూలు చేసుకోవాలని 10 రోజుల క్రితమే ఎపిఇఆర్‌సి ఉత్తర్వులు విడుదల చేసింది. ఇవి చాలదన్నట్లుగా ఇప్పుడు మళ్లీ మరో ఎనిమిది వేల కోట్ల రూపాయలు వసూలు చేసుకునేందుకు అనుమతి ఇవ్వాలని కోరాయి. ఏ నెలకు ఎంత భారం మోపాలనే ప్రతిపాదనలు కమిషన్ వెబ్‌సైట్‌లో ఉన్నాయి. మార్కెట్ నుంచి యూనిట్‌కు సరాసరి రూ.8లకు సుమారు 12వేల మిలియన్ యూనిట్లు(ఎంయు)కొనుగోలు చేశాయి. ఇదే సమయంలో ప్రభుత్వ ఆధ్వర్యంలో ఉన్న జెన్‌కో ప్లాంట్లలో సుమారు 7,500 ఎంయుల విద్యుత్ ఉత్పత్తిని నిలిపివేశాయి. డిస్కంల వారీగా ఇలా: ఆంధ్రప్రదేశ్ సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటేడ్ (ఎపిఎస్‌పిడిసిఎల్) రూ.3,968.67కోట్లను కమిషన్‌కు ప్రతిపాదించింది. ఇందులో రూ.1,148.89కోట్లు ఇప్పటికే ప్రతి నెల రూ.0.40ల చొప్పున వసూలు చేసింది. ఇంకా రూ.2,819.78కోట్లు వసూలు చేయాలని కోరింది. 7,433.746 మిలియన్ యూనిట్లను యూనిట్‌కు రూ.6.90ల చొప్పున రూ.5,358.75 కోట్లతో బయట మార్కెట్ నుంచి కొనుగోలు చేసింది. ఇందులో స్వల్ప కాలిక ఒప్పందాల పేరుతో 4,221.42 ఎంయులను సరాసరి రూ.8.31లకు కొనుగోలు చేశారు.అత్యధికంగా ఏప్రిల్‌లో రూ.9.69ల, సెప్టెంబర్‌లో రూ.9.66 చొప్పు కొనుగోలు చేశాయి. ఆంధ్రప్రదేశ్ మధ్య పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిట్(ఎపిసిపిడిసిఎల్) రూ.2,145. 69కోట్లు ప్రతిపాదించింది. ఇందులో రూ.625.74కోట్లు సర్దుబాటు కింద ప్రతి నెల వసూలు చేసింది. ఇంకా రూ.1,520.46 వసూలు చేసుకునేందుకు అనుమతి ఇవ్వాలని కోరింది. ఎపిఇపిడిసిఎల్ ఎంత భారం ప్రతిపాదించే అంశాలను పొందుపరచలేదు. బహిరంగ మార్కెట్ నుంచి 7,433.746 ఎంయులను రూ.5,300ల కోట్లతో కొనుగోలు చేసింది.

# తెలుగు రాష్ట్రాలకు పెరిగిన జీఎస్టీ ఆదాయం

**న్యూఢిల్లీ, నవంబర్ 7 ( వెలుతురు) :**

ఆంధ్రప్రదేశ్‌లో రూ.3,815 కోట్లు, తెలంగాణలో రూ.5,211 కోట్లు జీఎస్టీ వసూలు అయినట్లు కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ వెల్లడించింది.2024 అక్టోబర్ వరకు ఎస్‌జీఎస్‌టీ నిధులు ఆంధ్రప్రదేశ్‌కు రూ.19,171 కోట్లు ఇచ్చినట్లు, తెలంగాణకు రూ.25,306 కోట్లు ఇచ్చినట్లు తెలిపింది.అక్టోబర్- 2024 కు సంబంధించిన జీఎస్టీ వసూలు దేశవ్యాప్తంగా రూ.1,42,251 కోట్లు వసూలు అయ్యాయని, గతేడాది అక్టోబర్‌లో రూ.1,28,582 కోట్లు వసూలు అయ్యాయని కేంద్రం తెలిపింది. ఈ ఏడాది ఏకంగా 10.63 శాతం వసూళ్లు పెరిగాయని వెల్లడించింది.ఆంధ్రప్రదేశ్‌లో గతేడాది అక్టోబర్ రూ.3,493 కోట్లు వసూలు కాగా, ఈ ఏడాది అక్టోబర్‌లో రూ.3,815 కోట్లు పెరిగిందని, పెరుగుదల 12 శాతం నమోదు అయిందని కేంద్రం తెలిపింది. తెలంగాణలో గతేడాది అక్టోబర్‌లో రూ.4,868 కోట్లు వసూలు కాగా, ఈ ఏడాది అక్టోబర్‌లో రూ.5,211 కోట్లు వసూలు అయిందని, పెరుగుదల 7 శాతం నమోదు అయిందని పేర్కొంది.ఈ ఏడాదిలో అక్టోబర్ వరకు ఎస్‌జీఎస్‌టీ నిధులు ఆంధ్రప్రదేశ్‌కు రూ.19,171 కోట్లు ఇచ్చినట్లు, తెలంగాణకు రూ.25,306 కోట్లు ఇచ్చినట్లు పేర్కొంది. ఏపీకి గతేడాది అక్టోబర్ వరకు రూ.18,488 కోట్లు ఎస్‌జీఎస్‌టీ నిధులు ఇవ్వగా, ఈ ఏడాది నాలుగు శాతం నిధులు పెరిగాయి. తెలంగాణలకు గతేడాది అక్టోబర్ వరకు రూ.23,478 కోట్లు ఇవ్వగా, ఈ ఏడాది ఎనిమిది శాతం నిధులు పెరిగాయి.దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత



ప్రాంతాలకు ఈ ఏడాది అక్టోబర్ వరకు రూ.5,555,227 కోట్లు సీజీఎస్‌టీ నిధులను విడుదల చేసింది. గత ఏడాది అక్టోబర్ వరకు రూ.4,97,562 కోట్లను విడుదల చేసింది. అంటే గతేడాది కంటే, ఈ ఏడాది 12 శాతం సీజీఎస్‌టీ నిధులను విడుదల చేసింది.ఆంధ్రప్రదేశ్‌లో 2024 ఏప్రిల్ నుంచి అక్టోబర్ వరకు సెంట్రల్ పూల్ కింద 1,76,254 జీఎస్‌టీ ఖాతాల నుంచి సీజీఎస్‌టీ రూ. 3,478 కోట్లు, ఎస్‌జీఎస్‌టీ రూ. 4,449 కోట్లు, ఐజీఎస్‌టీ రూ.5,421 కోట్లు, సెస్ రూ.1,631 కోట్లు, మొత్తం రూ.14,980 కోట్లు వసూలు అయింది. స్టేట్ పూల్ కింద 2,44,326 జీఎస్‌టీ ఖాతాల నుంచి సీజీఎస్‌టీ రూ. 3,122 కోట్లు, ఎస్‌జీఎస్‌టీ రూ. 3,967 కోట్లు, ఐజీఎస్‌టీ రూ.4,165 కోట్లు, సెస్ రూ.124 కోట్లు, మొత్తం రూ.11,377 కోట్లు వసూలు అయింది.మొత్తం సెంట్రల్, స్టేట్ పూల్ కింద సీజీఎస్‌టీ రూ. 6,600 కోట్లు, ఎస్‌జీఎస్‌టీ రూ. 8,416 కోట్లు, ఐజీఎస్‌టీ రూ.9,586 కోట్లు, సెస్ రూ.1,755 కోట్లు, మొత్తం రూ.26,357 కోట్లు వసూలు అయింది. ఏపీలో సెంట్రల్ పూల్ కింద 3.5 శాతం, స్టేట్ పూల్ కింద 4.9 శాతం, మొత్తంగా 4.1 శాతంగా జీఎస్‌టీ వసూళ్లు పెరిగాయి.తెలంగాణలో 2024 ఏప్రిల్ నుంచి అక్టోబర్ వరకు సెంట్రల్ పూల్ కింద 2,23,832 జీఎస్‌టీ ఖాతాల నుంచి సీజీఎస్‌టీ రూ. 4,571 కోట్లు, ఎస్‌జీఎస్‌టీ రూ. 5,599 కోట్లు, ఐజీఎస్‌టీ రూ.4,896 కోట్లు, సెస్ రూ.2,662 కోట్లు, మొత్తం రూ.17,729 కోట్లు వసూలు అయింది. స్టేట్ పూల్ కింద 3,09,097 జీఎస్‌టీ ఖాతాల నుంచి సీజీఎస్‌టీ రూ. 5,051 కోట్లు, ఎస్‌జీఎస్‌టీ రూ. 6,490 కోట్లు, ఐజీఎస్‌టీ రూ.5,743 కోట్లు, సెస్ రూ.952 కోట్లు, మొత్తం రూ.18,195 కోట్లు వసూలు అయింది.మొత్తం సెంట్రల్, స్టేట్ పూల్ కింద సీజీఎస్‌టీ రూ. 9,581 కోట్లు, ఎస్‌జీఎస్‌టీ రూ.12,089 కోట్లు, ఐజీఎస్‌టీ రూ.10,639 కోట్లు, సెస్ రూ.3,615 కోట్లు, మొత్తం రూ.35,924 కోట్లు వసూలు అయింది. ఏపీలో సెంట్రల్ పూల్ కింద 7.3 శాతం, స్టేట్ పూల్ కింద 3.2 శాతం, మొత్తంగా 5.2 శాతంగా జీఎస్‌టీ వసూళ్లు పెరిగాయి

# ఇదిగో.. జమిలికి ప్రత్యామ్నాయం




**న్యూఢిల్లీ, నవంబర్ 7 ( వెలుతురు) :**

ప్రధాని మోదీ 2019 నుంచి పూర్తిస్థాయిలో దృష్టిపెట్టిన అంశమేదైనా ఉందంటే అది జమిలి మాత్రమేనని చెప్పవచ్చు. 2022లోనే జమిలి ఎన్నికల ప్రక్రియ ఆచరణలోకి రావాల్సి ఉన్నప్పటికీ, కరోనా కారణంగా అది వాయిదా పడింది. అంతేకాదు, ఆ సమయంలో సాహసం చేయడం మోదీకి ఇష్టం లేకపోవడంతోనే 2024 సార్వత్రిక ఎన్నికలు సాధారణంగా జరిగాయి. 2024 తర్వాత కార్యాచరణ మొదలుపెట్టడానికి వీలుగా ఎన్నికలకు ఒక ఏడాది ముందుగా ఆగమేఘాల మీద జమిలిపై కేంద్రం ఒక కమిటీని ఏర్పాటు చేసింది. ఎన్నికల్లో దాన్ని ఓ ప్రచారాంశంగా మార్చేసింది. ఒకవేళ సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీ భారీ మెజారిటీ సాధించి ఉంటే దాన్ని జమిలికి ప్రజామోదంగా ప్రచారం చేసుకునేవారు. అంతేకాదు, ఈ పాటికే ఆ బిల్లు ఉభయ సభల్లో ఆమోదం పొందేది. కానీ, మోదీ, బీజేపీ అనుకున్నది జరగలేదు. సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీకి గట్టి ఎదురుదెబ్బ తగలడంతో ఇంకోటర్మ్ వరకు ప్రధాని మోదీ.. జమిలి ఊసెత్తరని రాజకీయ పండితులు భావించారు. అసలు అది అసాధ్యమని, కేవలం ఎన్నికల స్టంటేనని కొంతమంది మేధావు లు గతంలో వాదించారు. గత పదేండ్లలో నినాదాలు, ఆశయాలు, లక్ష్యాల గురించి ప్రస్తావించిన మోదీ తర్వాతి కాలంలో వాటిని మర్చిపోవడమే దానికి కారణం. అయితే, అందుకు భిన్నంగా మళ్లీ జమిలి అంశాన్ని మోదీ సర్కార్ తెరపైకి తీసుకొచ్చింది. ఇప్పటికే అమల్లో ఉన్న ల్యాటరల్ ఎంట్రీ లాంటి పార్లమెంట్ ఆమోదం అవసరం లేని చిన్న అంశాన్ని కూడా మోదీ సర్కార్ వెనక్కి తీసుకున్నది. కానీ, మూడింట రెండొంతుల మెజారిటీ అవసరమైన జమిలి విషయంలో మాత్రం ప్రధాని వెనక్కి తగ్గకపోవడం ఇప్పుడు అందర్నీ ఆశ్చర్యపరుస్తున్నది. తన ప్రభుత్వ ప్రతిష్ఠను పణంగా పెట్టి మరీ మరోసారి ఆయన 'జమిలి'పై స్వారీ చేస్తున్నారు. అది కూడా సొంత మెజారిటీ లేని సమయంలో కావడం మరింత విస్మయం కలిగిస్తున్నది. ఈ విషయాన్ని మోదీ ఎంత ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నారో దీన్నిబట్టి అర్థం చేసుకోవచ్చు. జమిలి చుట్టూ అనేక వివాదాలున్నా యి. జమిలి వల్ల జాతీయ అంశాలు తెరపైకివచ్చి, స్థానిక అంశాలు వెనకతట్టు పట్టి.. ప్రాంతీయ పార్టీలకు, ఫెడరలిజానికి తీరని నష్టం జరుగుతుందనేది వాటిలో ఒక వాదన. స్థానిక సమస్యలు, ప్రాంతీయ అంశాలకే ప్రజలు అధిక ప్రాధాన్యమిస్తారని, అందువల్ల జాతీయ పార్టీల కంటే ప్రాంతీయ పార్టీలకే లాభం చేకూరుతుందనేది మరో వాదన. ఈ వాదనలు ఎంతసేపటికీ ఎవరికి లాభం, ఎవరికి నష్టం చుట్టూనే తిరుగుతున్నా యి. ఈ సంకుచిత పరిధిని దాటి ఆలోచించడానికి ఎవరూ సిద్ధంగా లేరు. చివరకు ప్రాంతీయ పార్టీలు కూడా. చర్చం తా ముఖ్యంగా మొదటి వాదన మీదనే నడుస్తున్నది. అయితే, ఎవరికి మోదం, ఎవరికి ఖేదం అనేది కాలమే సమాధానం చెప్తుంది. జమిలి వల్ల లాభాలున్నట్టే, నష్టాలూ ఉన్నాయనడంలో ఎలాంటి సంశయం లేదు. ఏదైనా రాష్ట్ర ప్రభుత్వం మధ్యలోనే కుప్పకూలితే పరిస్థితి ఏమిటన్నది ఇప్పటికీ ప్రశ్నార్థకమే. ఒకవేళ మధ్యంతర ఎన్నికలు జరిగి, మరో ప్రభుత్వం ఏర్పడితే దానికి రాజ్యాంగబద్ధంగా ఉండాల్సిన ఐదేండ్ల పదవీకాలం కాకుండా, కేంద్ర ప్రభుత్వ కాలవ్యవధిలో మిగిలిన సంవత్సరాలకు మాత్రమే కొత్త రాష్ట్ర ప్రభుత్వం మనుగడ సాగించాల్సి ఉంటుంది. ఇది రాజ్యాంగస్ఫూర్తికి విరు ద్ధం. ఎంతో కీలకమైన ఈ అంశం గురించి ఎవరూ మాట్లాడటం లేదు. అస్థిర ప్రభుత్వాల పోకడ, రాష్ట్రాల దీర్ఘకాలిక వ్యూహా లు, ప్రజాస్వామ్యానికి జరిగే నష్టం గురించి కూడా ఎవరూ చర్చించడం లేదు. తక్కువ కాలం పనిచేసే ప్రభుత్వాల వల్ల మేలు కంటే కీడే ఎక్కువ. పరిణతి లేని ప్రజాస్వామ్యంలో అడ్డూఅదుపు లేని అధికారం ఎంతటివారినైనా మత్తులో ముంచుతుంది. అదే సమయంలో నిరంతర ఎన్నికల కోడ్, వ్యయం, వనరుల పొదుపు గురించి కూడా ఆలోచించాల్సిందే. అయితే, వీటిని సమన్వయం చేసుకోవడమెలా అన్న చర్చ ఎక్కడా జరగడం లేదు. జమిలికి మేలైన ప్రత్యామ్నాయం ఉన్నది. పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో పనిచేస్తూనే, రాజ్యాంగ సవరణ కూడా అవసరం లేకుండా క్రమబద్ధంగా ఎన్నికలు నిర్వహించే అవకాశం ఉన్నది. అదెలాగంటే, రాజ్యాంగం ప్రకారం ఏదైనా చట్టసభలో ఒక స్థానం ఖాళీ అయితే విధిగా, గరిష్ఠంగా ఆరు నెలల్లోనే ఎన్నికలు నిర్వహించాలి. ఇది రాజ్యాంగం ఇచ్చిన వెసులుబాటు. కాబట్టి, ఎప్పుడు పడితే అప్పుడు ఎన్నికలు నిర్వహించకుండా, ఆరు నెలల కాల వ్యవధి మించకుండా సంవత్సరంలో రెండుసార్లు మాత్రమే ఎన్నికలు నిర్వహించుకోవచ్చు. అందుకు జనవరి-జూలై, లేదా ఫిబ్రవరి-ఆగస్టు, జూన్- డిసెంబర్ అత్యంత అనుకూలం. అయితే, దీనికి మేలైన ప్రత్యామ్నాయం ఉన్నది. పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో పనిచేస్తూనే, రాజ్యాంగ సవరణ కూడా అవసరం లేకుండా క్రమబద్ధంగా ఎన్నికలు నిర్వహించే అవకాశం ఉన్నది. అదెలాగంటే, రాజ్యాంగం ప్రకారం ఏదైనా చట్టసభలో ఒక స్థానం ఖాళీ అయితే విధిగా, గరిష్ఠంగా ఆరు నెలల్లోనే ఎన్నికలు నిర్వహించాలి. ఇది రాజ్యాంగం ఇచ్చిన వెసులుబాటు. కాబట్టి, ఎప్పుడు పడితే అప్పుడు ఎన్నికలు నిర్వహించకుండా, ఆరు నెలల కాల వ్యవధి మించకుండా సంవత్సరంలో రెండుసార్లు మాత్రమే ఎన్నికలు నిర్వహించుకోవచ్చు. అందుకు జనవరి-జూలై, లేదా ఫిబ్రవరి-ఆగస్టు, జూన్- డిసెంబర్ అత్యంత అనుకూలం. ఇందుకు అతి తక్కువ పండుగలున్న నెలలను ఎంచుకోవాలి. ఆయా నెలలో రెండు వరుస సెలవులు ఉన్న సమయాన్ని చూసుకోవాలి. ఉదాహరణకు జనవరిలో రెండవ ఆదివారం, జూలైలో రెండవ ఆదివారం నేషనల్ ఎలక్షన్ల డేస్‌గా ప్రకటించి, యావత్ దేశంలో అన్ని రకాల ఎన్నికలు ఆ రోజుల్లో మాత్రమే నిర్వహించేలా చూసుకోవాలి. దానికి మూడు వారాల ముందు దేశవ్యాప్తంగా ఎన్నికల నోటిఫికేషన్లు విడుదల చేయాలి. నామినేషన్ల అనంతరం 10 రోజుల పాటు ప్రచారానికి సమయమివ్వాలి. అనంతరం ఆ నెల రెండో శనివారం, ఆదివారం నాడు దేశవ్యాప్తంగా ఒకేసారి పోలింగ్ నిర్వహించాలి. ఒక వారం రోజులు రిజర్వ్‌గా గుర్తించి, నాలుగో ఆదివారం నాడు ఫలితాలు విడుదల చేయాలి. ఆ విధంగా చేసినట్టయితే 52 వారాలు నిరంతరంగా ఉండే ఎన్నికల రణగొణ ధ్వనిని దాదాపు ఏడాదిలో (3ం3) ఆరు వారాలకు తగ్గించవచ్చు. ప్రత్యేకంగా సెలవులు ప్రకటించాల్సిన అవసరమూ ఉండదు. తద్వారా పని దినాలను, ప్రభుత్వ వనరులను ఆదా చేయవచ్చు. ఎవరైనా సభ్యుడు మరణిస్తే అతని స్థానం తర్వాతి ఎన్నికల సైకిల్‌లో భర్తీ అవుతుంది. ఏదైనా రాష్ట్ర ప్రభుత్వం కూలిపోతే తర్వాతి సైకిల్‌లో ఎన్నికలు జరుగుతాయి. ఆరు నెలల్లోనే కొత్త ప్రభుత్వం ఏర్పడుతుంది. ఇందుకోసం రాజ్యాంగ సవరణలు చేయాల్సిన అవసరం కూడా ఉండదు. వనరుల దుర్వినియోగం, నిరంతర ఎన్నికల కోడ్‌ను నివారించడం, డబ్బు, సమయం ఆదా కోసం ఈ విధానం ఎంతగానో ఉపయోగపడుతుంది. ఒకవైపు బీజేపీ చెప్తున్న ఎన్నికల కోడ్, అధిక వ్యయం లాం టి అంశాలకు పరిష్కారాన్ని చూపుతూ, ఏ పార్టీకి లబ్ధి లేదా నష్టం చేయని ఈ విధానానికి ప్రాంతీయ పార్టీలు మద్దతు పలకాలి. దీన్ని ప్రజల ముందు చర్చకు పెట్టి ప్రజాస్వామ్యాన్ని రక్షించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది.

# రైతుల కష్టం దళారుల పాలు

**ఇందిరమ్మ రాజ్యంలో దోపిడీ రాజ్యమేలుతుంది**

**ఎక్స్ వేదికగా కేటీఆర్ విమర్శలు**

**హైదరాబాద్,నవంబర్ 7 ( వెలుతురు):**

రాష్ట్రంలో రైతుల రెక్కలకష్టం దర్జాగా దళారుల పాలవుతున్నదని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇందిరమ్మ రాజ్యంలో దోపిడీ రాజ్యమేలుతున్నదని మండిపడ్డారు. కాంగ్రెస్ ఆఫీసులో కనుగోలు కేంద్రం తప్ప రాష్ట్రంలో ఒక్క కొనుగోలు కేంద్రం పనిచేస్తలేదని విమర్శించారు. ఏ రైతుకు ముఖ్యమంత్రి మద్దతు లేదని, అందుకే వరికి, పత్తికి, దేనికీ మద్దతు ధర లేదని ఎక్స్ వేదికగా ఫైర్ అయ్యారు. సన్నాలకే బోనస్ అన్న సన్నాసుల మాట మార్కెట్ యార్డుల సాక్షిగా నీటిమూటే అయ్యిందని విమర్శించారు. మొన్న రైతుకు రుణమాఫీ చెయ్యలే, నిన్న రైతుకు పెట్టుబడి సాయం ఇయ్యలేదని చెప్పారు. నేడు రైతు పండించిన పంటను కొనుగోలు చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇక.. ఈ ఇందిరమ్మ రాజ్యం ఉండెందుకు.. ఆరుగాలం కష్టించే అన్నదాతను అరిగోస పెట్టేటందుకా అని ప్రశ్నించారు.

# విజయ్ ప్రైవేట్ ఆల్బమ్

## దుల్కర్ బ్యూటీ జాస్లీన్ రాయల్ దేవరకొండ రోమాన్స్



సోషల్ మీడియా, ఓటీటీలు వచ్చిన అనంతరం సినిమాలలోని పాటలే కాకుండా ప్రైవేట్ ఆల్బమ్స్, సాంగ్స్ మంచి రెస్పాన్స్ తెచ్చుకుంటున్న విషయం తెలిసిందే. అలా సూపర్ హిట్ అయిన సాంగ్స్‌లో హీరియే కూడా ఒకటి. మలయాళం నటుడు దుల్కర్ సల్మాన్, జాస్లీన్ రాయల్ జంటగా నటించిన ఈ పాట యూట్యూబ్‌తో పాటు అన్ని మ్యూజిక్ యాప్స్‌లో ఛార్ట్ బస్టర్‌గా నిలిచింది. అయితే హీరియే పాటతో క్రేజ్ తెచ్చుకున్న జాస్లీన్ రాయల్ తాజాగా విజయ్ దేవరకొండతో కూడా ఒక ప్రైవేట్ ఆల్బమ్ చేయబోతున్నట్లు తెలుస్తుంది. రీసెంట్‌గా విజయ్ దేవరకొండ, దుల్కర్ సల్మాన్, జాస్లీన్ రాయల్ కలిసి దిగిన ఫొటో ఒకటి సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఈ ఫొటో బయటికి వచ్చాకనే విజయ్ ఒక ప్రైవేట్ ఆల్బమ్ చేయబోతున్నట్లు వార్తలు వస్తున్నాయి. కాగా.. దీనికి సంబంధించి అధికారిక అప్‌డేట్ కూడా త్వరలోనే రానున్నట్లు తెలుస్తుంది.



# షారుక్ ఖాన్‌కు బెదిరింపులు

బాలీవుడ్ ఫిల్మ్ స్టార్ షారుక్ ఖాన్‌కు బెదిరింపులు వచ్చాయి. 50 లక్షలు ఇవ్వాలంటూ ఓ గుర్తు తెలియని వ్యక్తి .. షారుక్‌ను బెదిరించినట్లు ముంబై పోలీసులు వెల్లడించారు. బాంద్రా పోలీసు స్టేషన్‌లో దీనిపై కేసు నమోదు అయ్యింది. గుర్తు తెలియని వ్యక్తిపై ఆ కేసును రిజిస్టర్ చేశారు. భారత న్యాయ సంహితలోని 308(4), 351(3)(4) సెక్షన్ల కింద కేసును నమోదు చేశారు. చత్తీస్‌ఘడ్‌లోని రాయ్‌పూర్ నుంచి నేరుగా ముంబై పోలీసులకే బెదిరింపు కాల్ వచ్చింది. ఫైజాన్ అనే యువకుడి ఆ బెదిరింపు ఫోన్ కాల్ చేసినట్లు తెలిసింది. గత అక్టోబర్‌లో కూడా షారుక్‌కు బెదిరింపు కాల్స్ వచ్చాయి. పఠాన్, జవాన్ సినిమాలు హిట్ కొట్టిన తర్వాత ఆ కాల్స్ వచ్చాయి. ఇటీవల మరో బాలీవుడ్ హీరో సల్మాన్ ఖాన్‌కు ఫోన్ బెదిరింపులు వచ్చిన విషయం తెలిసిందే. లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ ఆ బెదిరింపులకు పాల్పడింది. కృష్ణ జింకను చంపిన కేసులో.. బిష్ణోయ్ గ్యాంగ్ సల్మాన్‌ను వెంటాడుతున్నది. ఆ గ్యాంగ్ అతని వద్ద 5 కోట్లు డిమాండ్ చేసినట్లు తెలిసిందే.

# పుష్ప 2కి తమన్ బ్యాక్ గ్రౌండ్ స్కోర్

అల్లు అర్జున్ నటిస్తున్న మోస్ట్ అవైటెడ్ మూవీ పుష్ప 2. ఈ సినిమా విడుదలకి ఇంకా నెల రోజులు కూడా లేదు అన్న విషయం తెలిసిందే. ఇప్పటికే ఫస్ట్ ఆఫ్‌కి సంబంధించి పనులు అన్ని పూర్తి అవ్వగా సెకండ్ పార్ట్‌లో ఐటం సాంగ్ మినహా మిగత అన్ని పనులు పూర్తి అయినట్లు తెలుస్తుంది. అయితే ఈ క్రమంలోనే ఈ సినిమాకు సంబంధించి ఒక షాకింగ్ బయటకు వచ్చింది. ఈ సినిమాకు దేవిశ్రీ ప్రసాద్ అందించిన బ్యాక్ గ్రౌండ్ స్కోర్ నచ్చని సుకుమార్ మళ్లీ చేయమని చెప్పినట్లు తెలుస్తుంది. అయితే ఎడిటింగ్, డబ్బింగ్ పనులు ఇంకా పెండింగ్ ఉండడంతో ఈ పనిని థమన్‌కు అప్పగించబోతున్నట్లు తెలుస్తుంది. ఇప్పటికే థమన్ కూడా కొన్ని బ్యాక్ గ్రౌండ్ స్కోర్‌లను సుకుమార్‌కి వినిపించినట్లు సమాచారం. కాగా దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. మరోవైపు ఈ సినిమా విడుదలకు 29 రోజులో ఉండడంతో అడ్వాన్స్ బుకింగ్స్ ఒక్కొక్కటిగా స్టార్ట్ అవుతున్నాయి. ఇప్పటికే ఈ ఓవర్సీస్ బుకింగ్స్ స్టార్ట్ అవ్వగా రికార్డు సేల్స్‌తో బుకింగ్స్ అవుతున్నాయి. అల్లు అర్జున్ కథానాయకుడిగా నటిస్తున్న ఈ చిత్రంలో రష్మిక మందాన్న హీరోయిన్‌గా నటిస్తుంది. సుకుమార్ దర్శకత్వం వహిస్తున్నాడు. దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్న ఈ సినిమాను మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తుంది.




# ప్రేమమ్ ఫేమ్ స్టార్ హీరో నివిన్ పొలిపై పోలీసులకు ఫిర్యాదు

## క్లీన్‌చిట్ ఇచ్చిన కమిటీ



కొన్ని నెలల క్రితం మలయాళ చిత్ర పరిశ్రమపై జస్టిస్ హేమ కమిటీ ఇచ్చిన నివేదిక అన్ని చిత్ర పరిశ్రమల్లోనూ కలకాలం రేపింది. మాలీవుడ్‌లో లైంగిక వేధింపులు ఎదుర్కొంటున్న మహిళలు ఒక్కొక్కరుగా బయటకు వచ్చి ఫిర్యాదులు చేసిన విషయం తెలిసిందే. కాగా ఓ నటి.. ప్రేమమ్ ఫేమ్ స్టార్ హీరో నివిన్ పొలిపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. తనకు సినిమాల్లో అవకాశం ఇప్పిస్తానని చెప్పి, గత నవంబరులో ఆమెను దుబాయ్ తీసుకెళ్లారు. అక్కడే ఆమెను లైంగికంగా వేధించినట్లు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ క్రమంలో ప్రాథమిక విచారణ జరిపిన పోలీసులు నివిన్ పౌలీ సహా ఆరుగురిపై నాన్-బెయిలబుల్ కేసు నమోదు చేశారు. ఈ క్రమంలోనే విచారణ చేపట్టిన కోర్టు నివిన్ కి క్లీన్ చిట్ ఇచ్చింది. ఇంతకీ ఏమైందంటే..

ఈ ఆరోపణల్లో ఓ నిర్మాత కూడా ఉన్నాడు. నిందితుల జాబితాలో నివిన్ పౌలీని ఆరో వ్యక్తిగా చేర్చారు. నివిన్‌పై కేసు నమోదైన విషయం సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయినా విషయం తెలిసిందే. కాగా విచారణ చేపట్టిన కోర్టు నెల రోజుల తర్వాత నివిన్ పౌలికి క్లీన్ చిట్ ఇచ్చింది. ఫిర్యాదు చేసిన నటిని లైంగికంగా వేధించినట్లు ఎలాంటి ఆధారాలు లేవని తెలిపింది. సదరు నటి ఫిర్యాదు చేసిన వివరాల ప్రకారం ఆ సమయంలో నివిన్ పౌలి అక్కడ లేరని డీవైఎస్పీ నేతృత్వంలోని విచారణ బృందం కేరళలోని కొత్తమంగళం కోర్టుకు నివేదికను సమర్పించింది. దీంతో ఆరోపణలు ఎదురుకుంటున్న జాబితాలో ఆరో వ్యక్తిగా ఉన్న ఆయన పేరును తొలిగించారు. మిగిలిన ఐదుగురిపై విచారణ కొనసాగుతుంది. దీంతో కష్ట సమయాల్లో తనకి అండగా నిలిచినా అందరికీ ధన్యవాదాలు తెలుపుతూ ఎక్స్ లో పోస్ట్ చేసారు నివిన్ పౌలి. దీంతో నివిన్ ఫ్యాన్స్ ఫుల్ ఖుషి అవుతున్నారు.

# మరో రిస్క్‌కి సిద్ధపడుతున్న వరుణ్ తేజ్

వరస వైఫల్యాల తర్వాత వరుణ్ తేజ్ ఈ నెల 14న మట్కాతో ప్రేక్షకులను పలరించబోతున్నాడు. కంగువ లాంటి తీవ్రమైన పోటీ ఉన్నా సరే ఖచ్చితంగా మెప్పిస్తామనే నమ్మకంతో నిర్మాతలు సవాల్ కి సై అన్నారు. కరుణ కుమార్ దర్శకత్వంలో రూపొందిన ఈ గ్యాంగ్ స్టర్ డ్రామాలో వరుణ్ నాలుగు విభిన్న వయసులలో ఒక డాన్ గా ఎలా ఎదిగాడనే క్రమాన్ని చూపించబోతున్నారు. ట్రైలర్ కు పాజిటివ్ రెస్పాన్స్ వచ్చింది. లక్కీ భాస్కర్ తో లక్కీ హీరోయిన్ గా మారిన మీనాక్షి చౌదరితో పాటు అదే సినిమాకు సంగీతం సమకూర్చిన జివి ప్రకాష్ కుమార్ మట్కాకు పని చేయడం పాజిటివ్ సెంటిమెంట్ గా ఫ్యాన్స్ భావిస్తున్నారు. దీని సంగతి ఒకే కానీ వరుణ్ తేజ్ మట్కా తర్వాత ఎవరితో చేస్తాడనే దానికి సమాధానం దాదాపు దొరికినట్టే. దర్శకుడు మేర్లపాక గాంధీ చెప్పిన కథకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్టు టాక్. ఈ కాంబో ఉంటుందని గతంలో లీక్ వచ్చింది కానీ ఫైనల్ వెర్షన్ సంతృప్తికరంగా రావడంతో ప్రాజెక్టు లాక్ చేసుకున్నారని తాజా వార్త. రాయలసీమ బ్యాక్ డ్రాప్ లో హారర్, కామెడీ రెండు మిక్స్ చేసిన వెరైటీ సబ్జెక్టుని సిద్ధం చేశారట. కెరీర్ లో తొలి రెండు సినిమాలు వేంకటాద్రి ఎక్స్ ప్రెస్, ఎక్స్ ప్రెస్ రాజా తర్వాత మేర్లపాక గాంధీకి సక్సెస్ లేదు. కృష్ణార్జున యుద్ధం, మాస్ట్రో, లైక్ షేర్ సబ్స్క్రైబ్ నిరాశపరిచాయి. ఏక్ మినీ కథ ఓటిటిలో హిట్టయ్యింది. అయినా సరే గాంధీకి వరుణ్ తేజ్ ఆఫర్ ఇచ్చాడంటే స్టోరీ ఏదో బాగా వచ్చినట్టు ఉంది. మట్కా నుంచి బౌన్స్ బ్యాక్ అవుతానని మెగా ప్రిన్స్ బలంగా నమ్ముతున్నాడు. ముఖ్యంగా గద్దలకొండ గణేష్ తో దగ్గరైన మాస్ తర్వాత తాను చేసిన ప్రయోగాల వల్ల దూరమయ్యారని భావించి మట్కాని ఒప్పుకున్నాడు. దీనికి ముందు కరుణ కుమార్ సైతం ఫ్లాపులతో సతమతమవు తున్న వాడే. ఇప్పుడిది హిట్ అయితే తిరిగి హీరో, దర్శకుడు ఇద్దరూ పుంజుకోవచ్చు. లావణ్య త్రిపా ఠిని పెళ్లాడాక మొగుడు పోస్టుని తెచ్చుకున్న వరు ణ్ తేజ్ మట్కాతో విజయం సాధిస్తే భార్య వచ్చాక కొత్తగా లక్కు కూడా తోడైనట్టు అనుకోవాలి.

# అనుష్క బర్త్‌డే స్పెషల్...


# ఘాటి ఫస్ట్ లుక్ రిలీజ్

టాలీవుడ్ నటి అనుష్క శెట్టి ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం ఘాటి. ఈ సినిమాకు వేదం, కంచె చిత్రాల దర్శకుడు జాగర్లమూడి కృష్ణ (క్రిష్) దర్శకత్వం వహిస్తున్నాడు. 4 ఏండ్ల నుంచి షూటింగ్ జరుపుకుంటున్న ఈ చిత్రం నేడు షూటింగ్ కంప్లీట్ చేసుకుంది. అయితే నేడు అనుష్క పుట్టినరోజు సందర్భంగా ఆమెకి శుభాకాంక్షలు తెలుపుతూ ఘాటి నుంచి ఫస్ట్ లుక్‌ను విడుదల చేశారు మేకర్స్. బాధితురాలు, క్రిమినల్, లెజెండ్. అంటూ అనుష్క పోస్టర్‌ని పంచుకున్నారు. ఈ పోస్టర్‌ను చూస్తుంటే.. అరుంధతి తర్వాత మళ్లీ అలాంటి పవర్‌ఫుల్ రోల్‌లో అనుష్క నటించబోతున్నట్లు తెలుస్తుంది. మరోవైపు ఈ సినిమా గ్లింప్స్‌ను నేడు సాయంత్రం 4.05 గంటలకు విడుదల చేయనున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. కొండపోలం వంటి భారీ డిజాస్టర్ తర్వాత క్రిష్ దర్శకత్వంలో ఈ సినిమా వస్తుండటంతో మూవీపై భారీ అంచనాలు ఉన్నాయి. ఇక ఈ సినిమాను యూవీ క్రియేషన్స్ బ్యానర్ తెరకెక్కిస్తుంది.




# హనుమాన్ ఆలయంలో జాన్వీ కపూర్ పూజలు

అతిలోకసుందరి శ్రీదేవి తనయ జాన్వీ కపూర్‌కు తన తల్లి మాదిరిగానే భక్తి ఎక్కువనే విషయం తెలిసిందే. ఈ విషయం ఆమె ఇటీవల కొన్ని ఇంటర్వ్యూలలో కూడా చెప్పారు. ఇంట్లో పూజలు, షూటింగ్స్ లేనప్పుడు ఆలయాలకు వెళుతుంటానని జాన్వీ కపూర్ పలుమార్లు చెప్పి ఉన్నారు. ఇదంతా తను, తన చెల్లెలు.. అమ్మని చూసే నేర్చుకున్నామని కూడా జాన్వీ వెల్లడించింది. అందుకే.. తనకు సమయం దొరికిన ప్రతిసారి తిరుమల శ్రీ వేంకటేశ్వరుని దర్శనానికి వెళుతుంటుంది జాన్వీ. రీసెంట్‌గా కూడా ఆమె తిరుమలలో దర్శనమిచ్చింది. ఇక ఇప్పుడు హైదరాబాద్‌లో ఉన్న ఓ ఆంజనేయ స్వామి గుడిలో మెరిసింది జాన్వీ కపూర్. ఆ వివరాల్లోకి వెళితే.. ప్రస్తుతం జాన్వీ కపూర్ సౌత్‌లో బిజీ అయ్యేందుకు ప్రయత్నాలు చేస్తోంది. ఇప్పటికే జూనియర్ ఎన్టీఆర్ సరసన 'దేవర' అనే చిత్రంలో నటించిన ఆమె.. మరో స్టార్ హీరో గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ సరసన16 అనే చిత్రంలో హీరోయిన్‌గా ఎంపికైంది. మరో రెండు, మూడు ప్రాజెక్టులు డిస్కషన్‌లో ఉన్నట్లుగా తెలుస్తోంది. వీటి కోసం హైదరాబాద్‌లోనే మకాం వేసిన జాన్వీ కపూర్.. తాజాగా హైదరాబాద్, మధురా నగర్‌లోని ఆంజనేయ స్వామి ఆలయాన్ని దర్శించి, అక్కడ ప్రత్యేక పూజలు నిర్వహించింది. ఇందుకు సంబంధించిన ఫొటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. సినిమాల విరామ సమయంలో తరచూ ఆలయాలను సందర్శించే జాన్వీ కపూర్ మధురా నగర్ ఆంజనేయ స్వామి గుడిని దర్శించి పూజలు నిర్వహించింది. పూజ అనంతరం అర్చకులు ఆమెకు తీర్థప్రసాదాలు అందించారు. జాన్వీ కపూర్ ఆలయానికి వచ్చిందని తెలిసి, ఒక్కసారిగా గుడి దగ్గరకు అభిమానులు భారీగా చేరుకున్నారు. ఆమెతో సెల్ఫీలు దిగేందుకు అక్కడి స్థానికులు సైతం పోటీ పడ్డారు. తనని చూడడానికి వచ్చిన వారిని జాన్వీ కూడా ఆప్యాయంగా పలకరించినట్లుగా తెలుస్తోంది. ప్రస్తుతం ఆమె 'దేవర' సినిమాతో టాలీవుడ్‌లో గ్రాండ్ ఎంట్రీ ఇచ్చింది. రామ్ చరణ్ సరసన నటించే సినిమా కూడా త్వరలోనే సెట్స్‌పైకి వెళ్లనుంది. మరో వైపు కోలీవుడ్‌లోనూ జాన్వీ ఓ సినిమాకు సైన్ చేసినట్లుగా తెలుస్తోంది. ఆ వివరాలు త్వరలోనే తెలియనున్నాయి.



# అదిరిన 'థగ్ లైఫ్' టీజర్

## జూన్ 05 2025న ప్రేక్షకుల ముందుకు

లోకనాయకుడు కమల్‌హాసన్ హీరోగా దిగ్గజ దర్శకుడు మణిరత్నం దర్శకత్వంలో కాంబోలో వస్తున్న తాజా చిత్రం 'థగ్ లైఫ్'. 'నాయగన్' (నాయకుడు 1987) తర్వాత దాదాపు 37 ఏండ్ల తర్వాత వీరిద్దరి కాంబినేషన్ లో ఈ సినిమా రాబోతుండడంతో మూవీపై భారీ అంచనాలు ఉన్నాయి. ఈ చిత్రంలో కమల్‌హాసన్ రంగరాయ శక్తివేల్ నాయకర్ అనే శక్తివంతమైన పాత్రలో నటిస్తుండగా.. త్రిష కథానాయికగా నటిస్తుంది. శింబు, అశోక్ సెల్వన్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఇప్పటికే షూటింగ్ కంప్లీట్ చేసుకున్న ఈ చిత్రం జూన్ 05 2025న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా మూవీ నుంచి రిలీజ్ టీజర్‌ను విడుదల చేశారు మేకర్స్. ఈ టీజర్ చూస్తుంటే.. కమల్ హాసన్ విశ్వరూపం, విక్రమ్ తర్వాత మళ్లీ అలాంటి పవర్‌ఫుల్ రోల్‌లో నటించబోతున్నట్లు తెలుస్తుంది. రెహమాన్ సంగీతం అందిస్తున్న ఈ సినిమాను రాజ్ కమల్ ప్రొడక్షన్ బ్యానర్‌పై కమల్ హాసన్ నిర్మిస్తున్నాడు.



# అంతర్జాతీయంగా కొనుగోళ్ల మద్దతులో క్షీణత

## స్వల్పంగా తగ్గుతున్న బంగారం ధరలు



**ముంబై, నవంబర్7( వెలుతురు):**
అక్టోబరులో ఎన్నడూ లేనంత గరిష్ఠస్థాయులకు బంగారం, వెండి ధరలు చేరినా..కొనుగోళ్ల మద్దతు లేకపోవడంతో మెల్లగా దిగి వస్తున్నాయి. అయితే పెరిగినప్పుడు ఉన్న దూకుడు దిగి రావడంలో కనిపించచడం లేదు. దీంతో బంగారం ఇప్పటికీ కరీదైనదిగానే ఉంది. అంతర్జాతీయంగా, దేశీయంగా గిరాకీ తగ్గడంతో బంగారం, వెండి ధరలు కొంతమేర దిగి వచ్చాయి. డాలర్ విలువ ఎన్నడూ లేనంత గరిష్ఠస్థాయి అయిన రూ.84.30కు చేరింది. మనదేశం బంగారం దిగుమతులకు పూర్తిగా దిగుమతులపైనే ఆధారపడి ఉన్నందున, డాలర్ల రూపేణానే అంతర్జాతీయంగా కొనుగోలు చేయాల్సి వస్తోంది. ఫలితంగా ఇతర దేశాల్లో బంగారం ధరలు బాగా తగ్గినా, మనదేశంలో ఆ మేర ప్రయోజనం మన కొనుగోలుదార్లకు ఉండటం లేదు. అంతర్జాతీయ విపణిలో ఔన్సు (31.10 గ్రాములు) బంగారం ధర బుధవారం ఒక్కరోజే 75 డాలర్ల మేర తగ్గి 2660 డాలర్లకు చేరింది. ఫలితంగా హైదరాబాద్ బులియన్ విపణిలో బుధవారం 10 గ్రాముల మేలిమి (999 స్వచ్ఛత) బంగారం ధర రూ.80,000 కంటే దిగి, రూ.79,100కు పరిమితమైంది. కిలో వెండి ధర కూడా రూ.92,700కు చేరింది. పసిడి ఔన్సు గరిష్ఠంగా అక్టోబరు 30న 2801 డాలర్లకు చేరింది కూడా. ఆ పరిస్థితుల్లో దేశీయంగా 10 గ్రాముల మేలిమి బంగారం ధర రికార్డు స్థాయిలో రూ.82,000కు చేరింది. కిలో వెండి ధర రూ.1.02 లక్షలను అధిగమించింది కూడా. ఫలితంగా దేశీయంగా ఈ లోహాల అమ్మకాలు గణనీయంగా తగ్గాయని బులియన్ సంఘాలు చెబుతున్నాయి. దీపావళి ముందొచ్చే ధన త్రయోదశి సందర్భంగా కూడా బంగారం అమ్మకాలు గతేడాదితో పోల్చుకుంటే 15? తగ్గాయని అంచనా. పాత ఆభరణాలు మార్చుకుని, కొత్తవి కొనుగోలు చేసుకునే వారు పెరిగారని బులియన్ సంఘాలు వెల్లడిస్తున్నాయి. ప్రస్తుతం అంతర్జాతీయ విపణిలోనూ బంగారం, వెండిపై లాభాల స్వీకరణ జరుగుతోంది. అధిక ధరల వద్ద కేంద్రబ్యాంకులు కూడా బంగారం కొనుగోళ్లను నిలిపేశాయి. అమెరికా ఫెడరల్ రిజర్వ్ తాజా సమీక్షలోనూ వడ్డీరేట్లను 0.25 శాతం తగ్గిస్తుందనే అంచనాల మధ్య, డాలర్‌కు గిరాకీ పెరిగి పుత్తడికి గిరాకీ తగ్గింది. అక్టోబరులోనే డాలర్ సూచీ 3 శాతం రాణించింది. ఫలితంగా పెట్టుబడులు అటు మళ్లుతున్న సూచనలున్నాయి. ట్రంప్ అధ్యక్షుడిగా ఎన్నికైనందున డాలర్ మరింత బలోపేతం అవుతుందని భావిస్తున్నారు. పశ్చిమాసియా ఉద్రిక్తతలను బట్టి పసిడి ధరలు కదలాడే అవకాశం ఉందని, ఔన్సు బంగారం 2600 డాలర్ల స్థాయికి దిగిరావచ్చనే అంచనాలు ఉన్నాయి.

## బ్యాడ్మింటన్ అకాడమీకి పీవీ సింధు భూమి పూజ



**అమరావతి, నవంబర్ 7 ( వెలుతురు) :**
విశాఖలో బ్యాడ్మింటన్ అకాడమీకి స్టార్ ప్లేయర్ పీవీ సింధు భూమి గురువారం పూజ చేశారు. ప్రభుత్వం కేటాయించిన స్థలంలో అకాడమీ నిర్మాణానికి తన తల్లిదండ్రులతో కలిసి గురువారం ఉదయం భూమి పూజ చేశారు. పనులు త్వరగా చేపట్టి ఏడాదిలోగా నిర్మాణం పూర్తి చేయనున్నట్లు ఈ సందర్భంగా పీవీ సింధు తెలిపారు. ఈ భూమి విషయంలో ఎలాంటి వివాదం లేదని.. ప్రభుత్వం అన్ని అనుమతులు ఇచ్చినట్లు వివరించారు. ఈ అకాడమీ ద్వారా ఎంతో మంది క్రీడాకారులను తయారు చేస్తామని ఈ సందర్భంగా పేర్కొన్నారు. అకాడమీకి సంబంధించిన అన్ని వివరాలూ త్వరలోనే వెల్లడిస్తామని ఈ సందర్భంగా పీవీ సింధు వెల్లడించారు. గత వైసీపీ ప్రభుత్వం పీవీ సింధుకు విశాఖపట్నంలోని పెదగదిలి కూడలి సమీపంలో భూమి కేటాయించిన విషయం తెలిసిందే.

# అత్తాపూర్‌లో సీపీ అవినాష్ మహంతి ఆకస్మిక తనిఖీ

**హైదరాబాద్, నవంబర్ 7 ( వెలుతురు):**



అత్తాపూర్ పోలీస్ స్టేషన్‌లో సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి ఆకస్మిక తనిఖీ చేపట్టారు. స్టేషన్‌లోని ఫైల్స్‌ను పరిశీలించారు. పెండింగ్ కేసులపై ఆరా తీశారు. డ్రగ్స్, గంజాయి విక్రయాలపై సీరియస్‌గా దృష్టిపెట్టాలని, కమిషనరేట్ పరిధిలో ఇదే అత్యంత సీరియస్ సమస్యగా మారుతోందదన్నారు. అందరూ సీరియస్‌గా పనిచేయాలని, అనుమానిత ప్రాంతాలు, వ్యక్తులపై నిఘా వేసి ఉంచాలని పోలీసులను ఆదేశించారు. కేసుల దర్యాప్తు ఎట్టి పరిస్థితుల్లోనూ పెండింగ్‌లో ఉండొద్దన్నారు. ఏదైనా సమస్య ఉంటే నేరుగా తనకు వివరించాలని ఆదేశించారు.

# రియల్ కష్టాలు.. పైసల ముచ్చట్లు

**ముంబై,నవంబర్7( వెలుతురు):**
ఆస్తులు కూడబెడితే ఓ ఆనందం. ఆ ఆస్తి దినదిన ప్రవర్ధమానమైతే మరింత సంతోషం. సంపాదించినదంతా ఆస్తులు సముపార్జించడానికే వెచ్చిస్తే ఇబ్బంది. అందులోనూ ఉన్నదంతా ఒకే చోట ఇన్వెస్ట్ చేసి దెబ్బతినేవాళ్లు కోకొల్లలు. ఇలాంటి వ్యక్తుల జీవితాల్లో ఆస్తులు ఉంటాయి కానీ, ఆనందం ఉండదు. ముఖ్యంగా భూములపై ఇబ్బడిముబ్బడిగా పెట్టుబడి పెట్టి ఆశించిన లాభాలు రాక కొందరు, అవసరానికి ఆ స్థలం పనికిరాక ఇంకొందరు 'రియల్' కష్టాల పాలవుతున్నారు. అలాగని భూములు, ప్లాట్లు కొనుగోలు చేయడం తప్పని చెప్పడం కాదు! మీ ఆస్తిలో 'రియల్' వాటా ఎంత ఉండాలన్నది ముఖ్యం.





ఎటువంటి ఆస్తిపాస్తులు లేనివాళ్ల జీవితాలు రిస్క్‌లో ఉన్నట్టే! కానీ, సమృద్ధిగా ఆస్తులు ఉన్నా.. డేంజర్ జోన్‌లో ఉన్న శ్రీమంతులూ ఉంటారు. అదెలా అంటారా? ఒక వ్యక్తి నికర ఆస్తిలో యాభై శాతం కన్నా ఎక్కువ మొత్తం ఒకే చోట ఇన్వెస్ట్ చేసి ఉంటే తప్పులో కాలేసినట్టే! ముఖ్యంగా రియల్ రంగంలో కోట్లు కుమ్మరించి అవసరానికి అమ్ముకోక ఎందరో తమ దురదృష్టాన్ని తిట్టుకుంటున్నారు. ఆస్తులు సంపాదించడం కన్నా.. ఏ రూపంలో కూడబెట్టామన్నది చాలాముఖ్యం. రియల్ ఎస్టేట్‌లోనే నాలుగైదు రకాలుగా ఇన్వెస్ట్ చేయొచ్చు. ఓపెన్ ప్లాట్, పొలాలు, ఇండిపెండెంట్ ఇల్లు, అపార్ట్‌మెంట్ ఫ్లాట్, కమర్షియల్ స్పేస్ ఇలా ఇన్ని ఆప్షన్స్ ఉన్నాయి. కానీ, చాలామంది ప్లాట్లు కొనుగోలు చేయడమే నిజమైన పెట్టుబడిగా నమ్ముతారు. అక్కడైతేనే దండిగా లాభాలు వస్తాయని భ్రమలో ఉంటారు. కానీ, రియల్ మార్కెట్ ఎప్పుడు కుదేలవుతుందో అస్సలు అంచనా వేయలేం. ఒకవేళ మార్కెట్ స్థిరంగా ఉన్నా రిటర్న్ శాతం గరిష్ఠంగా 12 దాటదని రియల్ గణాంకాలు చెబుతున్నాయి.

ముగ్గురు సోదరుల కథ..: ప్లాటు కొనుగోలుకు మొగ్గు చూపుతున్న వాళ్లు.. ఈ ముగ్గురు అన్నదమ్ముల కథ చదివితే ఓ అంచనాకు రాకుండా ఉండలేరు. విజయ్, వినయ్, రమణ అన్నదమ్ములు. తండ్రి కాలం చేస్తూ ముగ్గురికీ రూ.20 లక్షల చొప్పున నగదు అప్పగించాడు. విజయ్ ఆ మొత్తంతో 300 గజాల ప్లాటు కొన్నాడు. వినయ్ నగర శివారులో రూ.12 లక్షలకే ఓ ఇండిపెండెంట్ ఇల్లు కొన్నాడు. మిగతా ఎనిమిది లక్షలు మ్యూచువల్ ఫండ్స్‌లో ఇన్వెస్ట్ చేశాడు. రమణ పట్నంలో ప్రైమ్ ఏరియాలో రూ.15 లక్షలకు ఓ అపార్ట్‌మెంట్‌లో ఫ్లాట్ కొనుగోలు చేశాడు. మిగతా ఐదు లక్షలు ఎఫ్‌డీ చేశాడు. వినయ్, రమణకు అద్దె సమస్య తీరింది. విజయ్ మాత్రం ఉన్నదంతా ప్లాట్ మీద పోసి.. అద్దె ఇంట్లోనే ఉండసాగాడు. పదిహేనేండ్లు గడిచాయి. శివారులో విజయ్ కొన్న ప్లాటు ధరకు రెక్కలు వచ్చాయి. ఇదే విషయమై అన్నదమ్ములతో తరచూ గర్వంగా చెబుతుండేవాడు. కూతురుకు సంబంధాలు చూడటం మొదలుపెట్టాడు విజయ్. ప్లాట్ ఉందన్న ధీమాతో అది అమ్మేస్తే.. కూతురు పెండ్లి ఘనంగా చేయొచ్చని బలంగా ఫిక్సయ్యాడు. ముగ్గురు అన్నదమ్ముల్లో తానే ఘనంగా ఉన్నానని భావించాడు విజయ్. ప్రైవేట్ మార్కెట్‌లో ఆ ప్లాటు ధర కోటికి పైమాటే! సంబంధాలు చూస్తున్నప్పుడే ప్లాట్ అమ్మకానికి ప్రయత్నాలు ముమ్మరం చేశాడు. ఇంతలో ఎన్నికలు వచ్చాయి. ఆ తర్వాత ప్రభుత్వం మారింది. భవిష్యత్తులో మార్కెట్ ఎలా ఉంటుందో అని ఇన్వెస్టర్లు వెనుకంజ వేయసాగారు. వచ్చిన ఒకరిద్దరు బయ్యర్లు కూడా అరవై లక్షలకు బేరసారాలు మొదలుపెట్టారు.

అక్కరకు రాని ఆస్తి: ఇంతవరకు ముగ్గురూ హ్యాపీస్. ముగ్గురు అన్నదమ్ముల్లో తానే ఘనంగా ఉన్నానని భావించాడు విజయ్. ప్రైవేట్ మార్కెట్‌లో ఆ ప్లాటు ధర కోటికి పైమాటే! సంబంధాలు చూస్తున్నప్పుడే ప్లాట్ అమ్మకానికి ప్రయత్నాలు ముమ్మరం చేశాడు. ఇంతలో ఎన్నికలు వచ్చాయి. ఆ తర్వాత ప్రభుత్వం మారింది. భవిష్యత్తులో మార్కెట్ ఎలా ఉంటుందో అని ఇన్వెస్టర్లు వెనుకంజ వేయసాగారు. వచ్చిన ఒకరిద్దరు బయ్యర్లు కూడా అరవై లక్షలకు బేరసారాలు మొదలుపెట్టారు. విజయ్‌కి రియాలిటీ అర్థమైంది. ఎన్నికలకు ముందే ప్లాట్ అమ్మేస్తే బాగుండేది అనుకున్నాడు. ఒకవైపు ముహూర్తం ముంచుకొస్తున్నది. మరోవైపు రోజురోజుకూ డిమాండ్ పడిపోవడం మొదలైంది. ఆయన గతంలో చేసిన ఇన్వెస్ట్‌మెంట్‌కు రూ.60 లక్షలు వచ్చినా పెద్దమొత్తమే! కానీ, కోటికి పెరిగిన ప్రాపర్టీని రూ.60 లక్షలకు తీసేయడానికి విజయ్‌కి మనసొప్పలేదు. ఇదే విషయం ఇద్దరు సోదరులను పిలిచి మాట్లాడాడు. 'నా ఫ్లాట్‌ను మార్ట్‌గేజ్ పెడితే రూ.30 లక్షల వరకు బ్యాంకు లోను వస్తుంది. అప్పుడు ఎఫ్‌డీ చేసిన మొత్తం ఇప్పుడు రూ.15 లక్షలకు పైనే ఉంది' అన్నాడు రమణ. మ్యూచువల్‌ఫండ్స్‌లో తాను ఇన్వెస్ట్ చేసిన మొత్తం ఇప్పుడు రూ.60 లక్షలకు పైనే ఉంది. దాని మీద రూ.30 లక్షల వరకు లోన్ కూడా తీసుకోవచ్చు అన్నాడు వినయ్. 'నువ్వు కంగారుపడకు అన్నయ్యా! బిడ్డ పెండ్లి ఘనంగా చేద్దాం. మంచి రేటు వచ్చినప్పుడే ప్లాట్ అమ్మి డబ్బులు తిరిగి ఇద్దువు' అన్నారు ఇద్దరు! ఆ మాటలకు విజయ్‌కి రియల్ తత్వం బోధపడింది. ఉన్నదంతా మొత్తం ఒకే చోట ఇన్వెస్ట్ చేయొద్దని తెలిసొచ్చింది. ఇదే విజయ్ అప్పుడు తండ్రి ఇచ్చిన రూ.20 లక్షల్లో యాభై శాతం అంటే రూ.10 లక్షలు ప్లాటు కొనుగోలు చేసి, మిగతా మొత్తం మరెక్కడైనా ఇన్వెస్ట్ చేసి ఉంటే.. ఈ రోజు ఇతరుల సాయం కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి ఉండేది కాదు కదా!

# వైసీపీ నేతలకు సన్ స్ట్రోక్స్ తప్పవా..



**అమరావతి, నవంబర్7( వెలుతురు):**
ఆంధ్రప్రదేశ్‌లో సీనియర్ పొలిటీషియన్లకు వరుసగా సన్‌స్ట్రోక్‌లు తగులుతున్నాయి. కొడుకులను వమ రాజకీయ వారసుల్ని చేద్దామంటున్న లీడర్లకు వారి కారణంగా అసలు రాజకీయ భవిష్యత్తు లేకుండా పోయే పరిస్థితి ఏర్పడింది. గత ఎన్నికల్లో కొందరు వైసీపీ నేతలు వారసుల్ని ఎన్నికల బరిలో దింపి చేతులు కాల్చుకున్నారు. ఆ పుత్రరత్నాల నిర్వాకాల కారణంగా ఆ కుటుంబ రాజకీయ భవిష్యత్తే అగమ్యగోచరంగా మారుతుందంటున్నారు. ఏపీలో గత ఎన్నికల్లో పలువురు వైసీపీ నేతలకు సన్ స్ట్రోక్ గట్టిగానే తగలింది. ఎన్నికల తర్వాత కూడా సదరు పుత్ర రత్నాల నిర్వాకాలతో ఇంకొందరు సీనియర్ నేతల పొలిటికల్ ఫ్యూచర్ ప్రశ్నార్థకంగా మారే పరిస్థితి ఏర్పడింది. అధికారంలో ఉన్నప్పుడు వైసీపీ నేతలు చేసిన అరాచకాలు, పాల్పడిన అక్రమాలకు సంబంధించి ఇప్పుడు విచారణలు ఎదుర్కొంటున్నారు. తండ్రుల అండ చూసుకుని గత అయిదేళ్లలో చెలరేగిపోయిన వారసులుగా వచ్చిన తనయులను కూడా వెంటాడుతున్న కేసులు.. తమ రాజకీయ భవిష్యత్‌ను కుమారులు ముందుకు తీసుకువెళ్తారని అనుకుంటున్న తరుణంలో వారు కేసుల్లో ఇరుక్కుంటూ ఉండటంతో సదరు సీనియర్ నేతల్లో పొలిటికల్ ఫ్యూచర్‌పై బెంగ కనిపిస్తుంది.ఓ వైపు కేసులు, మరోవైపు రాజకీయ భవిష్యత్‌పై ఆందోళనలతో నేతలు తల్లడిల్లిపోవాల్సి వస్తుందట. పార్టీకి కూడా వారసుల వ్యవహారం తలనొప్పిగా మారుతుందంట. మాజీ మంత్రి పినిపే విశ్వరూప్ వారసుడు వైసీపీ నేత శ్రీకాంత్ తాజాగా మర్డర్ కేసులో అరెస్ట్ అయ్యారు. దళిత యువకుడు, వాలంటీర్ జనుపల్లి దుర్గాప్రసాద్ హత్య కేసులో అతన్ని అదుపులోకి తీసుకున్నారు. తమిళనాడులోని మధురైలో శ్రీకాంత్‌ని అరెస్ట్ చేసిన పోలీసులు ఆంధ్రప్రదేశ్‌కి తీసుకొచ్చారు.మరోవైపు తన కొడుకు శ్రీకాంత్ అరెస్టును మాజీ మంత్రి పినిపె విశ్వరూప్ తీవ్రంగా ఖండిస్తున్నారు. రాష్ట్ర మంత్రి వాసంశెట్టి సుభాష్ ప్రోద్బలంతోనే పోలీసులు తన కొడుకును అరెస్ట్ చేశారని ఆరోపించారు. తమ రాజకీయ జీవితాన్ని అప్రతిష్ట పాలు చేయాలన్న ఉద్దేశంతోనే సుభాష్.. తన కొడుకుని అరెస్ట్ చేయించారని ఆరోపించారు. ఆయన ఆరోపణల సంగతేమో కాని 20 ఏళ్ల రాజకీయ అనుభవం ఉన్న విశ్వరూప్ కెరీర్ చరమాంకంలో ఉన్నారు. కాంగ్రెస్‌తో పొలిటికల్ ఎంట్రీ ఇచ్చి వైసీపీలోకి వచ్చిన ఆయన వైఎస్ నుంచి జగన్ వరకు నలుగురు ముఖ్యమంత్రుల వద్ద మంత్రిగా పనిచేశారు.ఇక పొలిటికల్ రిటైర్ మెంట్ తీసుకుందామని భావించి మొన్నటి ఎన్నికల్లో తన కుమారుడు శ్రీకాంత్‌ను అమలాపురం ఎమ్మెల్యేగా పోటీ చేయించాలని చూశారు. అయితే జగన్ ఒప్పుకోకపోవడంతో తానే మరోసారి బరిలోకి దిగి పరాజయం పాలయ్యారు. వచ్చే ఎన్నికల్లో తన కొడుకుని రాజకీయ అరంగేట్రం చేయించాలని భావిస్తున్న విశ్వరూప్‌కు వైద్యుడైన శ్రీకాంత్ దళిత యువకుడి హత్య కేసులో ప్రధాన నిందితుడిగా ఇరుక్కుని కోలుకోలేని షాక్ ఇచ్చారు.మరో వైసీపీ నాయకుడు, మాజీ మంత్రి జోగి రమేశ్ పరిస్థితి అలాగే తయారైంది. 2009లో కాంగ్రెస్ నుంచి పెడన ఎమ్మెల్యేగా మొదటి సారి గెలిచిన జోగి రమేష్ 2014లో మైలవరం షిఫ్ట్ అయి ఓడిపోయారు. 2019 ఎన్నికల్లో తిరిగి పెడన నుంచి గెలిచిన ఆయనకు జగన్ మంత్రి పదవి కూడా కట్ట బెట్టారు. ఇక మొన్నటి ఎన్నికల్లో పెనమలూరు నుంచి పోటీ చేసిన మాజీ మంత్రి దారుణ పరాజయం మూట గట్టుకున్నారు. పాపం ఆయన కూడా వచ్చే ఎన్నికల నాటికి తన రాజకీయ వారసత్వాన్ని కొనసాగించడానికి కొడుకు రాజీవ్‌కు బాధ్యతలు అప్పగించాలని భావించారంటఅయితే అధికారంలో ఉన్నప్పుడు జోగి రమేశ్ చేసిన అక్రమాలు జోగి రాజీవ్‌ని వెంటాడం మొదలుపెట్టాయి . విజయవాడకు చెందిన అగ్రిగోల్డ్ సంస్థ భూములు సీఐడీ అటాచ్‌మెంట్లో ఉన్నాయి . ఇలా అటాచ్ చేసిన భూములను నిబంధనలకు విరుద్ధంగా జోగి రమేశ్ కుటుంబం సొంతం చేసుకుంది అనేది ఆరోపణ. ఆ భూములు రాజీవ్ పేరిట రిజిస్టర్ అయిఉండటంతో సీఐడీ అరెస్ట్ చేసింది. ఈ కేసులో అధికారాన్ని అడ్డంపెట్టుకుని అక్రమాలకు పాల్పడి కుటుంబ ఆస్తులు పెంచుకోవడానికి కుట్ర పన్నిన జోగు రమేష్ కూడా అరెస్ట్ అయ్యే అవకాశం కనిపిస్తుంది. ఇప్పటికే చంద్రబాబు నివాసంపై దాడి కేసులో జోగి రమేష్ పోలీసుల విచారణలు ఎదుర్కొంటూ.. బెయిల్ కోసం సుప్రీం కోర్టును ఆశ్రయించి ఉన్నారు. మరి ఆ తండ్రి కొడుకుల పొలిటికల్ ఫ్యూచర్ ఎలా ఉంటుందో చూడాలి.మరో మాజీ మంత్రి పేర్ని నానికి కూడా సన్ స్ట్రోక్ తగులుతూనే ఉంది. పేర్నా నాని గత ఎన్నికల్లో తాను మచిలీపట్నం ఎమ్మెల్యేగా పోటీ నుంచి తప్పుకుని తనయుడు పేర్ని కిట్టూని బరిలోకి దింపారు . అయితే 2019లో తన తండ్రి 4 వేల ఓట్ల తేడాతో గెలిచిన చోట పేర్ని కిట్టూ ఏకంగా 50 వేల ఓట్ల తేడాతో పరాజయం పాలై తండ్రికి షాక్ ఇచ్చారు. ఎన్నికల టైంలోనే పేర్ని వారసుడిపై పోలీసుల విధులకు అటంకం కలిగించారని కేసులు నమోదయ్యాయి. ఇక రాష్ట్రవ్యాప్తంగా కలకలం రేపిన గుడ్లవల్లేరు కాలేజీ వ్యవహారంలో కిట్టుపై ఆరోపణలు వచ్చాయి. కాలేజీలో హిడెన్ కెమెరాలు ఉన్నట్లు సోషల్ మీడియాలో ప్రచారం చేసింది కిట్టునే అన్న ప్రచారం ఉంది. దానిపై విచారణ పూర్తైతే కిట్టూ బుక్ అవ్వడం ఖాయమంటున్నారు.చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కరరెడ్డి, తిరుపతి మాజీ ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డిలు కూడా వారసుల కోసం గత ఎన్నికల్లో త్యాగాలు చేశారు.. తాము పోటీ నుంచి తప్పుకుని కొడుకులకు టికెట్లు ఇప్పించుకున్నారు. అయితే ఆ వారసులిద్దరు తొలి అటెంప్ట్‌లో సక్సెస్ కాలేక పోయారు. ఇక ఆ రెండు నియోజకవర్గాల్లో దొంగ ఓట్ల నమోదుకు సంబంధించి ఆరోపణలున్నాయి . దానిపై జరుగుతున్న విచారణలో నిజాలు నిగ్గు తేలితే వారసులతో పాటు తండ్రులు కూడా కేసుల్లో ఇరుక్కునే పరిస్థితి కనిపిస్తుంది.. మరోవైపు చెవిరెడి కుమారుడు మోహిత్‌రెడ్డి ఇప్పటికే చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నానిపై హత్యాయత్నం కేసులో నిందితుడుగా ఉన్నాడు. అటు భూమన కూడా టీటీడీలో అక్రమాలకు సంబంధించి ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. ఆ క్రమంలో చెవిరెడ్డి ,భూమన ఫ్యామిలీల పొలిటికల్ ఫ్యూచర్ చర్చల్లో నలుగుతుంది.

## ఫ్రీ బస్సుపై పునరాలోచన

**తిరుపతి, నవంబర్7( వెలుతురు):**
ఉచిత బస్సు ప్రయాణంపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పునరాలోచనలో పడే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఎన్నికల కు ముందు ఆంధ్రప్రదేశ్ లో ఉండే ఏ మహిళకైనా ఉచిత బస్సు ప్రయాణాన్ని కల్పిస్తామని చంద్రబాబు నాయుడు ప్రకటించారు. ఈ ఎన్నికల హామీని ఇప్పటి వరకూ అమలు చేయలేదు. అందుకు కారణాలు కూడా అనేకం ఉన్నాయి. ఎన్నికల సమయంలో చెప్పారు కానీ, తర్వాత ఆ పథకం అమలులో అనేక ఇబ్బందులు తలెత్తే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఉచిత బస్సు ప్రయాణాన్ని అమలు చేస్తున్న రెండు రాష్ట్రాలైన కర్ణాటక, తెలంగాణలో అధ్యయనం చేసి వచ్చిన అధికారులు అందులో లోటుపాట్లను కూడా చంద్రబాబుకు వివరించినట్లు తెలిసింది.మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంలో ప్రయోజనం కంటే నష్టమే ఎక్కువగా కనిపిస్తుందని అధ్యయనంలో వెల్లడయిందని తెలిసింది. అందువల్లనే ఈ పథకం అమలు చేయకుండా చంద్రబాబు ఎప్పటికప్పుడు వాయిదా వేస్తున్నట్లు పార్టీ సీనియర్ నేతలు కూడా అభిప్రాయపడుతున్నారు. ఒకవైపు ఆటో డ్రైవర్ల నుంచి నిరసనలు వస్తాయని భావించడంతో పాటు సరిపడా ఆర్టీసీ బస్సులు లేకుండా ఈ ఉచిత బస్సు ప్రయాణాన్ని మహిళలకు అందుబాటులోకి తెస్తే నగుబాటుకు గురవుతామని ఆయన పునరాలో చనలో పడినట్లు తెలిసింది. ఇప్పుడున్న రాష్ట్ర ఆర్థిక పరిస్థితుల్లో కొత్త ఆర్టీసీ బస్సులను కొనలేని స్థితి. రాష్ట్ర వ్యాప్తంగా ఆర్టీసీ బస్సుల సంఖ్య పెంచాల్సి ఉంటుంది. ఇక





విజయవాడ, విశాఖపట్నం, తిరుపతి వంటి నగరాల్లో కూడా సిటీ బస్సుల సంఖ్యను కూడా పెంచాల్సి ఉంటుందిఇప్పటికే తెలంగాణలో ఉచిత బస్సు ప్రయాణం తో పురుషుల్లో ఒకింత వ్యతిరేకత వ్యక్తమవుతుంది. వారికి ఆర్టీసీ బస్సుల్లో చోటు కూడా దక్కడం లేదు. మహిళలు ఉచితం కావడంతో రాష్ట్రమంతటా ప్రయాణిస్తుండటంతో పురుషులు సీట్లు దొరకక ఇబ్బందులు పడుతున్నారు. తెలంగాణ ప్రభుత్వం నెలకు నాలుగు వందల కోట్ల రూపాయలు వెచ్చించాల్సి ఉంటుంది. నెలకు ఈ నాలుగు వందల కోట్ల రూపాయలను ఆర్టీసీకి రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాల్సి వస్తుంది. అదనపు బస్సులు కొనుగోలు చేసినా ఫలితం ఉండటం లేదు. పురుషులు ఆర్డినరీ సర్వీసుల్లో వెళ్లడం మానుకుని ఇక ఉచితం లేని బస్సుల్లో మాత్రమే కొంత అదనంగా డబ్బు చెల్లించి ప్రయాణం చేయాల్సి వస్తుంది.మరోవైపు కర్ణాటక రాష్ట్రంలోనూ మహిళల ఉచిత బస్సు ప్రయాణంపై అక్కడి ప్రభుత్వం పునరాలోచన లో పడింది. అయితే ఈ పథకాన్ని కొనసాగిస్తామని ముఖ్యమంత్రి సిద్ధరామయ్య చెప్పినప్పటికీ ఖజానాకు భారంగా మారిందని ఎక్కువ మంది కాంగ్రెస్ నేతలు అభిప్రాయపడుతున్నారు. ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అందుబాటులోకి వచ్చే అవకాశం ఇప్పట్లో కనిపించడం లేదు. అంతా సెట్ అయిన తర్వాత, ఖజానా కొంత కుదురుపడిన తర్వాత ఈ పథకం గ్రౌండ్ చేయాలని చంద్రబాబు ఆలోచిస్తున్నారని సమాచారం. అప్పటి వరకూ హోల్డాన్ లో ఈ ప్రతిపాదనను పెట్టారన్న టాక్ బలంగా వినిపిస్తుంది. సో.. ఏపీ మహిళలకు ఇది బ్యాడ్ న్యూస్ అని చెప్పాలి.

Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at SRI SHANTHI PUBLICCATIONS H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609. Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com